RNI TELTEL/2024/89620


నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 38, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 10 - మే - 2026 , వెల రూ.5/-



## టీవీకే సర్కార్ ఏర్పాటుపై ట్విస్ట్.. పళనిస్వామి సంచలన పోస్ట్

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పార్టీకి అభినందనలు అంటూ ఎడప్పాడి పళనిస్వామి ట్వీట్ చేశారు. దీంతో విజయ్‌తో వీసీకే పొత్తు ఖాయమైందంటూ ప్రచారం జరుగుతోంది. తమిళనాడు ఎన్నికల తర్వాత ప్రతిష్టంభన ఒక కొలిక్కి వస్తున్నట్లు కనిపిస్తున్న తరుణంలో పళనిస్వామి వ్యూహాత్మక పోస్ట్ కొత్త చర్చకు దారితీసింది. తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి విజయ్‌కు అవసరమైన మద్దతు లభించిందా? అనే కోణంలో రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు మొదలయ్యాయి. ఏ పార్టీ పేరునూ నేరుగా ప్రస్తావించకుండానే.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్న పార్టీకి పళనిస్వామి అభినందనలు తెలిపారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు తమిళ రాజకీయాల్లో తీవ్ర సంచలనంగా మారాయి. మొత్తం 234 స్థానాలు ఉన్న తమిళనాడు అసెంబ్లీలో మెజారిటీ మార్కు 118. విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ 107 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, స్పష్టమైన మెజారిటీకి కొద్దిగా దూరంలో నిలిచింది. ఈ ఉత్కంఠభరిత వాతావరణంలో ఈపీఎస్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను నివారించడానికి.. అలాగే బీజేపీ పరోక్ష జోక్యాన్ని అడ్డుకోవడానికి కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ పార్టీలు ఇప్పటికే విజయ్‌కు మద్దతు ప్రకటించాయి. ఇప్పుడు అందరి దృష్టి తోల్ తిరుమావళవన్ నేతృత్వంలోని వీసీకే (విడుతలై చిరుత్తైగల్ కట్చి) పార్టీపై పడింది. ఆ పార్టీ తీసుకునే నిర్ణయమే విజయ్ మెజారిటీ మార్కును దాటడానికి అత్యంత కీలకం కానుంది. తెరవెనుక విజయ్‌కు అవసరమైన పూర్తి మద్దతు లభించిందనే బలమైన నమ్మకం విపక్ష కూటమిలో వ్యక్తమవుతోందని.. అందుకే పళనిస్వామి ఈ తరహా వ్యాఖ్యలు చేశారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గత రెండు రోజులుగా తమిళనాడు ప్రభుత్వం ఏర్పాటుపై తీవ్ర సస్పెన్స్ కొనసాగుతోంది. వీసీకే పార్టీ తన తుది నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

## డిప్యూటీ సీఎం పదవి ఇస్తేనే విజయ్‌కి మద్దతు.. వీసీకే డిమాండ్!

ఢిల్లీ: తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుపై ఉత్కంఠ ఇంకా తొలగిపోలేదు. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి మద్దతివ్వడానికి విద్యుతలై చిరుత్తైగల్ కట్చి (వీసీకే) కీలకమైన డిమాండ్లను ముందుకు తెచ్చింది. ప్రభుత్వ ఏర్పాటులో తమకు ఉప ముఖ్యమంత్రి పదవి కేటాయించాలని వీసీకే అధినేత తోల్ తిరుమావళవన్ పట్టుబడుతున్నట్లు సమాచారం. శుక్రవారం పార్టీ అధినేత అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి వర్చువల్ సమావేశంలో ఈ మేరకు చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. తిరుమావళవన్‌కు డిప్యూటీ సీఎం పదవితో పాటు, పార్టీ తరఫున గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలకు కేబినెట్‌లో స్థానం కల్పించాలని వీసీకే డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏప్రిల్ 23న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వీసీకే రెండు స్థానాల్లో విజయం సాధించింది. 234 స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో 108 సీట్లు గెలుచుకున్న టీవీకే, అతిపెద్ద పార్టీగా అవతరించింది. అయితే, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీకి మరికొంత మద్దతు అవసరం కావడంతో వీసీకే కీలకంగా మారింది. మరోవైపు, రెండు నియోజకవర్గాల్లో గెలిచిన విజయ్, చెన్నైలోని పెరంబూర్ స్థానాన్ని అట్టిపెట్టుకుని, తిరుచిరాపల్లి ఈస్ట్ స్థానానికి రాజీనామా చేసే అవకాశం ఉంది. అక్కడ జరిగే ఉప ఎన్నికలో తిరుమావళవన్ పోటీ చేయవచ్చనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. పదవులతో పాటు, గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కుల హత్యల విచారణ కమిషన్లను కొనసాగించాలని, ప్రభుత్వ ఉద్యోగ పదోన్నతుల్లో దళితులకు రిజర్వేషన్లు అమలు చేయాలని వీసీకే కోరుతోంది. ఈ పరిణామాల మధ్య, తిరుమావళవన్ నిన్న రాత్రి ఆపద్ధర్మ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్‌తో సమావేశం కావడం రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తించింది.

## అకాల వర్షాలతో నష్టాల్లో రైతులు..
## ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్

సిద్దిపేట, : అకాల వర్షాల వల్ల రైతులు చాలా నష్టపోతున్నారని.. కానీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్ మండిపడ్డారు. శనివారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం అల్లిపూర్ సొసైటీ వద్ద పొద్దు తిరుగుడు, వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు బాధపడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క రివ్యూ మీటింగ్ కూడా పెట్టలేదని విమర్శించారు. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం కోతల సీజన్ వచ్చినప్పుడల్లా రివ్యూ మీటింగ్‌లు పెట్టి రైతుల అవసరాలన్నీ తీర్చేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం సీఎంతో పాటు మంత్రులు కూడా రివ్యూ చేసిన పాపాన పోలేదని మండిపడ్డారు. వడ్లు, పొద్దు తిరుగుడు, మక్కలు ఎలా కొనుగోలు చేస్తున్నారో చూడడానికి ఒక్క మంత్రి కూడా రైతుల దగ్గరికి రాలేదని మాజీ మంత్రి ఫైర్ అయ్యారు. ప్రభుత్వానికి రైతుల కంటే ముఖ్యమైన పని మరేముంటుందని ప్రశ్నించారు. సిద్దిపేట, చిన్నకోడూరు మండలాల్లో సన్‌ఫ్లవర్ రైతులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అని తేడా లేకుండా రైతులు పండించిన పంటను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి పంట మార్పిడి చేయాలని చెబుతున్నారని.. పంట మార్పిడి చేస్తే కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి రైతులపై పట్టింపు లేదని.. మూడు పంటలకు రైతుబంధు కూడా ఇవ్వలేదని హరీశ్ విమర్శించారు. ఢిల్లీకి లేఖలు రాయడం మాని, వెంటనే పండిన పంటను కొనుగోలు చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా సూర్యాపేట, సిద్దిపేట, జాలి తదితర ప్రాంతాల్లో వడ్లను బి గ్రేడ్ పేరుతో, తరుగు పేరుతో రైతులకు నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. 'రేవంత్ రెడ్డి.. మాటలు బంద్ చేసి ఐకేపీ సెంటర్ దగ్గరికి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడాలి. 40 రోజులుగా సన్‌ఫ్లవర్ కొనుగోలు చేయకపోవడంతో పంటకు చెదలు పడుతున్నాయి' అని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## టీమిండియా టీ20 కెప్టెన్సీకి గండం..
## సూర్య స్థానంలో సంజూ శాంసన్?



ఢిల్లీ: టీమిండియా టీ20 కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ రోజులు దగ్గరపడినట్టే కనిపిస్తున్నాయి. ఆయన స్థానాన్ని భర్తీ చేసేందుకు కొత్త ఆటగాళ్ల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. ఐపీఎల్ 2026 సీజన్‌లో సూర్య పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతుండటంతో అతని కెప్టెన్సీపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ నేపథ్యంలో వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్, శ్రేయస్ అయ్యర్ పేర్లు తదుపరి కెప్టెన్సీ రేసులో ముందున్నాయి. భారత జట్టు జూన్, జులై నెలల్లో ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనలకు వెళ్లనుంది. ఈ పర్యటనల కోసం జట్టు ఎంపిక పూర్తిగా ఐపీఎల్ ప్రదర్శనపై ఆధారపడి ఉంటుంది. ప్రస్తుత సీజన్‌లో సూర్యకుమార్ పరుగులు చేయడానికి ఇబ్బంది పడుతుండగా, శ్రేయస్ అయ్యర్, సంజూ శాంసన్ ఇద్దరూ టాప్ రన్ స్కోరర్లుగా రాణిస్తున్నారు. ఎన్డీటీవీ తన కథనంలో శ్రేయస్ అయ్యర్‌ను తదుపరి కెప్టెన్‌గా బీసీసీఐ పరిశీలిస్తోందని పేర్కొనగా, తాజాగా సంజూ శాంసన్ కూడా ఈ రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో చేరిన సంజూ, అద్భుతమైన ఫామ్‌తో ఆకట్టుకుంటున్నాడు. గతంలో రాజస్థాన్ రాయల్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన అనుభవం కూడా అతనికి కలిసొచ్చే అంశం. దైనిక్ జాగరణ్ కథనం ప్రకారం కెప్టెన్సీ రేసులో సంజూ శాంసన్‌కు కొన్ని అంశాలు అనుకూలంగా ఉన్నాయి. ముఖ్యంగా 2024 టీ20 ప్రపంచకప్ గెలిచిన నాటి నుంచి సంజూ భారత జట్టులో నిలకడగా కొనసాగుతున్నాడు. ఈ ఏడాది ప్రపంచకప్ విజయంలోనూ కీలక పాత్ర పోషించాడు. ఇప్పటివరకు 62 అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లలో 3 సెంచరీలు, 6 హాఫ్ సెంచరీలతో 1,399 పరుగులు చేసి తనను తాను నిరూపించుకున్నాడు. మరోవైపు పంజాబ్ కింగ్స్ తరఫున శ్రేయస్ అయ్యర్ పరుగులు సాధిస్తున్నప్పటికీ, అతను చాలా కాలంగా భారత టీ20 జట్టుకు దూరంగా ఉన్నాడు. అతను చివరిసారిగా 2023, డిసెంబర్ లో భారత్ తరఫున టీ20 మ్యాచ్ ఆడాడు. ఇంత సుదీర్ఘ విరామం తర్వాత నేరుగా జట్టులోకి వచ్చి కెప్టెన్ అవ్వడం కష్టమనే వాదనలు వినిపిస్తున్నాయి. ఏదేమైనా ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనలకు సెలక్షన్ కమిటీ సూర్యకుమార్‌కే మరో అవకాశం ఇచ్చే సూచనలున్నాయి. కానీ, ఈ సిరీస్‌లో కూడా విఫలమైతే మాత్రం కెప్టెన్సీ మార్పు ఖాయమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## తమిళనాడు ఎమ్మెల్యేలెవరూ రిసార్ట్‌లో లేరు.. డీకే శివకుమార్




బెంగళూరు: తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై సందిగ్ధత కొనసాగుతోంది. టీవీకేకు మద్దతు ప్రకటించిన ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బెంగళూరులోని రిసార్ట్‌కు తరలించారంటూ ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ప్రచారాన్ని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తోసిపుచ్చారు. ఆ వార్తల్లో ఎంత మాత్రం నిజం లేదని చెప్పారు. 'తమిళనాడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బెంగళూరు వచ్చారనే వార్తల్లో నిజం లేదు. పార్టీ ఆదేశాలను పాటించడమే నాపని. తమిళనాడు అంశం గురించి నాకు తెలియదు' అని మీడియాకు శివకుమార్ తెలిపారు. ప్రైవేటు రిసార్ట్‌కు ఎమ్మెల్యేలు వచ్చారా అని అడిగినప్పుడు ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా రిసార్ట్‌కు రాలేదని అన్నారు. అలాంటి సమాచారం ఏదీ తనవద్ద లేదని, ఉంటే తప్పనిసరిగా చెబుతానని చెప్పారు. రినొవేషన్ పనులు జరుగుతున్నందున రిసార్ట్‌ను మూసివేసినట్టు తెలిపారు. తమిళనాడు ఎమ్మెల్యేలు హైదరాబాద్ వెళ్లినట్టు కొందరు, బెంగళూరు వచ్చినట్టు కొందరు చెబుతున్నారని, ఈ వార్తలు తాను కూడా పేపరులోనే చూశానని చెప్పారు. పార్టీ అధిష్టానం ఏదైనా అదేశాలు ఇస్తే వాటిని తాను పాటిస్తానని తెలిపారు. అయితే ఇంతవరకూ హైకమాండ్ తనను సంప్రదించలేదని వివరించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో, ప్రచారం కోసం మాత్రమే పార్టీ ఆదేశాలతో తాను తమిళనాడు వెళ్లానని, ఆ తర్వాత నుంచి తనకు ఎలాంటి సమాచారం లేదని డీకే తెలిపారు. తమిళనాడులో వేగంగా మారుతున్న రాజకీయ పరిణామాల గురించి తనకు తెలియదని చెప్పారు. పుదుచ్చేరి వెళ్లడంపై అడిగినప్పుడు, చాలాకాలంగా అక్కడి శనీశ్వర ఆలయానికి తాను వెళ్లలేదని, దాంతో ఆ ఆలయాన్ని దర్శించానని చెప్పారు. కేరళం ముఖ్యమంత్రి ఎంపిక అంశంపై అడిగినప్పుడు, నాయకులతో సంప్రదింపులు సాగుతున్నాయని, ఆ తర్వాతే పార్టీ అధిష్టానం ఒక నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

## 'జెయింట్ కిల్లర్'కు సీఎం కుర్చీ.. సువేందు అధికారిని బీజేపీ ఎందుకు ఎంచుకుందంటే?

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ఒక కొత్త శకం మొదలైంది. దశాబ్దాలుగా వామపక్షాలు, తృణమూల్ కాంగ్రెస్ పాలనలో ఉన్న రాష్ట్రాన్ని కైవసం చేసుకున్న భారతీయ జనతా పార్టీ, తన ముఖ్యమంత్రి అభ్యర్థిగా 'జెయింట్ కిల్లర్' సువేందు అధికారిని ఎంచుకుంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 207 సీట్ల భారీ మెజారిటీతో అధికారం చేపట్టిన బీజేపీ, మే 8న ఈ కీలక నిర్ణయం తీసుకుంది. కేవలం ముఖ్యమంత్రి మమతా బెనర్జీని భవానీపూర్‌లో ఓడించినందుకు దక్కిన బహుమతిగా కాకుండా, బెంగాల్ సంక్లిష్ట రాజకీయ, సామాజిక, సంస్థాగత సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ ఈ వ్యూహాత్మక అడుగు వేసింది.



'భద్రలోక్' రాజకీయాలకు చెక్.. మహీశ్య వర్గానికి పెద్దపీట

దశాబ్దాలుగా బెంగాల్ రాజకీయాలను 'భద్రలోక్'గా పిలిచే అగ్రవర్ణాలే (బ్రాహ్మణులు, కాయస్థులు) శాసించాయి. అయితే, 2026 ఎన్నికల ఫలితాలు ఈ సమీకరణాలను పూర్తిగా మార్చేశాయి. ఓబీసీ, వ్యవసాయ ఆధారిత వర్గాల మద్దతు లేకుండా అధికారంలోకి రావడం అసాధ్యమని నిరూపించాయి. ఈ నేపథ్యంలో, రాష్ట్ర జనాభాలో దాదాపు 10 శాతం ఉన్న శక్తిమంతమైన మహీశ్య ఓబీసీ వర్గానికి చెందిన సువేందు అధికారిని సీఎంగా ఎంపిక చేయడం ద్వారా బీజేపీ ఒకే దెబ్బకు పలు లక్ష్యాలను ఛేదించింది. వ్యవసాయ ఆధారితమైన ఈ వర్గం, తృణమూల్ కాంగ్రెస్ మైనారిటీ ఓటు బ్యాంకు రాజకీయాల వల్ల తాము పక్కకు నెట్టబడ్డామనే భావనలో ఉంది. అధికారికి పట్టం కట్టడం ద్వారా, గ్రామీణ, బడుగు వర్గాల ఆకాంక్షలను అర్థం చేసుకునే నాయకత్వానికే తమ ప్రాధాన్యత అని బీజేపీ స్పష్టమైన సంకేతాలిచ్చింది. ఈ నిర్ణయం ఉత్తర బెంగాల్‌లోని నమశూద్ర (మతువ), రాజ్‌బంశీ వర్గాలకు కూడా భరోసా కల్పించింది.

దూకుడైన హిందూత్వానికి చిరునామా

గతంలో ఇతర రాష్ట్రాల నుంచి నాయకులను తీసుకురావడం లేదా విద్యావంతులైన ముఖాలకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి ప్రయోగాలకు భిన్నంగా, ఈసారి బీజేపీ 'మట్టి మనిషి' ఇమేజ్ ఉన్న సువేందు దూకుడైన హిందూత్వ విధానాన్ని నమ్ముకుంది. ఎన్నికల ప్రచారంలో "జై శ్రీరామ్" నినాదాన్ని ఉత్తరాది నినాదంగా కాకుండా, బెంగాలీ హిందువుల ఆత్మగౌరవ నినాదంగా, మైనారిటీల బుజ్జగింపు రాజకీయాలకు వ్యతిరేక నిరసనగా మార్చడంలో ఆయన సఫలమయ్యారు. మాల్దా, ముర్షిదాబాద్ వంటి మైనారిటీ ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లోనూ బీజేపీ తన స్థానాలను రెట్టింపు చేసుకోవడం ఈ హిందూ ఓట్ల ఏకీకరణకు నిదర్శనం. ఆరెస్సెస్ భాషను మాట్లాడుతూనే, ప్రజా నాయకుడిగా తన గుర్తింపును కాపాడుకోగలగడం సువేందుకే సాధ్యమైంది.

సంస్థాగత బలం.. 'జెయింట్ కిల్లర్' ఇమేజ్

టీఎంసీ కండబలంతో కూడిన బూత్-స్థాయి నెట్‌వర్క్‌ను ఎదుర్కోవడానికి బీజేపీ వద్ద క్షేత్రస్థాయిలో సరైన యంత్రాంగం లేదనేది చారిత్రక వాస్తవం. సువేందు తనతో పాటు 'దాదా-గిరి'గా పిలిచే ఒక పటిష్ఠమైన సంస్థాగత నిర్మాణాన్ని బీజేపీలోకి తీసుకువచ్చారు. దశాబ్దాలుగా తూర్పు మేదినీపూర్‌లో ఆయన కుటుంబం ఈ నెట్‌వర్క్‌ను నిర్మించుకుంది. దిలీప్ ఘోష్ వంటి నేతలు సంస్థాగత అధిపతులుగా ఉంటే, సువేందు ఒక 'యుద్ధ క్షేత్ర కమాండర్'గా నిలిచారు. టీఎంసీ వ్యూహకర్త స్థాయి నుంచి బీజేపీ ముఖచిత్రంగా మారిన ఆయన, టీఎంసీ స్థానిక నాయకుల బలాన్ని ఎదుర్కోవడానికి అవసరమైన పోరాట పటిమను పార్టీకి అందించారు. అన్నింటికంటే ముఖ్యంగా నందిగ్రామ్ (2021), భవానీపూర్ (2026)లలో రెండుసార్లు సిట్టింగ్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఓడించి, సువేందు అధికారి తిరుగులేని రాజకీయ ఇమేజ్ ను సంపాదించారు. టీఎంసీ అజేయమనేది ఒక అపోహ మాత్రమేనని నిరూపించిన యోధుడిగా ఢిల్లీలోని కేంద్ర నాయకత్వం ఆయనను చూస్తోంది. అందుకే, సువేందు ఎంపిక కేవలం ఒక విజేతకు దక్కిన గౌరవం కాదు, బెంగాల్‌లో దీర్ఘకాలం పాటు పాగా వేయడానికి బీజేపీ పన్నిన ఒక పక్కా వ్యూహం.

## "హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా
## తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పెరుగుతున్న నగరీకరణ వల్ల సమీప భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి గారు చెబుతూ, అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. "హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. కీలకమైన ప్రాంతాల్లో అండర్‌పాస్‌లు, ఉపరితల రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్‌ల వంటి మూడు విధానాల్లో ట్రాఫిక్‌కు సులభతరమైన రవాణా మార్గాలను కల్పించే విధానాన్ని ఎంచుకున్నాం. ట్రాఫిక్ నియంత్రణ కోసం కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే చేపడితే సరిపోదు. బహుళ విధానాల్లో రవాణా సౌకర్యాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నాం" అని వివరించారు. "తెలంగాణ రాష్ట్రాన్ని CURE, PURE, RARE విభాగాలుగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించాం. ప్రధానంగా ఔటర్ రింగ్ రోడ్డు లోపలి కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ ప్రాంతాన్ని సర్వీస్ సెక్టార్‌గా గుర్తించాం. ఓఆర్ఆర్ బయట నుంచి రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న పెరి అర్బన్ రీజియన్ ఎకానమి ప్రాంతాన్ని ప్రధానంగా మాన్యూఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించాం. ఆ తర్వాత రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ గా వ్యవసాయం, దానిక అనుబంధ రంగాలను అభివృద్ధి చేయాలని




ప్రణాళికలను సిద్ధం చేశాం" అని చెప్పారు. "రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం తెలంగాణ రైజింగ్ 2047 మాస్టర్ ప్లాన్‌ను ఇప్పటికే ఆవిష్కరించుకున్నాం. లక్ష్యాలకు అనుగుణంగా కార్యక్రమాలు చేపడుతున్నాం. కాలుష్య కోరల నుంచి హైదరాబాద్‌ను కాపాడటానికి మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు నగర సంస్కృతికి అనుసంధానించబోతున్నాం. నగరంలో కాలుష్య నియంత్రణకు అనేక చర్యలు తీసుకుంటున్నాం. ఇందులో భాగంగానే ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను ప్రవేశపెడుతున్నాం. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం" అని ముఖ్యమంత్రి గారు చెప్పారు. హైదరాబాద్ నగర తాగునీటి సరఫరా, పట్టణాభివృద్ధి, మూసీ పునరుజ్జీవం తదితర అంశాలపై ప్రభుత్వ ప్రణాళికలను సమావేశంలో ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్టాండింగ్ కమిటీకి వివరించారు. నగర అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి కేంద్ర ప్రభుత్వం సహకరించేలా చొరవ చూపాలని ఈ సందర్భంగా ప్రభుత్వం స్టాండింగ్ కమిటీకి విజ్ఞప్తి చేసింది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయమని స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్‌తో పాటు ఇతర సభ్యులు అభివర్ణించారు. హైదరాబాద్ నగర జీవన స్థితిగతులను మెరుగుపరిచే మూసీ పునరుజ్జీవ తరహా ప్రాజెక్టు దేశంలోనే మొదటిదని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నగర ప్రజలకు ఎంతో కీలకమైన ఈ ప్రాజెక్టును చేపట్టడంపై ఈ సందర్భంగా కమిటీ ముఖ్యమంత్రి గారిని అభినందించింది. దీంతో పాటు రాష్ట్రంలో మహిళాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను కమిటీ ప్రశంసించింది. అంతకుముందు సమావేశం ప్రారంభంలో స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్‌తో పాటు సభ్యులను ముఖ్యమంత్రి గారు సత్కరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ ఆర్థిక శక్తిగా ఎదగడానికి అనుగుణంగా సమగ్ర ప్రణాళికలతో రూపొందించిన తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను స్టాండింగ్ కమిటీ సభ్యులకు అందజేశారు.

## సువేందు అధికారి అనే నేను..

మొదటి పేజి తరువాయి

సువెందు అధికారి క్యాబినెట్‌లో మంత్రులుగా ఎమ్మెల్యేలు దిలీప్ ఘోష్, అగ్నిమిత్ర పాల్, అశోక్ కీర్తానియా, క్షుదీరం తుడు, నిషిత్ ప్రమాణిక్‌లు కూడా ప్రమాణస్వీకారం చేశారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఆర్ఎన్ రవి ముఖ్యమంత్రి సువేందు, ఇతర మంత్రుల చేత ప్రమాణం చేయించారు. దీనికి ముందు కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో అమిత్ షా సమక్షంలో జరిగిన సమావేశంలో సువేందు అధికారి బీజేపీ శాసనసభాపక్ష నాయకుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీనితో ఆయన బెంగాల్ తొమ్మిదవ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. ప్రస్తుతం కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో సువేందు అధికారి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరుగుతోంది. సువేందు అధికారి ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా కోల్‌కతా చేరుకున్న ప్రధాని స్థానిక బీజేపీ సీనియర్ కార్యకర్తలలో ఒకరైన మఖన్ లాల్ సర్కార్‌ను సన్మానించి, ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. 1952లో కశ్మీర్‌లో భారత త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసే ఉద్యమంలో శ్యామా ప్రసాద్ ముఖర్జీతో కలిసి వెళుతున్న సందర్భంలో మఖన్ లాల్ సర్కార్ అరెస్టయ్యారు. ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్ వద్ద మిఠాయిలు, కుంకుమ రంగు 'రసగుల్లాలు' విక్రయానికి అందుబాటులో ఉంచారు. దీనికి ముందు ప్రధాని మోదీ,సువేందు అధికారి తదితరులు రవీంద్రనాథ్ ఠాగూర్‌కు నివాళులర్పించారు.



ప్రమాణ స్వీకార మహోత్సవానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా పలువురు సీనియర్ ఎన్డీఏ నేతలు హాజరయ్యారు. కాగా పశ్చిమ బెంగాల్‌కు చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అపూర్వ స్వాగతం లభించింది. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ మైదానంలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు భారీ సంఖ్యలో ప్రజలు గుమిగూడారు. ప్రధాని అక్కడికి చేరుకోగానే 'మోదీ, మోదీ' అనే నినాదాలు ఆ ప్రాంగణమంతటా మార్మోగిపోయాయి. పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం అయ్యింది. ఎన్నికల సంగ్రామంలో సంచలన విజయంతో రాష్ట్రంలో కమలం వికసించింది. తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీపై భవానీపూర్‌లో అద్భుత విజయం సాధించిన బీజేపీ నేత సువేందు అధికారి, ఈరోజు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉత్కంఠభరితమైన రాజకీయ పరిణామాల మధ్య జరుగుతున్న ఈ ఘట్టాన్ని యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు ఎన్డీఏ అగ్రనేతలు హాజరయ్యారు.

క్యాబినెట్ రేసులో సీనియర్లు

సువేందు అధికారి నేతృత్వంలో కొలువుదీరనున్న కొత్త ప్రభుత్వంలో కీలక మంత్రి పదవుల కోసం బీజేపీలోని పలువురు ప్రముఖ నేతలు బలమైన పోటీదారులుగా ఉన్నారు. వారిలో మాజీ కేంద్ర మంత్రి నిశిత్ ప్రమాణిక్, బారక్‌పూర్ ఎమ్మెల్యే అర్జున్ సింగ్, ముర్షిదాబాద్ నుంచి రెండుసార్లు గెలిచిన ఎమ్మెల్యే గౌరీ శంకర్ ఘోష్ వంటి కీలక నేతల పేర్లు మంత్రివర్గ కూర్పులో ప్రముఖంగా వినిపిస్తున్నాయి.

మంత్రివర్గంలో ఆశావహుల జాబితా

వీరితో పాటు మంత్రివర్గంలో స్థానం ఆశిస్తున్న వారిలో మరికొన్ని ప్రముఖ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. పశ్చిమ బెంగాల్ వీహెచ్‌పీ మాజీ అధ్యక్షుడు శృతి శేఖర్ గోస్వామి, మాజీ ఎంపీ రూపా గంగూలీ, న్యాయవాది కౌస్తవ్ బాగ్చీతో పాటు దీపక్ బర్మన్, సజల్ ఘోష్, ఇంద్రనీల్ ఖాన్, జాయెల్ ముర్ము లాంటి నాయకులు కొత్త ప్రభుత్వంలో క్యాబినెట్ బెర్తుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.

## ప్రాపర్టీ టాక్స్ విషయంలో
## పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం: మంత్రి నారాయణ




విశాఖపట్నం,: వీఎంఆర్డీఏ కార్యాలయంలో మాస్టర్ ప్లాన్‌పై పురపాలక శాఖ మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరమని ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామమని మంత్రి వెల్లడించారు. 'నగరం అభివృద్ధి చెందాలి అంటే మాస్టర్ ప్లాన్ అవసరం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ ఉంది. 4,387.36 చదరపు కిలోమీటర్ల పరిధిలో మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. మిగిలిన ప్రాంతంలో రానున్న అక్టోబర్ నెలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తాం. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌పై వచ్చిన వినతులపై సమీక్షలో చర్చ జరిపాం. ఎమ్మెల్యేలు తీసుకువచ్చిన వినతులు 90 శాతం పైగా పరిష్కారం చూపాం. 2021లో రూపొందించిన మాస్టర్ ప్లాన్‌ను రీవిజిట్ చేయాలని ప్రజా ప్రతినిధులు సీఎంను కోరారు. దీనిపై భారీ ఎత్తున అభ్యంతరాలు వచ్చాయి. తొలుత 3720 అభ్యంతరాలు రాగా రెండవ సారి 1236 అభ్యంతరాలు వచ్చాయి. సమీక్షకు హాజరుకాని ఎమ్మెల్యేలతో చర్చించి మాస్టర్ ప్లాన్ ప్రకటిస్తాం' అని మంత్రి నారాయణ తెలిపారు. 'హైదరాబాద్ తరహాలో విశాఖలో సెమి రింగ్ రోడ్డు నిర్మించాలని సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర సెమి రింగ్ రోడ్డు నిర్మాణం. ఈనెల చివరికి సెమి రింగ్ రోడ్డు డీపీఆర్ సిద్ధం అవుతుంది. అలానే భోగాపురం విమానాశ్రయంకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో ఎస్టీపీలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం' అని మంత్రి నారాయణ వెల్లడించారు.

## భూముల ధరల సవరణ, రిజిస్ట్రేషన్ కార్యాలయాల
## పనివేళలపై మంత్రి పొంగులేటి ఆదేశం



హైదరాబాద్: తెలంగాణలో భూముల ధరలను సవరించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చుతగ్గులున్న భూముల ధరలను క్రమబద్ధీకరించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అలాగే పనివేళలు సవరించాలని కూడా నిర్ణయించారు. రిజిస్ట్రేషన్లకు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధిక రద్దీ ఉన్న చంపాపేట, సరూర్ నగర్, వనస్థలిపురం, గండిపేట్, మహేశ్వరం, షాద్ నగర్, రంగారెడ్డి రూరల్, ఎల్బీనగర్, శేరిలింగంపల్లి, సంగారెడ్డి, ఘట్‌కేసర్, నల్గొండ, పటాన్‌చెరు, కుత్బుల్లాపూర్, ఫరూఖ్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉదయం తొమ్మిదిన్నర గంటల నుంచి సాయంత్రం ఆరున్నర గంటల వరకు పని వేళలను 12వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు చెప్పారు. ఈ 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవసరమైతే మరింత సమయాన్ని పెంచుతామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్లాట్ బుకింగ్‌ల సంఖ్యను కూడా పెంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇతర ప్రాంతాల్లో కూడా రిజిస్ట్రేషన్ల రద్దీ పెరిగిన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలను గుర్తించి, అవసరానికి అనుగుణంగా అదనపు సమయాన్ని పెంచాలని సూచించారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ జరిగే తహసీల్దార్ కార్యాలయాలను సమన్వయం చేసుకోవాలని మంత్రి అన్నారు.

RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 38, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 10 - మే - 2026 , వెల రూ.5/-

### 'జెయింట్ కిల్లర్'కు సీఎం కుర్చీ.. సువేందు అధికారిని బీజేపీ ఎందుకు ఎంచుకుందంటే?

మమతా బెనర్జీని ఓడించిన 'జెయింట్ కిల్లర్'గా ఆయనకున్న ఇమేజ్‌కు పెద్దపీట



ప్రభావశీలమైన మహిష్య ఓబీసీ వర్గానికి చెందిన నేతను ఎంపిక చేసి కుల సమీకరణాల్లో పైచేయి

దూకుడైన హిందూత్వంతో పాటు క్షేత్రస్థాయిలో పార్టీకి బలమైన పునాదులు వేయడమే లక్ష్యం

### టీవీకే సర్కార్ ఏర్పాటుపై ట్విస్ట్.. పళనిస్వామి సంచలన పోస్ట్



చెన్నై: తమిళనాడు రాజకీయాలు సస్పెన్స్ థ్రిల్లర్‌ని తలపిస్తున్నాయి. ఇప్పటికి మద్దతు లెక్కలు తేలలేదు. విజయ్ ప్రమాణ స్వీకారంపై సస్పెన్స్ కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో అన్నాడీఎంకే నేత పళనిస్వామి పోస్ట్ వైరల్‌గా మారింది. ఆ రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ.. పళనిస్వామి కీలక పోస్ట్‌తో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పార్టీకి అభినందనలు అంటూ ఎడప్పాడి పళనిస్వామి ట్వీట్ చేశారు.

### డిప్యూటీ సీఎం పదవి ఇస్తేనే విజయ్‌కి మద్దతు.. వీసీకే డిమాండ్!

తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుపై కొనసాగుతున్న ఉత్కంఠ



విజయ్ పార్టీకి మద్దతివ్వాలంటే డిప్యూటీ సీఎం పదవి కావాలన్న వీసీకే

రెండు మంత్రి పదవులు కూడా కావాలని పట్టుబడుతున్న తిరుమావళవన్

మెజారిటీకి కాస్త దూరంలో నిలిచిపోయిన విజయ్ పార్టీ టీవీకే

# అకాల వర్షాలతో నష్టాల్లో రైతులు.. ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్

- ప్రభుత్వం పంట కొనుగోలు కేంద్రాలను నిర్లక్ష్యం చేస్తోందని
- రేవంత్ రెడ్డికి రైతులపై పట్టింపు లేదు
- 'రేవంత్ రెడ్డి.. మాటలు బంద్ చేసి ఐకేపీ సెంటర్ దగ్గరికి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడాలి



2

# "హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం

- బహుళ విధానాల్లో రవాణా సౌకర్యాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది
- పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నాం"
- "రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం తెలంగాణ రైజింగ్ 2047 మాస్టర్ ప్లాన్‌ను ఇప్పటికే ఆవిష్కరించుకున్నాం



హైదరాబాద్: ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని కోర్ అర్బన్ రీజియన్ మొత్తంగా ఎదురవుతున్న సమస్యలను పరిష్కరిస్తూ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్ నగరాన్ని ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు స్పష్టం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జరిగిన గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి గారు పాల్గొన్నారు. ఆధునీకరణ, నగరీకరణతో సమీప భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లు, వాటిని అధిగమించడానికి ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి గారు సమావేశంలో సవివరంగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ మాగుంట శ్రీనివాసులు రెడ్డి గారు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారితో పాటు ఇతర సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సువేందు అధికారి అనే నేను..

### పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ల సమక్షంలో ఈ ఘట్టం జరిగింది. సువేందు అధికారి క్యాబినెట్‌లో మంత్రులుగా ఎమ్మెల్యేలు దిలీప్ ఘోష్, అగ్నిమిత్ర పాల్, అశోక్ కీర్తానియా, క్షుదీరం తుడు,




2

### భూముల ధరల సవరణ, రిజిస్ట్రేషన్ కార్యాలయాల పనివేళలపై మంత్రి పొంగులేటి ఆదేశం



2

### టీమిండియా టీ20 కెప్టెన్సీకి గండం.. సూర్య స్థానంలో సంజూ శాంసన్?



- ★ టీమిండియా టీ20 కెప్టెన్‌గా సూర్యకుమార్ భవిష్యత్తు అగమ్యగోచరం
- ★ సూర్య స్థానం కోసం సంజూ శాంసన్, శ్రేయస్ అయ్యర్ మధ్య తీవ్ర పోటీ
- ★ ఐపీఎల్ ఫామ్ ఆధారంగా ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనలకు ఆటగాళ్ల ఎంపిక
- ★ జట్టులో నిలకడగా ఉండటం సంజూకు ప్లస్ పాయింట్‌గా మారిన వైనం
- ★ శ్రేయస్ అయ్యర్ చాలాకాలంగా టీ20 జట్టుకు దూరంగా ఉండటం ప్రతికూలాంశం

ఢిల్లీ: టీమిండియా టీ20 కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ రోజులు దగ్గరపడినట్టే కనిపిస్తున్నాయి. ఆయన స్థానాన్ని భర్తీ చేసేందుకు

### తమిళనాడు ఎమ్మెల్యేలెవరూ రిసార్ట్‌లో లేరు.. డీకే శివకుమార్



'తమిళనాడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బెంగళూరు వచ్చారనే వార్తల్లో నిజం లేదు.

ఈ ప్రచారాన్ని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తోసిపుచ్చారు

# పశ్చిమ బెంగాల్ నూతన ముఖ్యమంత్రికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ శుభాకాంక్షలు..

- పశ్చిమ బెంగాల్‌లో ఈ చరిత్రాత్మక విజయాన్ని సాధించడానికి సంవత్సరాల తరబడి పోరాటం చేశారు
- 'ప్రజాకేంద్రిత పాలనను అందించడంలో నూతన బీజేపీ ప్రభుత్వం విజయం సాధించాలి



అమరావతి: పశ్చిమ బెంగాల్‌లో తొలిసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కావడంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సువేందు అధికారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో ఈ చరిత్రాత్మక విజయాన్ని సాధించడానికి సంవత్సరాల తరబడి పోరాటం చేశారన్నారు. దీనికి దృఢంగా నిలిచిన బీజేపీ బెంగాల్ నాయకత్వానికి, పార్టీ కార్యకర్తలకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పోస్టు పెట్టారు. 'ప్రజాకేంద్రిత పాలనను అందించడంలో నూతన బీజేపీ ప్రభుత్వం విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. దీనిని కేవలం బీజేపీ లేదా పశ్చిమ బెంగాల్ విజయంగానే కాకుండా, భారత ప్రజల గెలుపుగా భావిస్తున్నాను. సంవత్సరాలుగా హింస, అరాచకం, అక్రమ వలసలు, తీవ్రవాద చొరబాట్లపై పెరుగుతున్న ఆందోళనలకు పశ్చిమ బెంగాల్ సాక్ష్యంగా నిలిచింది. ఇవి సామాజిక సామరస్యం, జాతీయ భద్రతకు తీవ్రమైన సవాళ్లను విసిరాయి. ఇలాంటి కీలక సమయంలో జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి, బలమైన పాలనతో ఈ సవాళ్లను పరిష్కరించడానికి ఇచ్చిన ఈ ప్రజా తీర్పు గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయ ఉద్యమానికి సైద్ధాంతిక పునాది వేసిన దార్శనికుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీకి నా నివాళులు. శ్యామా ప్రసాద్ జన్మస్థలమైన పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ సాధించిన విజయం.. ఆయన దార్శనికత, సిద్ధాంతానికి తగిన నివాళిగా నిలుస్తోంది. ఈ ప్రజా తీర్పు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ అద్భుతమైన విజయానికి దోహదపడిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, బీజేపీ పశ్చిమ బెంగాల్ అధ్యక్షుడు సమీక్ భట్టాచార్య, ప్రతి బీజేపీ కార్యకర్తకు నా హృదయపూర్వక అభినందనలు' అంటూ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

## వివాహ వేడుకకు హాజరై..

### ఇంద్రకీలాద్రి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి లోకేశ్



ఏపీఎన్ఆర్టీ అధ్యక్షుడు వేమూరు రవికుమార్ కుమారుడి వివాహ వేడుక

వధూవరులు కిరణ్, పుష్పలతలను ఆశీర్వదించిన మంత్రి

అంతకుముందు ఇంద్రకీలాద్రిపై కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు

అమరావతి: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ శనివారం విజయవాడలో పర్యటించారు. ఏపీ ప్రభుత్వ సలహాదారు, ఏపీ నాన్ రెసిడెంట్ తెలుగు (ఏపీఎన్ఆర్టీ) సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ వేమూరు రవికుమార్ కుమారుడి వివాహ వేడుకలో ఆయన పాల్గొన్నారు. అంతకుముందు ఇంద్రకీలాద్రికి చేరుకున్న మంత్రి లోకేశ్, కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు సంప్రదాయబద్ధంగా ఘనస్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం వేదపండితులు లోకేశ్ ను వేదాశీర్వచనాలతో దీవించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఇంద్రకీలాద్రి దేవస్థానంలోనే జరిగిన డాక్టర్ వేమూరు రవికుమార్ కుమారుడు కిరణ్ వివాహ మహోత్సవానికి మంత్రి లోకేశ్ హాజరయ్యారు. నూతన వధూవరులు కిరణ్, పుష్పలతలను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

### ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం: మంత్రి నారాయణ



- వీఎంఆర్డీఏ కార్యాలయంలో మాస్టర్ ప్లాన్‌పై పురపాలక శాఖ మంత్రి నారాయణ సమీక్ష సమావేశం
- ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు కీలక సూచనలు
- 'హైదరాబాద్ తరహాలో విశాఖలో సెమీ రింగ్ రోడ్డు నిర్మించాలని సీఎం చంద్రబాబు ప్రతిపాదన

# పోషణ అభియాన్ ఉద్యోగుల మనుగడ ప్రశ్నార్థకమేనా..

హైదరాబాద్, నేటి శుభోదయ ::: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ అభియాన్ పథకం తెలంగాణలో ఎందుకు నిర్వీర్యం అవుతుందో, ఆ పథకం కింద పని చేస్తున్న ఉద్యోగుల మనుగడ ఎందుకు ప్రశ్నార్థకంగా మారిందో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారుల పనితీరు తేట తెల్లం చేస్తుంది. అసలు ఈ పథకం క్రింద లబ్ధి పొందడానికి అర్హులు ఎవరు అంటే గర్భిణీలు , గర్భం దాల్చిన సమయం నుండి ప్రసవం వరకు, బాలింతలు శిశు వు పుట్టినప్పటి నుండి 6 నెలల వరకు (తల్లికి), 2 సంవత్సరాల వరకు (బిడ్డకు పరోక్షంగా). చిన్నారులు 6 నెలల నుండి 6 ఏళ్ల లోపు వయస్సు ఉన్న పిల్లలు. కిశోర బాలికలు, ముఖ్యంగా 14 నుండి 18 ఏళ్ల మధ్య ఉండి, రక్తహీనత లేదా పోషకాహార లోపం ఉన్నవారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 38 లక్షల నుండి 40 లక్షల వరకు పైన పేర్కొన్న విధంగా గర్భిణీలు, బాలింతలు ,చిన్నారులు, కిషోర్ బాలికలు సేవల పొందుతున్నారు.పక్క రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ లో పోషణ అభియాన్ పథకం అద్భుతంగా అమలవుతూ, అంగనవాడి కేంద్రాలలో నమోదైన లబ్ధిదారులకు సేవలు అందించడంలో పారదర్శకత వహిస్తూ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది, కానీ తెలంగాణ రాష్ట్రంలో పథకం అమలులో దేశంలోనే చివరి స్థానంలో ఎందుకు ఉంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో అంగనవాడి కేంద్రాలలో అందిస్తున్న సేవలు పారదర్శకతతో ఉండాలని పోషణ ట్రాకర్ అనే అప్లికేషన్ నీ ప్రవేశపెట్టి లబ్ధిదారుల వివరాలు నమోదు చేస్తూ, నమోదైన లబ్ధిదారుల పౌష్టిక విలువలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ దానికి అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తుంది. ఇటీవల కాలంలో పోషణ అభియాన్ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ నిధుల నుండి అంగనవాడి టీచర్లకు, సూపర్వైజర్లకు నాణ్యమైన మొబైల్ ఫోన్లు అందజేసి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ ట్రాకర్ అప్లికేషన్లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు.ఈ సమయంలో ప్రస్తుత ప్రభుత్వము మొబైల్ ఫోన్ల కొనుగోలులో అవకతవకలకు పాల్పడిందంటూ ప్రతిపక్ష పార్టీలు ఆధారాలతో సహా నిరూపిస్తూ కేంద్ర మంత్రులకు లేఖలు రాయడం, సిబిసిఐడి విచారణకు ఆదేశించాలని ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన విషయం అందరికీ తెలిసిందే. 30 కోట్ల కుంభకోణం జరిగినట్లు కళ్ళకు అద్దినట్లు చూపించిన ఘటనలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లాయి. తెలంగాణలో పోషణ అభియాన్ పథకం ఎందుకు ప్రక్కదోవ పడుతుందంటే.. కేంద్ర ప్రభుత్వం యూనిసెఫ్, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ స్టాండర్డ్స్ తో వారు సూచించిన పౌష్టిక ఆహారం మాత్రమే అందజేయాలి, కానీ తెలంగాణ ప్రభుత్వం వారి రాజకీయలబ్ధి, ఆర్థిక ప్రయోజనాల కోసం దేశంలో ఎక్కడ లేని విధంగా కిశోర బాలికలకు చిక్కి ప్రోగ్రాం, అంగనవాడి కేంద్రాలలో తొలిముద్ద అనే బ్రేక్ఫాస్ట్ పథకం అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం పోషణ అభియాన్ పథకం క్రింద మంజూరు చేస్తున్న నిధులను వీటికి వినియోగించడం ఒక ప్రధాన కారణం. వీరి ఆర్థిక రాజకీయ ప్రయోజనాల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో పోషణ అభియాన్ పథకం అమలుపరచడంలో కేంద్ర ప్రభుత్వం సందిగ్ధంలో పడింది, తద్వారా 35 లక్షల నుండి 40 లక్షల మంది లబ్ధిదారులకు అన్యాయం జరిగే పరిస్థితి దాపురిస్తుంది ఇందులో ప్రధానమైన అంశం "పోషణ అభియాన్ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులు వారి గోసలు"

జనవరి 1, 2018 లో అధికారికంగా కేంద్రంలో పోషణ అభియాన్ పథకం లాంఛనంగా ప్రారంభించినప్పటికీ రాష్ట్రంలో మాత్రం 2019 నుండి అమలు చేయడం జరిగింది. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో అమలు పరచడానికి ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో కూడిన గ్లోబల్ ఆర్గనైజేషన్ అయినటువంటి ఎన్జీవో తోటి కుదుర్చుకొని 2026 మార్చి వరకు అంత పెద్ద ఎన్జీవో ఎటువంటి చార్జెస్ చేయకుండా ఉచితంగా సేవలందిస్తూ, వారి సంస్థ ద్వారా రాష్ట్రంలో ఒక ఇద్దరు వారి ప్రతినిధులకు స్వతహాగా వారు జీతభత్యాలు నెలకు లక్షల్లో చెల్లిస్తూ , రాష్ట్రంలో ఉన్న 149 అంగనవాడి ప్రాజెక్టులలో 149 మంది బ్లాక్ కోఆర్డినేటర్లు, 33 జిల్లాల 33 మంది డిస్టిక్ కోఆర్డినేటర్లు, 33 జిల్లాల డిస్టిక్ ప్రాజెక్టు అసిస్టెంట్లు, రాష్ట్ర స్థాయిలో స్టేట్ ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ యూనిట్ క్రింద పదిమందినీ వారి ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ అనుగుణంగా పారదర్శకతతో కూడిన నియామకాలు చేపట్టి, పోషణ అభియాన్ పథకం ముఖ్య లక్ష్య మైనటువంటి పోషణలోప నివారణ ,అతి తీవ్ర పోషణలోప నివారణ, కోసం కృషి చేయడం జరుగుతుంది. సుమారు 25 మంది రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్నప్పటికీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పోషణ అభియాన్ పథకం నిధులు మొబైల్ కొనుగోలు విషయంలో కుంభకోణంతో పాటు అనేక ఆరోపణలు ఎదుర్కోవడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం పోషణ అభియాన్ పథకానికి రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులు విషయంలో సందేహించాల్సిన పరిస్థితి ఏర్పడే విధంగా రాష్ట్ర స్థాయి మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరించారు. 8 సంవత్సరాల నుండి అరకొర జీతాలతో అనగా ఒక ప్రాజెక్టు బ్లాక్ కోఆర్డినేటర్ అంటే 200 నుండి 250 కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కేంద్రం ప్రవేశపెట్టిన అప్లికేషన్లు వివరాలు నమోదు చేయడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ రెగ్యులర్ ఎంప్లాయిల విధి నిర్వహణ కూడా వారే చేసే పరిస్థితి అయినా కూడా వారి జీతము 20,000 అయినప్పటికీ 18000 మాత్రమే వారి చేతికందుతుంది, అదేవిధంగా జిల్లా సమన్వయకర్తకు 30 వేల జీతం ఉండగా 28600 మాత్రమే వస్తాయి కానీ జిల్లా స్థాయిలో వేల సంఖ్యలో ఉన్న అంగనవాడి కేంద్రాల నిర్వహణ, పౌష్టికాహార పంపిణీ, ఎప్పటికప్పుడు డేటా ఎనాలసిస్ చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేయాల్సి ఉంటుంది, రాష్ట్రస్థాయిలో ఉన్న డైరెక్టరేట్ కార్యాలయంలో ఉన్న పదిమంది సిబ్బంది జిల్లా స్థాయి, ప్రాజెక్టు స్థాయి కోఆర్డినేటర్లను, సమన్వయ పరుస్తూ పథకం అమలుకు అహర్నిశలు కృషి చేస్తారు, కేంద్ర ప్రభుత్వం నిధులు లేనిదే రాష్ట్ర ప్రభుత్వం నిధులు ద్వారా అంగన్వాడి వ్యవస్థ గాని అంగన్వాడీలు అందిస్తున్న సేవలు గాని నడవలేని పరిస్థితి ఉంది.కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా ఆధారపడి నడిపిస్తున్న అంగనవాడి కేంద్రాల విషయంలో ప్రభుత్వ ప్రత్యేక దృష్టి పెట్టకపోగా ఉచితంగా సేవలందిస్తున్నటువంటి ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో కూడా గ్లోబల్ ఆర్గనైజేషన్ అయినా ఆగా ఖాన్ ఫౌండేషన్ తో ఎందుకు కొనసాగించలేకపోయింది.రాష్ట్రస్థాయిలో ఉన్న ప్రైవేటు ఏజెన్సీలకు ఇచ్చి పథకం అమలు చేయాలనే కుట్రకు తెర లేపారు..?? ఒకవేళ ఆగా ఖాన్ ఫౌండేషన్ తో రద్దు చేసుకోవాలని ఉద్దేశం ఉన్నట్లయితే జనవరిలోనే వారికి తెలియజేసి మార్చి 31వ తేదీ తోటి మీతో మాకు సంబంధం లేదని యుటిలైజేషన్ సర్టిఫికెట్ తీసుకొని మరో సమస్త గొప్ప చెప్పాల్సి ఉంది, కానీ రాష్ట్ర ప్రభుత్వం అటువంటి ప్రక్రియకు పూనుకోకపోగా, ఈ యొక్క పోషణ అభియాన్ ఉద్యోగుల కాంట్రాక్ట్ ఎక్స్టెన్షన్ ఫైల్ ని ప్రక్కన పెట్టి వారు ఏ సంస్థ కింద పని చేస్తున్నారో ఎవరి కోసం పని చేస్తున్నారు తెలియని పరిస్థితిలోకి తీసుకొచ్చారు.అరకొర జీతాలతో చాలీచాలని జీతభత్యాలతో అఘాఖాన్ అనే ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ లో పనిచేస్తున్నామని , ఆ యొక్క సమస్య ఎక్స్పీరియన్స్ ద్వారా బయటికి వెళితే మంచి భవిష్యత్తు ఉంటుందని ఉద్దేశంతో రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులలో అటెండర్ స్థాయి పని నుండి ఆఫీసర్ స్థాయి పని వరకు చేయడం జరిగింది. ఇప్పుడు ప్రైవేటు ఏజెన్సీ లోకి ఇవ్వాలని ఉద్దేశంతో ప్రభుత్వం తో మెమరీండమ్ ఆఫ్ అండర్స్టాండింగ్ చేయకపోగా ఏదో ఒక రాష్ట్ర స్థాయిలో ప్రైవేటు ఏజెన్సీ కీ ఒప్పా చెప్పకుండా ప్రాసెస్ అయిన ఫైల్ ని ఎవరు త్రొక్కి పడుతున్నారు ఎందుకు త్రొక్కబడుతున్నారో తెలియాల్సిన అవసరం ఉంది. ఆ సంస్థ తో ఒప్పందం కుదిరితే కేంద్ర ప్రభుత్వ నిధుల్లో కొద్దిగా జాప్యం జరిగినప్పటికీ ఉద్యోగాల జీతాల విషయంలో వారి స్వతహాగా వారి సంస్థ నుండి క్రమం తప్పకుండా అందజేస్తూ పథకం అమలు చేయడానికి కృషి చేసింది. అలాంటి సంస్థకు ఎందుకు ఇవ్వడం లేదు.. ఆ సమస్త అందిస్తున్న ఇస్తున్న సేవలకు ఎటువంటి చార్జ్ చేయకపోను ఎదురుగా వారే లక్షలలో జీతాలు చెల్లిస్తారు రాష్ట్ర కార్యాలయంలో ఉన్న సిబ్బందికి, ఇప్పుడు ప్రైవేట్ ఏజెన్సీకి ఇచ్చే కుట్రలో భాగంగా పోషణ అభియాన్ ఉద్యోగులకు వచ్చే అరకొర జీతాలలో ఏజెన్సీ ఫీజు అని, ఈఎస్ఐ, పిఎఫ్,జిఎస్ టి అని కట్టింగ్లు చేస్తూ ఇప్పుడు అందుతున్న జీతాలలో సగం బాగా మాత్రమే అందుతాయి, ప్రైవేట్ ఏజెన్సీలు ఉద్యోగుల నుండి వసూలు చేసిన ఈఎస్ ఐ, పిఎఫ్ లాంటి సొమ్ము ఎప్పుడూ ప్రభుత్వ ఖాతాలో జమ చేసిన సందర్భాలు లేవు, పారదర్శకతతో కూడిన నియామకాల జరగవు, అంగట్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు అంటూ ప్రచారానికి తెర లేపుతారు, గత ఎనిమిదేళ్లుగా పనిచేస్తున్న సిబ్బంది వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడాల్సిందేనా?? ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయం తీసుకొని, ఏదో ఒక సంస్థ ద్వారా ఒప్పందం కుదుర్చుకొని అటు అంగన్వాడి కేంద్రాల్లో నమోదైన లబ్ధిదారులకు పోషణ అభియాన్ పథకం కింద పనిచేస్తున్న ఉద్యోగులకు భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు మరియు అంగనవాడి కేంద్రాలలో నమోదైన లబ్ధిదారులు వాపోతున్నారు.పోషణ అభియాన్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇటీవల కాలంలో నేరుగా సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ తో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం నేరుగా భేటీ అయి పలు సమస్యలపై చర్చించారు, ముఖ్యంగా ఉద్యోగుల కాంట్రాక్ట్ క్రమబద్ధీకరణ, ఉద్యోగ భద్రత, హెల్త్ పాలసీ విషయాలు చర్చించి వీటిపై ప్రభుత్వం సానుకూల పద్ధతిలో నిర్ణయం తీసుకునే విధంగా చొరవ చూపాలని కోరారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల ఆందోళనలు, నిరుద్యోగుల ఆందోళనలను, అభ్యర్థుల ఆందోళనలను, నిరుద్యోగ సమస్య పై నోరు విప్పని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం పోషణ అభియాన్ ఉద్యోగులు ఎదుర్కొన్న సమస్యలపై నేరుగా సచివాలయం రావడంపై ఆ శాఖ ముఖ్య కార్యదర్శి తో చర్చించడం యొక్క సమస్య తీవ్రతరం గురించి రాష్ట్రవ్యాప్తంగా ఆలోచింపజేసింది.

## వెల్నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన తాజా, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విటల్ రావు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 09 నేటి శుభోదయ :శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రముఖ నీలకంటేశ్వర్,ఎల్లుళ్ల,పొద్దుటూరి టవర్స్ లలో వెల్నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని తాజా,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విటల్ రావు ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ......వెల్నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా వైద్య శిబిరాన్ని మూడు టవర్స్ వాసులందరూ యూస్ చేసుకోవాలని తెలియజేశారు.నీలకంతేశ్వర టవర్స్ కార్యదర్శి డాక్టర్ సాయి కృష్ణ గౌడ్ తమ్ముడు వెల్నెస్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ సుమన్ గౌడ్ ఇక్కడ మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.హాస్పిటల్ యాజమాన్యానికి జిల్లా ప్రజల తరపున మూడు అపార్ట్మెంట్స్ టవర్స్ రెసిడెన్షియల్స్ తరఫున ఉచిత అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్న సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.వెల్నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచితంగా 50 వేల విలువ



గల ఫ్యామిలీ హెల్త్ కార్డులను అందజేస్తున్నారు,అందరూ సద్వినియోగం చేసుకోండి.ఓపి,ల్యాబ్ ఫార్మసీ,ఎక్రేలో వివిధ పర్సంటేజ్లతో రాయితీలు ఇస్తున్నారు అది సంతోషకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సుశాంత్,నీలకంటేశ్వర టవర్స్ అధ్యక్షురాలు సృజన,కార్యదర్శి డాక్టర్ సాయికృష్ణ గౌడ్,పొద్దుటూరి టవర్స్ అధ్యక్షులు ఉమామహేశ్వర్ రెడ్డి,ఎల్లుళ్ల టవర్స్ అధ్యక్షులు రాజా గౌడ్,శంకర్ గౌడ్,హాస్పిటల్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణారెడ్డి,ఏజీఎం ఆపరేషన్స్ వినోద్,శివాజీ తదితరులు పాల్గొన్నారు.


## కంబాలపల్లిలో సమ్మర్ క్యాంప్ ప్రారంభం



మహబూబాబాద్/నేటి శుభోదయ : మానుకోట మండలం కంబాలపల్లి గ్రామంలోని పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఈ నెల 11వ తేదీ నుండి 25వ తేదీ వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు కె. గిరిజ తెలిపారు. పాఠశాల విద్యార్థులతో పాటు గ్రామం మరియు పరిసర ప్రాంతాల విద్యార్థులు కూడా ఈ క్యాంపులో పాల్గొనాలని ఆమె కోరారు. ఈ సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు సృజనాత్మకత అభివృద్ధికి తోడ్పడే విధంగా మ్యూజిక్, యోగా, పెయింటింగ్, ఆర్ట్, డ్రాయింగ్, కంప్యూటర్ శిక్షణ, గణితం, క్రీడలు, ఇండోర్ గేమ్స్, మాక్ పార్లమెంట్ తదితర అంశాలలో ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు క్యాంప్ నిర్వహించబడుతుందని, పాల్గొనే విద్యార్థులకు స్నాక్స్ కూడా అందజేయనున్నట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ సమ్మర్ క్యాంపుకు పంపించి వారి ప్రతిభను మెరుగుపర్చే అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రధానోపాధ్యాయులు కోరారు.

## అండగా ఉంటా..ఆదుకుంటా

**అర్సపల్లి షార్ట్ సర్క్యూట్ బాధితులను.పరామర్శించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 09 నేటి శుభోదయ :షార్ట్ సర్క్యూట్ కారణంగా సర్వం కోల్పోయిన బీజేపీ నాయకురాలు మీరా వైచల్ కుటుంబానికి అండగా ఉంటానని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని అర్సపల్లిలో గల జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించి,కుటుంబానికి ధైర్యాన్ని చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....మీరా వైచల్ పిల్లల విద్యాభ్యాసానికి తన వంతు సహాయం ఉంటుందన్నారు.షార్ట్ సర్క్యూట్ తో సర్వం కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు.ప్రభుత్వపరంగా అందాల్సిన సహాయం కూడా వీలైనంత తొందరగా అందేలా చూడాలని ఆర్డిఓ రాజేంద్రప్రసాద్ ను ఆదేశించారు.భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం ధన్ పాల్ లక్ష్మీబాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నెలవారి నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక సాయం అందజేశారు.ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్ మఠం పవన్,బీజేపీ నాయకులు గడ్డం రాజు,పవన్ ముందడ,బంటు ప్రవీణ్,మేధరి శేఖర్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## గన్ని సంచులు సరఫరా చేయాలి

**- స్థానిక రైస్ మిల్లులు కేటాయింపులు చేయాలి**

**- తరుగు లేకుండా కొనుగోలు చేయాలి**



కొణిజర్ల, నేటి శుభోదయ ::: కొణిజర్ల తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు ఉదయం 9 గంటల నుంచి11 గంటల వరకు ఆందోళన నిర్వహించారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి, తహశీల్దార్ అరుణ ల తో ఫోన్ లో మాట్లాడి సమస్యలు వివరించిన తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు. స్పందించిన జిల్లా అదనపు కలెక్టర్, తహశీల్దార్ మండల కేంద్రం లో రైతులకు 10 వేల గన్ని సంచులు, మండలం లో ఇతర కొనుగోలు కేంద్రాలకు మరో 10 వేల గన్ని సంచులు సరఫరా చేసి రైతులకు అందించిన కొనుగోలు సిబ్బంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వైరా డివిజన్ అధ్యక్షులు తాళ్ళపల్లి కృష్ణ, జిల్లా సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య తోపాటు వందలాది మంది రైతులు పాల్గొన్నారు.




## మే 13న పాలీసెట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



మధిర, నేటి శుభోదయ ::: పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాల కోసం ఈనెల 13న పాలీసెట్ పరీక్ష నిర్వహించనున్నట్లు మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా సమన్వయ కర్త కె. సాంబయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాగా పరీక్ష నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు తెలిపారు. మధిరలో మూడు సెంటర్లు, ఖమ్మం లో 6 సెంటర్లు, మొత్తం 9 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మొత్తం 3696 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని పేర్కొన్నారు. మధిరలో 3 కేంద్రాలు, మొత్తం 539 మంది విద్యార్థులు. ప్రభుత్వ పాలిటెక్నిక్ మధిర 250, టివిఎం స్కూల్ 150, సిపిఎస్ స్కూల్ 139 మంది విద్యార్థులు. ఖమ్మంలో 6 కేంద్రాలు మొత్తం 3157 మంది విద్యార్థులు. ఎస్.ఆర్ అండ్ బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (ఏ) : 800, స్వర్ణ భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎస్‌బిఐటి) : 600, కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల : 600, దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాల : 500, డి.ఆర్.ఎస్ డిగ్రీ కళాశాల : 504, యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాల (కేయూ) : 153 మంది విద్యార్థులు. పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జరుగుతుందని పేర్కొన్నారు. పరీక్షకు ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారని పేర్కొన్నారు. నిమిషం నిబంధన అమలులో ఉందని నిమిషం ఆలస్యమైన లోనికి అనుమతి ఉండదని వెల్లడించారు.

## వారంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 151,జరిమానా 10,40,000/- విధించిన సంబంధిత కోర్టులు పోలీస్ కమిషనర్ వెల్లడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 09 నేటి శుభోదయ :నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని లా అండ్ ఆర్డర్,ట్రాఫిక్ పి.ఎస్ లలో గడిచిన ఒక వారంలో డ్రంకన్ డ్రైవ్ లో 151 మంది పట్టు బడగా వారిని నిజామాబాదు,బోధన్,అర్మూర్ కోర్టులలో వారిని హాజరు పర్చగా ఇందులో 11 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించడం జరిగిందని,మిగిలిన వారికీ 10,40,000/- జరిమానా విధించనైనది.కమిషనరేట్ పరిధిలో చేసిన తనిఖీలలో అధిక మొత్తములో త్రాగి వాహనములు నడిపి పోలీస్ వారికి పట్టుబడటం జరుగుచున్నది,నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్,ఆర్మూర్,బోధన్ డివిజన్లలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సమీపాలలో వారి వారి పోలీస్ స్టేషన్ పరిధిలలో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతోంది.ఇందులో భాగముగా తేది:04-5-2026 నుండి తేది:08-5-2026 వరకు వాహన తనిఖీలు నిర్వహించగా ఇందులో మొత్తం 151 కేసుల నమోదు చేయడం జరిగింది. నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య కింది గమనికలు తెలియజేయడం జరిగింది.1) ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదు2) వాహనాదారులు వాహనానికి సంబంధించినటువంటి పత్రములు సక్రమముగా తమ వద్ద ఉంచుకోగలరు.3) డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన వారి లైసెన్స్ 6 నెలల పాటు సస్పెండ్ చేయబడును 4) మద్యం త్రాగి వాహనం నడిపి అనుకోని రోడ్ ప్రమాదం జరిగినట్లయితే ఇన్సూరెన్సు లభించదు.5) మైనర్లు తాగి వాహనం నడిపి పోలీస్ వారికి దొరికినట్లైతే మైనర్,వెహికల్ ఓనర్ పైన ఛార్జ్ షీట్ నమోదు చేయబడును అలాగే జైలు శిక్ష విధించే అవకాశం కలదు.6) ఒక సారి కంటే ఎక్కువ సార్లు పట్టుబడినట్లయితే జైలు శిక్ష విధించబడును 7) మోటర్ వెహికల్ యాక్ట్ 1989 (చట్టం సవరణ - 2019) అమలులో ఉన్నందున డ్రంక్ అండ్ డ్రైవ్ లో మొదటిసారి పట్టుబడినట్లయితే 10,000/- జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష లేదా జరిమానా తో పాటు జైలు శిక్ష విధించబడును.అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ లో రెండోసారి పట్టుబడినట్లైతే 15,000/- జరిమానా లేదా జైలు శిక్ష లేదా జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడును.

## రోడ్లపై ధాన్యం ఆరబోయడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ

**రహదారులపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవు.. రైతులు ప్రభుత్వం సూచించిన నిర్దిష్ట కల్లాల్లోనే ధాన్యం ఆరబోసుకోవాలి.- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.**



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, జిల్లాలో కొంతమంది రైతులు, వ్యాపారులు రహదారులపై ధాన్యం ఆరబోస్తుండటంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాత్రి సమయంలో రోడ్లపై ఆరబోసిన ధాన్యం సరిగా కనిపించక వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు.రోడ్లపై ధాన్యం ఆరబోయడం వలన వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడమే కాకుండా, ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో రహదారులపై ధాన్యం ఆరబోసి రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులు తమ ధాన్యాన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన నిర్దిష్ట కల్లాల్లో లేదా వ్యవసాయ శాఖ సూచించిన ప్రదేశాల్లోనే ఆరబోసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ కోరారు.



## వైరాలో అమ్మ కు అక్షరమాల ప్రారంభం

**- ఆర్పీ లకు శిక్షణ**




వైరా, నేటి శుభోదయ ::: వైరా పురపాలక సంఘ పరిధిలో మహిళా స్వయం సహాయక సంఘాల్లో గల సభ్యులకు నూరుశాతం అక్షరాస్యత నేర్పించేందుకు అమ్మకు అక్షర మాలలో భాగంగా ఉల్లాస్ కార్యక్రమంపై శిక్షణ పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించారు. వైరా మున్సిపాలిటీ ఛైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మాట్లాడుతూ ట్రైనింగ్ పొందిన వాలంటీర్లు వార్డులలో ఉన్న నిరక్ష్యరాస్యులను వంద శాతం అక్షరాస్యత సాధించే విధంగా చదవడం, రాయడం, అంకెలు గుర్తించడంతో పాటు చిన్న చిన్న లెక్కలు చేయడం వంటివి నేర్పించాలని, అర్హులను ఉల్లాస్ యాప్ లో రిజిస్టర్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక వైస్ ఛైర్మన్ కట్ల సంతోష్ , మెప్మా టీ ఏం సి బండారుపల్లి వెంకటేశ్వర్లు మెప్మా ఆర్.పి.లు, వాలంటీర్లు పాల్గొన్నారు.



## ఉపముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్కను

**మర్యాపూర్వకంగా కలిసిన స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**



వైరా, నేటి శు భోదయ ::: ==ాగ్గా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ని నివాసం ప్రజా భవన్ నందు భట్టి విక్రమార్క ను మాజీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కలిసి కృతజ్ఞతలు తెలియచేసారు. ఖమ్మం జిల్లాలో స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సుడా చైర్మన్ గా నియమించినందుకు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో పాటుగా జిల్లా కాంగ్రెస్ నాయకులు అనుచరులు పెద్దఎత్తున వెళ్లి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొల్ల గంగారావు మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ఏ ఏం సి చైర్మన్లు, సర్పంచులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఎనిమిదో వార్డులో మెరిసిన ఆణిముత్యాలు

**- విద్యతోనే ఉన్నత భవిష్యత్తు**

**- వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ**



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డులో మెరిసిన ఆణిముత్యాలు అని పదో తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులను ఉద్దేశించి వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, వైరా ఎస్సై పుష్పాల రామారావు పేర్కొన్నారు. శుక్రవారం బ్రాహ్మణపల్లి అగ్రహారం ఎనిమిదో వార్డులో ఇటీవల వెల్లడైన పదో తరగతి ఫలితాల్లో 500 మార్కులు పైగా సాధించిన విద్యార్థులను ప్రోత్సహించే నేపథ్యంలో 8వ వార్డు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కౌన్సిలర్ చిలకా చిన్న కోటయ్య అధ్యక్షతన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం ఆ వార్డులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగజ్జీవన్ రావు విగ్రహాల ప్రాంగణంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైరా ఎస్సై పుష్పాల రామారావు, కాంగ్రెస్ పార్టీ డాక్టర్ సెల్ జిల్లా చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎనిమిదో వార్డ్ లోని ఉదారపు జనార్ధన్ కుమార్తె రిత్విక(550 మార్కులు,బాలమర్తి నాగేశ్వరరావు కుమార్తె జెస్సిక 548,నల్లగట్ల తిరుపతిరావు కుమారుడు కమల్ 540,భగవాన్ దాస్ మనవరాలు బేతపూడి సుగన్ హంస 540,కోలా వంశీ తనయుడు అఖిల్, షేక్ మొగలాలి తనయుడు రహీం531,మోదుగు కిషోర్ కుమార్ మోదుగు రేఖ 529, యాంట్రాతి వెంకటేశ్వర్లు ధను శ్రీ, తో పాటు పలువురిని అభినందిస్తూ ఘనంగా శాలువాలతో సన్మానించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతూనే ఉన్నత భవిష్యత్తు సాధ్యమవుతుందని ఎట్టి పరిస్థితుల్లో చదువును నిర్లక్ష్యం చేయొద్దన్నారు. సమాజంలో చదువుతూనే గౌరవం పొందవచ్చు అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన ఎనిమిదో వార్డు కౌన్సిలర్ చిలకా చిన్నకోటయ్యను వారు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కౌన్సిలర్ చిలకా చిన్న కోటయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లలు ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షతో చదివిస్తున్నారని, వారి ఆకాంక్షకు అనుగుణంగా ఉత్తమ ప్రతిభతో ఉన్నత ఫలితాలతో కన్న తల్లిదండ్రులకు ఉన్న ఊరుకు ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తెచ్చి పెట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# స్టేట్ టాపర్ ని అభినందించిన త్రివేణి డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి




ఖమ్మం, నేటి శుభోదయ :::ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 595 మార్కులతో , మూడవ స్థానంలో నిలచిన ఎల్ నేహా ను త్రివేణి విద్యాసంస్థల అధిపతి డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మా త్రివేణి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని, మా విద్యార్థులు చదువు లోనే కాక సమాజంలో ఎలా బతకాలో,సమాజాన్ని ఎలా ప్రేమించాలి అని కూడా మా త్రివేణి నేర్పిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 595 మార్కులు సాధించిన ఎల్ నేహా మాట్లాడుతూ నా విజయానికి మా పాఠశాల విద్యా ప్రణాళిక, స్టడీ అవర్స్ స్లాట్ ఎగ్జామ్స్ , ఉపాధ్యాయుల కృషి మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహం , మా పాఠశాలలో ఏర్పాటుచేసిన మోటివేషన్ క్లాసెస్ నా ఈ ర్యాంకు రావడానికి ఎంతగానో దోహదపడ్డాయి. ఇలాంటి పాఠశాలను స్థాపించి నాలాంటి ఎందరో విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దుతున్న డైరెక్టర్ కి ,యాజమాన్యానికి, త్రివేణి పాఠశాలలోని ఉపాధ్యాయ బృందానికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలియజేసింది. ఈ కార్యక్రమంలో సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, చీకటి అప్పారావు ,పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, స్వప్న, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.



# మహారాణా ప్రతాప్ విగ్రహ ఏర్పాటుకు కృషి

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 09 నేటి శుభోదయ :నగరంలో మహారాణా ప్రతాప్ సింగ్ విగ్రహ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు.మహారాణా ప్రతాప్ జయంతిని పురస్కరించుకొని నగరంలోని ఎల్లమ్మ గుట్ట చౌరస్తాలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....చరిత్రలో అత్యంత ధైర్యవంతుడైన రాజుల్లో మహారాణా ప్రతాప్ ఒకరన్నారు.స్వాభిమానం దేశభక్తి ధైర్య సాహసాలకు ఆయన ప్రత్యేకగా నిలిచారని కొనియాడారు.మొగల్ చక్రవర్తి అక్బర్ ఆధిపత్యానికి ఎదురుగా నిలిచి స్వాతంత్రం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు.ప్రధానంగా హల్దీ గాటి యుద్ధం ఆయన వీరత్వానికి గుర్తుగా నిలిచిందన్నారు.ఆయన రాజ్యం కోల్పోయిన ఆత్మగౌరవాన్ని మాత్రం కోల్పోలేదన్నారు శత్రువులకు తలవంచకుండా అడవుల్లో కష్టాలు పడుతూ జీవించాలని గుర్తు చేశారు.నేటి యువత మహారాణా ప్రతాప్ సింగ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో బొందిల రజక సంఘం అధ్యక్షుడు బొందిల బలరాం సింగ్,కార్యదర్శి నరేష్ సింగ్,కోశాధికారి మహేందర్ సింగ్,ఉపాధ్యక్షుడు తులసిరాం,విజయ్ సింగ్,రమేష్ సింగ్,లఖన్ సింగ్,బీజేపీ కార్పొరేటర్ మఠం పవన్,బంటు ప్రీతి ప్రవీణ్,నాయకులు పవన్ ముందడ,గోసేవ ప్రతినిధి ధాత్రిక రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# - పేదల ఫ్రిజ్, యమ క్రేజ్ - మండుతున్న ఎండలకు, తల్లడిల్లుతున్న ప్రజలు

**- చల్లని నీటి కోసం ప్రజలు వెతుకులాట**

**- మట్టి కుండలు మన నాగరికతకు దర్పణం- పేదల ఫ్రిడ్జ్, మట్టి కుండలు**

వైరా, నేటి శుభోదయ ::: తరాలు మారుతున్న, సంప్రదాయ మట్టి పాత్రలు ఉపయోగం నానాటికి, విలువ పెరుగుతూ వస్తోంది. ప్రస్తుత తరుణంలో ప్లాస్టిక్ ఉపయోగం పెరుగు తుంది.మట్టి కుండలోని నీరు, ఆహారం శ్రేయస్కరమైనది జగ మెరిగిన సత్యం.పుట్టిన ప్రతి జీవికి ఆహారం అందించేది నేలతల్లి, అలాంటి నేల తల్లి నుంచి సేకరించిన మట్టితో తయారుచేసిన కుండలకు ఆయుష్ ను సైతం పెంచే శక్తి ఉంది.ఒకవైపు వేసవి తాపం రోజురోజు పెరుగుతుంది.దీంతో అం దరూ మట్టికుండలపై ఆసక్తి చూపు తున్నారు. పేదవాడి ఫ్రిజ్ గా ప్రాచుర్యం పొందిన మట్టి కుండలు. మే లోనే ఎండలు మండు తున్నాయి. వేసవి తాపం నుంచి శరీరానికి చల్ల దనం కోసం ప్రజలు వెంపర్లాడు తున్నారు. ఫ్రిజ్ లలో చల్లని నీటిని తాగుతూ సేద తీరుతున్నారు. కానీ పేదలు మాత్రం మట్టి కుండల కొనుగోలుకు ఆసక్తి కన బరుస్తున్నారు. పేదల రిఫ్రిజిరేటర్ గా చల్లటి నీళ్లు ఇచ్చేవిగా గాక ఆరోగ్య పరంగా గొప్ప లాభాలు కలిగిన స్థాయి మట్టి కుండలు, వేసవిలో మట్టి కుండలను కోరుకునే వారి సంఖ్య పెరుగుతుండడంతో వారి అభిరుచులకు అను గుణంగా కొత్త డిజైన్లతో కుండలు తయారు చేస్తుం డడంతో మార్కెట్లో డిమాండ్ పెరుగుతుంది. వేసవి కాలం ప్రారంభం నుంచే ఎండలు మండుతున్నాయి.జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో మార్చి నెల లోనే ఎండలకు తట్టుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది.వేసవి తాపం నుంచి శరీరానికి చల్లదనాన్ని కలిగించేందుకు ప్రజలు తమ ఆర్థిక స్తోమతలకు అనుగుణంగా రకరకాల వస్తువులను సమకూర్చు కుంటున్నారు. ఆర్థిక స్తోమత కలిగినవారు. వేసవిలో రిఫ్రిజిరేటర్లను కొనుగోలు చేస్తుండగా స్తోమత లేని వారు మట్టి కుండలనే ఫ్రిజ్జులుగా భావిస్తున్నారు.ఆర్థిక స్తోమత కలిగిన వారు కొందరు ఆరోగ్యానికి దృష్టిలో ఉంచుకొని మట్టి కుండలకు ప్రాధాన్యమిస్తున్నారు.దీంతో వేసవిలో మట్టికుండలకు డిమాండ్ పెరుగుతుంది.



## మట్టికుండలతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి

మట్టి కుండలు నీటిని చల్లగా ఉంచుతాయి. పేదల రిఫ్రిజిరేటర్ గా చల్లటి నీళ్లు ఇచ్చేవిగా గాక ఆరోగ్యపరంగా గొప్ప లాభాలు కలిగిస్తాయి. ప్రాచీన కాలము నుంచి మట్టి కుండలకు ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు.మట్టి కుండలు మన నాగరికతకు, దర్పణం, ఆధునిక పరికరాల వాడకానికి ముందు ప్రతి ప నికి మట్టికుండలను ఉపయోగించేవారు.మట్టి సహజంగా ఆక్సిజన్ రిలీజ్ చే స్తుంది.గది వాతావరణాన్ని సమతుల్యం చేస్తున్నట్లు తెలుస్తుంది.ప్లాస్టిక్ కం టే మట్టి కుండలు పర్యావరణానికి ఎంతో ఉపయోగంగా చెప్పవచ్చు.మట్టి కుండలలోని చల్లని నీరు వేసవి తాపానికి విరుగుడు గాను ఉపయోగపడు తుంది. మట్టి కుండలలో నీరు ఆరోగ్యానికి మంచిదిగా భావిస్తున్నారు.వేసవి లో మట్టికుండలను కోరుకునే వారి సంఖ్య పెరుగుతుండడంతో వారి అభిరుచి అనుగుణంగా కొత్త డిజైన్ లతో కుండలు తయారు చేస్తుండడంతో మార్కె ట్ లో డిమాండ్ బాగా పెరుగుతుంది.మట్టి కుండ నీళ్లలో ప్రయోజనాలు అధి కముగా ఉన్నట్లు తెలుస్తుంది. నీళ్లలో ఖనిజాలు కలిసి చల్లగా ఉంచుతుంది. జీర్ణక్రియ మెరుగుపరుస్తుంది. బీపీ, షుగర్, నియంత్రణ అవుతాయని సమా చారం.

## -మట్టి కుండలు బట్టి ధరలు

మట్టి కుండలను బట్టి ధరలను నిర్ణయిస్తున్నారు.చిన్న కుండ 100 రూపాయలు నుండి 250 రూపాయలు వరకు విక్రయిస్తున్నారు. పురాతన కాలం నుంచి కూడా మట్టి పాత్రలు వాడుతున్నారు. వ్యవసాయ మొదలైనప్పటి నుంచి మట్టికుండల వాడకం భారీగా పెరిగినట్లు చరిత్ర చెబుతుంది.గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా మట్టికుండల వాడకం వేసవిలో పెరిగింది.



# ఈత సరదా.., తస్మాత్ జాగ్రత్త..!

**తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి.**

**చెరువులు, కుంటల వద్ద అప్రమత్తంగా ఉండాలి :**

**కురవి ఎస్సై సతీష్**

మహబూబాబాద్/నేటి శుభోదయ : వేసవిలో ఎండలు మండుతుండటంతో ఉపశమనం కోసం పిల్లలు, యువకులు చెరువులు, కాలువలు, బావుల వైపు పరుగులు తీస్తున్నారు. ముఖ్యంగా సెలవుల్లో ఉన్న విద్యార్థులు, యువతకు ఈత ఒక ఆటవిడుపుగా మారింది. అయితే, సరైన అవగాహన లేకపోవడం, అజాగ్రత్త కారణంగా ఈ సరదా కాస్తా ప్రాణాంతకమైన విషాదంగా మారుతోంది. రాష్ట్రంలో రోజుకో చోట ఈతకు వెళ్లిన వారు మృత్యువాత పడుతున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.

## తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త పాటించాలి :



పిల్లలు ఈతకు వెళ్లేటప్పుడు తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. "పిల్లలే కదా ఆడుకుంటారులే" అని వదిలేయడం ప్రమాదకరం. లోతైన ప్రాంతాలు, ప్రవాహం ఎక్కువగా ఉన్న కాలువల వద్దకు పిల్లలను ఒంటరిగా పంపకూడదు. ఈత నేర్చుకునేటప్పుడు అనుభవజ్ఞులైన పెద్దల పర్యవేక్షణ తప్పనిసరి.

## యువతకు హెచ్చరిక :

యువతలో సాహసాలు చేయాలనే ఉత్సాహం ఎక్కువ. నీటి లోతు తెలియకుండా డైవింగ్ చేయడం, సెల్ఫీలు దిగడం, మద్యం మత్తులో నీటిలోకి దిగడం వంటివి ప్రాణాల మీదకు తెస్తున్నాయి. ప్రవాహ వేగాన్ని తక్కువ అంచనా వేయడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈత రాకపోయినా ఇతరులను చూసి నీటిలోకి దిగే సాహసం అస్సలు చేయకూడదు.




## అధికారుల నిర్లక్ష్యం వీడాలి :

ప్రతి ఏటా ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు మొక్కుబడి చర్యలతో సరిపెడుతున్నారు. ప్రమాదకరమైన క్వారీలు, చెరువులు, కాలువ గట్ల వద్ద తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలి.

## హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి :

నీటి లోతు ఎక్కువగా ఉన్న చెరువులు, ప్రాంతాల్లో, ఉన్న చోట స్పష్టంగా కనిపించేలా 'ప్రమాదం' అని రాసి ఉన్న హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి. అవాంఛనీయ ఘటనలను నివారించవచ్చు. చెరువులు, వద్ద పోలీసు, లేదా స్థానిక రెవెన్యూ సిబ్బంది నిఘా సిసి కెమెరాలు, పర్యవేక్షణ చేయాలి. ఈత అనేది ఒక చక్కని వ్యాయామం, వినోదం. కానీ అది ప్రాణాల మీదకు రాకూడదు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ఈత ప్రమాదాలపై గ్రామాల్లో, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలి. ప్రాణాల కంటే ఏ సరదా గొప్పది కాదని ప్రతి ఒక్కరూ గుర్తించినప్పుడే ఇలాంటి విషాదాలకు అడ్డుకట్ట పడుతుంది.

## చెరువులు, కుంటల వద్ద అప్రమత్తంగా ఉండాలి : కురవి ఎస్సై సతీష్

ఎండలు ముదురుతుండటంతో వేసవి సెలవుల్లో ఈతకు వెళ్లే పిల్లలు, యువకులు ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని కురవి ఎస్సై సతీష్ హెచ్చరించారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలోని పెద్ద చెరువు కట్టపై పోలీసు సిబ్బందితో కలిసి ఆయన ప్రత్యేక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.., సెలవుల్లో సరదా కోసం తెలియని చెరువులు, కుంటలు, కాలువల్లోకి దిగడం ప్రమాదకరమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈత రాని వారు, లోతు తెలియక నీటిలోకి దిగి ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారో తల్లిదండ్రులు నిరంతరం గమనిస్తూ ఉండాలని, రక్షణ పరికరాలు లేని చోట వారిని అనుమతించకూడదని సూచించారు.

## ముఖ్యమైన సూచనలు..,


మద్యం సేవించి ఈతకు వెళ్లడం అత్యంత ప్రమాదకరమని, పిల్లలకు ఈత రాకపోయినా అతిగా సరదా పడటం వల్ల జరిగే అనర్థాల గురించి వివరించాలి. "ఇది లోతట్టు ప్రాంతం.. చిన్నపిల్లలు ఈత కొట్టడం చాలా ప్రమాదకరం" అని పోలీసులు ఏర్పాటు చేసిన హెచ్చరికలను నిర్లక్ష్యం చేయవద్దు. నిబంధనలు అతిక్రమించి ప్రమాదకర ప్రాంతాల్లో నీటిలోకి దిగితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.



# విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

**ఆలయంలో ప్రత్యేక పూజలు**

**స్వామివారి ఆశీస్సులు ప్రజల పై ఉండాలని ఆకాంక్ష**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 09 నేటి శుభోదయ :ధర్పల్లి మండలం సీతాయిపేట్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పద్మావతి గోదాసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ విగ్రహం ప్రతిష్ఠాపన మహోత్సవంలో శనివారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు.అంతకుముందు ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు సాదరంగా స్వాగతం పలికారు.ఈ మేరకు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ....గ్రామస్తులంతా ఐక్యంగా ఉంటూ..ఆలయ నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు.ఆ భగవంతుని ఆశీస్సులు ప్రజల పై ఉండాలని ఆకాంక్షించారు.ఆలయ అభివృద్ధికి గ్రామాభివృద్ధికి తనవంతుగా సహాయసహకారాలు ఉంటాయని స్పష్టం చేశారు.ధర్పల్లి మున్నూరుకాపు కల్యాణ మండపంలో వివాహానికి హాజరైన ఎమ్మెల్యేఅంతకు ముందు ధర్పల్లి మున్నూరుకాపు కల్యాణ మండపంలో జిన్నా లచ్చారెడ్డి కుమారుడి వివాహానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు.వైవాహిక జీవితం సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ధర్పల్లి మండల అధ్యక్షులు ఆర్మూర్ బాల్ రాజు,సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్,మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ సాయరెడ్డి,పొలసాని శ్రీనివాస్,రాంచందర్ గౌడ్,ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**= మిద్దె సుదర్శన్ రెడ్డి**

**జాతీయ కిసాన్ మోర్చా కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు**




( నేటి శుభోదయ మహేశ్వరం మే 09:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో నుండి.. నరేంద్ర మోడీ బహిరంగ సభ పరేడ్ గ్రౌండ్లో పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతున్న సందర్భంగా మహేశ్వరం మండల కేంద్రం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు ప్రజలు తల్లి రావాలని జాతీయ కిసాన్ మోర్చా కార్యదర్శి పిలుపునిచ్చారు మహేశ్వరం మండలం నుండి సుమారు 1500 మందిని సభకు తరలిస్తున్నామని మిద్దె సుదర్శన్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల్ అధ్యక్షులు యాదేశ్ జిల్లా బిజెపి నాయకులు ఎంపీటీసీ సుదర్శన్ యాదవ్ కాసాని వెంకటేష్ గౌడ్ , మాజీ సర్పంచ్ బుగ్గని శంకర్ పాండు నాయక్ దేవేందర్ నాయక్ బస్సు రఘు ప్రకాష్ మహేష్ సుధీర్ తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలియజేశారు

# 11నుండి డిగ్రీ కళాశాల విద్యా వారోత్సవాలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక"లో భాగంగా తెలంగాణ కళాశాల విద్యా కమిషనర్ ఉత్తర్వుల ననుసరించి 11 నుంచి 17వరకు ఎస్ ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాలలో వారం రోజుల పాటు వివిధ అంశాలపై విద్యా వారోత్సవాలు నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రోజు సోమవారం మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలు, రెండవ రోజు విద్యార్థి కేంద్రక విద్యాత్మక సహాయం సమావేశం, మూడవ రోజు గ్రామీణ స్థాయిలో ఉన్నత విద్య బలోపేతానికి గ్రామ సర్పంచులతో సమావేశం, నాలుగవ రోజు విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, వివిధ అంశాలలో ప్రతిభ చూపిన వారికి సన్మానాలు , ఐదవరోజు గ్రంథాలయ జ్ఞానోత్సవం , ఆరవ రోజు ఆరోగ్య సంబంధిత అంశాలు, ఏడవరోజు కళాశాల సాధించిన ప్రగతి, గుర్తింపు భవిష్యత్తు ప్రణాళిక తదితర అంశాలతో ముగింపు సమావేశం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు వారంరోజులు కళాశాలకు హాజరు కావాలని సూచించారు.

## ఉపాధి కోసము ఇతర ప్రాంతాల నుండి వచ్చేటటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి పోలీస్ కమిషనర్ వెల్లడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 09 నేటి శుభోదయ :ఇతర రాష్ట్రాలు,జిల్లాలు లేదా వేరే ప్రాంతాల నుండి వచ్చి పని చేసుకునే కార్మికులు,అద్దెదారులు,ఉద్యోగుల విషయంలో గృహ యజమానులు,వ్యాపార సంస్థలు,కాంట్రాక్టర్లు,యాజమాన్యాలు తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సూచించారు.వారి పూర్తి వివరాలు సేకరించడం ద్వారా భద్రతా పరమైన సమస్యలను ముందుగానే గుర్తించి నివారించవచ్చని తెలిపారు.ఉపాధి కోసం వచ్చే వ్యక్తుల పేరు,శాశ్వత చిరునామా,ఆధార్ కార్డు ప్రతులు,మొబైల్ నంబర్లు,కుటుంబ వివరాలు,పని చేసే స్థలం,వచ్చిన తేదీ వంటి వివరాలను తప్పనిసరిగా నమోదు చేసి తమ వద్ద భద్రపరచుకోవాలని సూచించారు.అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్‌లో కూడా వారి వివరాలు నమోదు చేయించాలని తెలిపారు.అద్దె ఇళ్లలో నివసించే వారు,నిర్మాణ పనుల్లో పనిచేసే కార్మికులు,హోటళ్లు,లాడ్జీలు,పరిశ్రమలు,ఇతర వ్యాపార సంస్థల్లో పనిచేసే వారి వివరాలను యాజమాన్యాలు నిరంతరం పరిశీలిస్తూ ఉండాలని సూచించారు.ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా,వారి ప్రవర్తనలో మార్పులు గమనించినా,చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం తెలిసినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.ప్రజల అప్రమత్తతతోనే నేరాలను అరికట్టడం,శాంతిభద్రతలను కాపాడడం సులభమవుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించి సమాజ భద్రతకు తోడ్పడాలని అన్నారు.

## మరో 36రోజులు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కేఎల్ఆర్

### నేరుగా సమస్యలు పరిష్కరిస్తున్న అధికార యంత్రాంగం కేఎల్ఆర్

### క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్యంపై దృష్టి: కిచ్చెన్న



( నేటి శుభోదయ మహేశ్వరం మే 9:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కెఎల్ఆర్ మాట్లాడుతూ..ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మొదలై నేటికి 63 రోజులు పూర్తయిందని కేఎల్ఆర్ అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 99 రోజుల బృహత్తర కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అమలు అవుతున్న పలు సంక్షేమ పథకాలతో పాటు అధికారులు క్షేత్రస్థాయి సమస్యలు పరిష్కరించాలన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు.అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ... వైద్య, విద్య, సాగు, పారిశుద్ధ్యం, రోడ్డు భద్రత, మహిళా సాధికారత పలు అంశాలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని అధికార యంత్రాంగాన్ని కేఎల్ఆర్ కొనియాడారు.ప్రజలు సైతం సమస్యలను నేరుగా గ్రామాల్లో నిర్వహించే ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక సదస్సులో వివరిస్తున్నారని లక్ష్మారెడ్డి చెప్పారు.మరో 36రోజుల పాటు కొనసాగే ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక ద్వారా నేరు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలి.

## జల్‌పల్లిలో జనగణన అవగాహన ర్యాలీ నిర్వహణ


### జనగణన విధుల్లో నిర్లక్ష్యానికి 52 మందికి షోకాజ్ నోటీసులు





( నేటి శుభోదయ మహేశ్వరం మే:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం లోని జల్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు నిర్వహించబడనున్న జనగణన కార్యక్రమానికి సంబంధించి సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఛార్జ్ ఆఫీసర్ మరియు డిప్యూటీ కమిషనర్ బి.వెంకట్ రామ్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ:-సూపర్వైజర్లు ప్రతిరోజూ తమ ఎన్యూమరేటర్లు క్షేత్రస్థాయిలో విధులు సమర్థవంతంగా నిర్వహించేలా పర్యవేక్షించాలని సూచించారు.జనగణన విధుల నుండి ఎవరికి కూడా మినహాయింపు లేదని,ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా విధులు నిర్వర్తించాలని తెలిపారు.విధుల్లో నిర్లక్ష్యం వహించిన 52 మందికి ఇప్పటికే షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు.అనంతరం సూపర్వైజర్లు,కార్యాలయ సిబ్బందితో కలిసి జనగణనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలందరూ ఎన్యూమరేటర్లకు సహకరించి తమ వివరాలను సమర్పించి జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ కమిషనర్ కోరారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ వినయ్ కుమార్,కార్యాలయ సిబ్బంది మధుసూదన్ రెడ్డి,అభిరామ్, వినయ్,లోకేష్,నరేష్,మహేష్,సురేష్ మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## నాగులవంచలో శ్రీ సత్య సాయి ప్రేమామృత విద్యానికేతన్ మరియు పకృతి వైద్యాలయాలకు శంకుస్థాపన




ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: ఖమ్మం జిల్లా, చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి ప్రేమామృత విద్యానికేతన్, పకృతి వైద్యాలయాలకి వేదోక్తమంత్ర పఠనాలతో శనివారం ఉదయం భూమి పూజ నిర్వహించారు. ఈ విద్యాసంస్థలో కేజీ నుంచి పిజి వరకు విలువలతో కూడిన ఉచిత కంప్యూటర్ విద్య తో పాటు అగ్రిటేక్ లో సాంకేతిక శిక్షణ అందించడం జరుగుతుందని శ్రీ సత్యసాయి సంస్థ ల బాధ్యులు వెల్లడించారు. నాగులవంచ లో జన్మించిన ఆంధ్రా రాష్టానికి చెందిన విజయవాడ వాసి చల్లా కోటయ్య మూడు కోట్ల రూపాయల విలువైన 5 ఎకరాల భూమిని దానం చేశారు. శంకుస్థాపన అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగులవంచ గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి, మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, సీతంపేట సర్పంచ్ ఆళ్ల మణెమ్మ , వివిసి సంస్థల అధినేత వంకాయలపాటి రాజేంద్ర ప్రసాద్ (రాజా), బయ్యన బాబు (ఎన్ ఆర్ ఐ సీతంపేట), డైరెక్టర్ లు చల్లా కోటయ్య, మాధవరపు నాగేంద్ర(ఎం), వంగవేటి భాస్కర్ రావు(నేలకొండపల్లి), శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర్, శ్రీ సత్యసాయి ధ్యానమండలి చైర్మన్ బిక్షమయ్య గురూజీ , మాదిరాజు రామచంద్రరావు, చెరుకూరి కృష్ణమూర్తి, వేముల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## మే నెల లో రాశులు మారుతున్న నాలుగు గ్రహాలు




ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: నవగ్రహాలలో నాలుగు గ్రహాలు ఈ నెలలో రాశులు మారటం విశేషమని సీనియర్ జర్నలిస్ట్, జ్యోతిష్య పండితులు ఎస్ వి సూర్యనారాయణ తెలిపారు. ఆరోగ్య కారకుడైన రవి ఈ నెల 15 వ తేదీన మేష రాశి నుంచి వృషభ రాశి లోకి ప్రవేశిస్తాడని ఆయన తెలిపారు. ఈ నెల 11 వ తేదీన కుజుడు మీన రాశి నుంచి మేష రాశిలోకి, 14 వ తేదీన బుధుడు మేష రాశి నుంచి వృషభ రాశి లోకి, 14 వ తేదీన శుక్రుడు వృషభ రాశి నుంచి మిథున రాశి లోకి ప్రవేశిస్తారని తెలియజేసారు. రవి ఈ నెల 15 వ తేదీ నుండి ఒక నెల రోజుల పాటు వృషభ రాశి లో సంచరిస్తాడని, కర్కాటక, సింహ, ధనుస్సు, మీన రాశి జాతకులకు శుభ ఫలితములు కలుగుతాయని స్పష్టం చేశారు. గోచార రీత్యా రవి జన్మ రాశి నుండి 3, 6, 10, 11స్థానాలలో సంచరించినప్పుడు శుభ ఫలితాలను ఇచ్చునని ఆయన వివరించారు.

## ప్రైవేట్ పాఠశాలల ఫీజులు, మానవ హక్కుల సంఘం కీలక ఆదేశాలు

హైదరాబాద్, నేటి శుభోదయ ::: ప్రైవేట్ పాఠశాలల ముందస్తు ఫీజు వసూలు విషయంలో రాష్ట్ర మానవహక్కుల కమిషన్ తీవ్రంగా స్పందించింది. పాఠశాలల్లో ముందస్తు ఫీజు వసూళ్లపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించింది. ఇటువంటి చర్యలు ?అనుచితం, ఏకపక్షమైనవే కాకుండా వాణిజ్యపరంగా విద్యను మలచరాదనే న్యాయసూత్రాలకు పూర్తిగా విరుద్ధమని స్పష్టం చేసింది. ఈ మేరకు మానవహక్కుల సంఘం ఛైర్మన్ షమీమ్ అక్తర్ అటువంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.వివరాల్లోకి వెళితే.. బోడుప్పల్‌లోని ఒక ప్రైవేట్ పాఠశాల 2026--2027 విద్యా సంవత్సరానికి 50 శాతం ఫీజును ముందుగానే వసూలు చేయడం, అలాగే పుస్తకాలు, యూనిఫాంల కోసం ముందస్తు చెల్లింపులు కోరడం వంటి అంశాలపై మానవహక్కుల సంఘంలో ఫిర్యాదు నమోదైంది. దీనిని విచారించిన హ్యూమన్ రైట్స్ కమిషన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం విద్య హక్కు ప్రాథమిక హక్కు కాగా, దానిని లాభాపేక్షతో నిర్వహించరాదని సంఘం పునరుద్ఘాటించింది.తల్లిదండ్రులపై పడుతున్న ఆర్థిక భారం, అలాగే నిర్దిష్ట విక్రేతల వద్ద నుంచే పుస్తకాలు, యూనిఫాంల కొనుగోలు చేయాల్సిందిగా ఒత్తిడి చేయడం వల్ల పారదర్శకత లోపిస్తున్న అంశాలను గమనించిన సంఘం, మెడ్చల్–మల్కాజిగిరి జిల్లా విద్యాధికారి తగిన చర్యలు తీసుకోవాలని, ఫీజు నియంత్రణ నిబంధనల ప్రకారం విడతలవారీగా ఫీజులు వసూలు చేసే విధానాన్ని అమలు చేయాలని సిఫార్సు చేసింది.ప్రొటెక్షన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ చట్టం, 1993 ప్రకారం నిర్ణీత గడువులోగా తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారిని సంఘం ఆదేశిస్తూ, ఈ వ్యవహారాన్ని ముగించింది.

## మహేశ్వరం పోలీస్ అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన జేసీ నాయకులు



( నేటి శుభోదయ మహేశ్వరం మే 09:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో మహేశ్వరం ఏసీపీ జానకిరామ్ రెడ్డి,మహేశ్వరం సీఐ రాఘవేందర్ రెడ్డి,మహేశ్వరం ఎస్సై రాఘవేంద్రరావు,ఎస్సై ధనుంజయ్ మరియు ఎస్సై ప్రసాద్ ను మహేశ్వరం డిపో తరపున జేసీ చైర్మన్ శంకర్ నాయక్,కన్వీనర్ అక్తర్ పాషా,జితేందర్,కృష్ణ గౌడ్,షరీఫ్ ఖాన్,కృష్ణ,జయేందర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు ప్రజలకు అందిస్తున్న సేవలను జేసీ నాయకులు అభినందించారు.ప్రజల భద్రత,శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.

## తుమ్మలూరు గ్రామంలో.. చలివేంద్రం ప్రారంభించిన మహేశ్వరం ఎంపీడీవో శైలజ రెడ్డి



( నేటి శుభోదయ మహేశ్వరం మే 09 ) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుమ్మలూరు గ్రామంలో.. కీర్తిశేషులు జనగే పర్వతాలు యాదవ్ జ్ఞాపకార్థక చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది దీనికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో శైలజ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీడీవో శైలజ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి మరిన్ని సేవ కార్యక్రమాలు కొనసాగించాలి అని గ్రామ అభివృద్ధి కి తోడ్పడాలని చలివేంద్రమును ఏర్పాటు చేసిన శివకుమార్ ని అభినందించారు అతిథిగా గ్రామ సర్పంచ్ తుమ్మటి అండాలు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ గ్రామం లో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు కొనసాగాలని తన సంపూర్ణ సహకారం అందిస్తానని చెప్పారు ఉప సర్పంచ్ ఎల్ల సంగారెడ్డి మరియు గ్రామ సెక్రటరీ అలివేలు వార్డు నెంబర్లు మహమ్మద్ ఖాజా మియా ఏనుగుల కరుణాకర్ శివకుమార్ మరియు రాజమౌని సునీత రాజమౌని జ్యోతి మరియు తింగ్లి కార్ సవితభాయ్ మాజీ ఉపసర్పంచ్ గంటా వెంకట్ రెడ్డి గ్రామ పెద్దలు ప్రశాంత్ రెడ్డి మహేందర్ రెడ్డి డానియల్ జెనిగే మల్లయ్య యాదవ్ కొవ్వ శ్రీను యాదవ్ గ్రామ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు

## ఖమ్మం లో ఎడ్యుకేషన్ వీక్ కార్యక్రమం

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజాపాలన ప్రగతి ప్రణాళికల భాగంగా "ఎడ్యుకేషన్ వీక్" కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఈ ఎడ్యుకేషన్ వీక్‌లో భాగంగా మొదటి రోజు నుండి సమ్మర్ క్యాంపులు నిర్వహించబడుతున్నాయి. ఈ సమ్మర్ క్యాంపులు 11-05-2026 నుండి 15 రోజుల పాటు కొనసాగుతాయి.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ( హైస్కూల్స్ ) విద్యార్థుల కోసం సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేయబడింది . జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన పిఎం, ఎస్ హెచ్ ఆర్ ఐ పాఠశాలల్లో ఈ క్యాంపులు నిర్వహించబడుతున్నాయి. ఖమ్మం అర్బన్ పరిధిలో జడ్ పి హెచ్ ఎస్ మల్లెమడుగు పిఎం, ఎస్ హెచ్ ఆర్ ఐ పాఠశాలగా ఎంపిక చేయబడినందున, మల్లెమడుగులో 11-05-2026 నుండి సమ్మర్ క్యాంప్ ప్రారంభమవుతుంది.ఈ క్యాంప్‌లోయోగా, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్,డ్రాయింగ్,డ్యాన్స్,హ్యాండ్‌రైటింగ్ వంటి అంశాలలో విద్యార్థులకు శిక్షణ అందించబడుతుంది.క్యాంప్ సమయం ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఉంటుంది.కాబట్టి మల్లెమడుగు పరిధిలోని అన్ని స్కూల్స్ విద్యార్థులు కూడా ఈ సమ్మర్ క్యాంప్‌లో పాల్గొనవచ్చు. తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ఈ క్యాంప్‌కు పంపించి, వారు క్రియేటివిటీ, కల్చరల్ యాక్టివిటీస్ నేర్చుకునేలా ప్రోత్సహించాలని కోరుతున్నాం అని ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారిణి కోరారు.

## మానవ హక్కుల పరిరక్షణకు సాయికిరణ్ సేవలు ఆదర్శం

### : ఎమ్మెల్యే మల్లారెడ్డి



శామీర్‌పేట, మే 9: తెలంగాణ రాష్ట్ర యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ అండ్ లీగల్ అవేర్నెస్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గడ్డమీది సాయి కిరణ్ గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. సమాజ సేవా దృక్పథంతో ముందుకు సాగే సాయి కిరణ్ వంటి యువ నాయకులు మానవ హక్కుల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ప్రజలకు చట్టపరమైన అవగాహన కల్పిస్తూ, బాధితులకు అండగా నిలిచే దిశగా ఆయన సేవలు కొనసాగాలని ఆకాంక్షించారు. సంస్థ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల్లో న్యాయ అవగాహన పెంపొందించడంలో ముందుండాలని సూచించారు.వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన గడ్డమీది సాయి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ.. సమాజంలో మానవ హక్కుల పరిరక్షణే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రతి ఒక్కరికీ న్యాయం అందేలా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్, ఎండీ కమలాకర్, యూత్ ప్రెసిడెంట్ ఎల్లంకి పూజిత, మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు బత్తినీ మీనా, వైస్ ప్రెసిడెంట్ తిరుపతి జంగీర్ తదితరులు పాల్గొన్నారు.9ఎస్ ఎమ్ పి టి 1 తెలంగాణ రాష్ట్ర యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ అండ్ లీగల్ అవేర్నెస్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గడ్డమీది సాయి కిరణ్ గౌడ్ కు మాజీమంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగానియామక పత్రాన్ని అందిస్తున్న దృశ్యం.

## మధర్ థెరీసా ఆశ్రమం ఖమ్మంలో అనాథలకు అన్నదానం

### - యూనిటీ ఇన్ డైవర్సిటి స్వచ్ఛందం సేవా సంస్థ




ఖమ్మం, నేటి శుభోదయ ::: సామాజిక సేవా, పేద బడుగు బలహీన వర్గాల నిరుపేదలు, అనాథలకు వివిధ ఆశ్రమాల్లో మానసిక వికలాంగులు, వృద్ధులకు పండ్లు అన్నదానం కార్యక్రమం నిరంతరం నిర్వహించడం జరుగుతుందని కులాలకు మతాలకు అతీతంగా యూనిటీ ఇన్ డైవర్సిటి స్వచ్ఛందం సేవా సంస్థ పనిచేస్తోందిని ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కత్తి నెహ్రూ, డాక్టర్ ఎస్.కె.జాఫర్ తెలిపారు. శనివారం ఖమ్మం నగరంలోని యూనిటీ ఇన్ డైవర్సిటి స్వచ్ఛందం సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ సభ్యులు మధర్ థెరీసా ఆశ్రమంలో వృద్దులు, అనాథలకు అన్నదానం ఆహార పదార్థాలు అందజేశారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఆహార పదార్థాలు పంపిణీ చేసి ఆశ్రమ వాసులతో కొంత సమయం గడిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలలో పాల్గొని నిరుపేదలకు అండగా నిలవాలని వారు కోరారు. మానవ సేవే మాధవ సేవ అని పేర్కొంటూ ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని తమ యూనిటీ ఇన్ డైవర్సిటి స్వచ్ఛందం సేవా సంస్థ అనే సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవా గుణం అలవర్చుకోవాలని అనాథలకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనిటీ ఇన్ డైవర్సిటి స్వచ్ఛందం సేవా సంస్థ సభ్యులు వీ.డి.ఐ. జయరాజ్, ఉపాధ్యక్షులు గిరి, కోశాధికారి రాకం శ్యామ్ బాబు, సహాయ కార్యదర్శి, సభ్యులు జిజ్జి జాకో,సైదులు, జై సన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యకు మంగళం- నేడో, రేపో ఆర్డినెన్స్

### - వ్యతిరేకిస్తున్న ఇంటర్ విద్యా జేఏసీ, లెక్చరర్లు

### - పీవీ ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు పొడుస్తుందన్న విమర్శలు

హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఇంటర్మీడియట్ బోర్డును రద్దు చేసేందుకు రంగం సిద్ధమైంది. ఇం దుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే వరుసగా సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తోంది. నేడో, రేపో ఆర్డినెన్స్ జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రభుత్వ తీరుపై ఇంటర్ విద్యా జేఏసీ, లెక్చరర్లతో పాటు వివిధ వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.తెలంగాణ బిడ్డ, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఇంటర్ విద్యను రద్దు చేయడం తగదని అంటున్నాయి. మన ఇంటర్ విద్య దేశానికే ఆదర్శమని, ఇతర రాష్ట్రాల్లోని బోర్డుల్లోకెల్లా మంచి పేరు ఉం దని, పీవీ ఆశయాలకు తూట్లు పొడవద్దని ఆయా వర్గాలు పేర్కొంటున్నాయి.

#### - ఎన్ఈపీని అమలు చేసేందుకేనా

1968లో అప్పటి విద్యాశాఖ మంత్రిగా ఉన్న పీవీ నరసింహారావు నేతృత్వంలో ఇంటర్ బోర్డుకు అడుగులు పడ్డాయి. అప్పుడు పీవీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన సమయంలోనే ఇంటర్మీడి యట్ విద్య ప్రారంభమైంది. అప్పటి వరకు 11వ తరగతి హెచ్ఎస్సీగా, 12వ తరగతి పీయూసీ(ప్రీ యూనివర్సిటీ కోర్సు)గా కొనసాగేవి. దానిని సంస్కరించిన పీవీ నరసింహారావు ఇంటర్మీడియట్ విద్య తీసుకొచ్చారు. 1970 అక్టోబర్ 25న ఇంటర్మీడియట్‌గా మారుస్తూ అప్పటి ప్రభుత్వ నిర్ణయం తీసుకున్నది.1969-70 విద్యాసంవత్సరం ప్రారంభంలోనే 120 పాఠశాలలు, డిగ్రీ కళాశాలల్లో ఇంటర్ కోర్సులను ప్రారంభిం చారు. ఆ తర్వాత 1971లో ఇంటర్‌బోర్డును ఏర్పాటు చేశారు. నాటి నుంచి ఇప్పటి వరకు ఐదు దశాబ్దాలుగా ఇంటర్ బోర్డు విద్యార్థులకు సేవ లందించడమే కాకుండా ఎన్నో విజయాలను సొంతం చేసుకుంది. అయితే నాడు కాంగ్రెస్ సర్కారు తె చ్చిన సంస్కరణకు మళ్లీ ఇప్పుడు అదే కాంగ్రెస్ ప్రభుత్వం మంగళం పాడుతుండటం గమనార్హం. మరోవైపు బీజేపీ పార్టీ తెచ్చిన నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపీ అమలు చేయడంలో భాగంగానే ఇంటర్ బోర్డును రద్దు చేసేందుకు వేగంగా చర్యలు చేపట్టింది.

#### - గతంలోనే అనుకున్నారు కానీ

ఇప్పుడే కాదు, గతంలోనూ ఇంటర్ విద్యను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేసేందుకు అనేక ప్రయత్నాలు జరిగాయి. అయితే అవన్నీ విఫలమయ్యాయి. 1994 జనవరి 5న ప్రభుత్వం జీవో -82ను జారీ చేసి ఇంటర్ బోర్డును విలీనం చేసింది. అధ్యాపకులు, ఉపాధ్యాయుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఆ తర్వాత ఫిబ్రవరి 4న జీవోను రద్దుచేసింది. 2009లోను జీవో -281 ద్వారా విలీనం చేసే ప్రయత్నాలు జరిగాయి. ఆ తర్వాత ప్రభుత్వం మంత్రులతో బృందాన్ని నియమించి. అందరి నుంచి అభిప్రాయాలు సేకరించింది. మెజార్టీ వ్యక్తు లు విలీనాన్ని వ్యతిరేకించడంతో ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. మళ్లీ తాజాగా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం విలీన అంశాన్ని తెరపైకి తేవడం గమనార్హం.

#### - అభ్యంతరాల వెల్లువ

ఇంటర్ బోర్డును రద్దు చేసే ప్రయత్నాలపై ఇంటర్ విద్యా జేఏసీ, అధ్యాపకుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.ఇంటర్ బోర్డును రదు దచేయడం కోఠారి కమిషన్ సిఫారసులకు విరుద్ధం.స్కూళ్లల్లో స్కూల్ అసిస్టెంట్ ఫిజిక్స్, స్కూల్ అసిస్టెంట్ బయాలజీ టీచర్లుంటారు. ఇదే ఇంటర్‌కు వచ్చేసరికి ఒక్క ఫిజిక్స్, కెమిస్ట్రీగా విడిపోతుంది. బ యాలజీ సబ్జెక్టు జువాలజీ, బోటనీగా విడిపోతుంది. ఫిజిక్స్, బయాలజీ టీచర్లు ఇంటర్ సబ్జెక్టులను ఎలా బోధిస్తారు.కెమిస్ట్రీలో ఇనార్గినిక్ కెమిస్ట్రీ, ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఫిజికల్ కెమిస్ట్రీ వంటి సబ్జెక్టులుంటాయి. ఇంత లోతైన సబ్జెక్టను ఇంటర్‌లో పాఠశాల విద్యా టీచర్లు బోధించగలరాభవిష్యత్తులో జేఈఈ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు శిక్షణపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుంది. మళ్లీ ప్రత్యేంకగా లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకునే రోజులొస్తాయి. కోచింగ్ సెంటర్ల హవా పెరుగుతుంది. జాతీయ స్థాయిలో మన విద్యార్థులు వెనక్కిపోతారు.తమిళనాడు, కేరళ, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఇంటర్ అడ్మిషన్ ఒక దగ్గర ఉంటే, విద్యార్థి మరో కోచింగ్ సెంట ర్‌లో తరగతులు వింటున్నారు. ఇంటర్ బోర్డును రద్దుచేస్తే మన దగ్గర సైతం ఇదే జరగనుంది.

#### - డ్రాపౌట్‌లను సాకుగా చూపిస్తున్నారు

ఇంటర్‌బోర్డును పాఠశాల విద్యలో విలీనం చేయడం ద్వారా డ్రాపౌట్లను తగ్గించవచ్చని ప్రభుత్వ వర్గాలు వాదిస్తున్న మాట అవాస్తవం. పదో తరగతి పూర్తయిన తర్వాత విద్యార్థులు పాలిటెక్నిక్, బాసర ట్రిపుల్ ఐటీ, ఐటీఐ వంటి కోర్సుల్లో చేరుతుంటారు. అయినా ఇంటర్ అడ్మిషన్లు దరిదాపుల్లోనే ఉంటున్నాయి. ఇలాంటప్పుడు డ్రాపౌట్లు ఎక్కడివి. బోర్డు విలీనానికి డ్రాపౌట్లను సాకుగా చూపించడం తగదు. ప్రతి ఏటా సీబీఎస్ఈ నుంచి ఇంటర్‌లో దాదాపు 40 వేల మంది ఇటర్ విద్యలో చేరుతున్నారు.


## ఖమ్మం, పాలేరు, మధిర నియోజకవర్గాల్లో నూతన కమిటీలను నియమించిన నూతి




ఖమ్మం, నేటి శుభోదయ ::: టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అనుమతితో 3 (మూడు) అసెంబ్లీ నియోజక వర్గాల మండల అధ్యక్షులను ప్రకటించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అనుమతితో జిల్లా లోని ఖమ్మం, పాలేరు,మధిర నియోజక వర్గాలలోని అన్ని మండల అధ్యక్షులుగా నియమించినట్లు నూతి సత్యనారాయణ గౌడ్ ప్రకటించారు.ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం లోని రఘునాథపాలెం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా కేలోత్ దేవ్ సింగ్ ను, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం లోని తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా కొప్పుల అశోక్ ను, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా తోట వీరభద్రం ను,కూసుమంచి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా బజ్జూరి వెంకటరెడ్డిని, నేలకొండపల్లి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా కొడాలి గోవిందరావు ను, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా భానోత్ కిషోర్ ను, మధిర నియోజకవర్గం లోని ముదిగొండ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గా గుడిపూడి బుచ్చిరామయ్య ను,చింతకాని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గా కన్నేబోయిన గోపి యాదవ్ ను, బోనకల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గా కర్నాటి రామకోటేశ్వరరావు ను, మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గా పారుపల్లి విజయ్ ను, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గా బొగ్గుల శ్రీనివాసరెడ్డిని, మధిర పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గా తలుపుల వెంకటేశ్వర్లు ను నియమించినట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ గత దశాబ్దకాలంగా కాంగ్రెస్ పార్టీ కి ఎనలేని సేవలు అందించి, పార్టీని అభివృద్ధి పరిచిన మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు, ముందు ముందు అధినాయకత్వం సహకారంతో గత మండల అధ్యక్షులకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. అదేవిధంగా నూతనంగా నియమించబడిన మండల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు అభినందనలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. ఈ కమిటీల ఏర్పాటుకు సహకరించిన టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, మాజీ కేంద్ర మంత్రి వర్యులు రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి లకు కృతజ్ఞతలు , ధన్యవాదాలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.

## జగదాంబ సేవాలాల్ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉంది

-- సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:కొండాపూర్ మండలం శివన్న గూడెం తండాలోని జగదాంబ సేవాలాల్ ఆలయ 5వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు తండా ప్రజలు, యువకులు లంబాడ సంప్రదాయ వస్త్రధారణతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో లంబాడ సంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా తండాలో నెలకొన్న పలు సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి తన పూర్తి సహకారం, మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. గత ఎన్నికల్లో తండా ప్రజలు తనకు మంచి మెజార్టీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, తండా అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. అలాగే




జగదాంబ సేవాలాల్ ఆలయ అభివృద్ధికి కూడా తన వంతు సహాయం అందిస్తానన్నారు.జగదాంబ సేవాలాల్ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వినోద్, మండల పార్టీ అధ్యక్షుడు విఠల్, కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, దేవేందర్, మల్లేశం, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం, ఎదులాపురం మున్సిపాలిటీ వెంకటగిరి గ్రామంలో జరిగిన పలు శుభకార్యాలలో బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శనివారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఖమ్మం, మధుర నగర్ వాస్తవ్యులు కొల్లి శరత్ కృష్ణ-విజయలక్ష్మి దంపతుల కుమారుడు సాయి నాగ గిరిధర్ వివాహం, ఏలూరు జిల్లా వాస్తవ్యులు బండి శ్రీనివాసరావు-ధనలక్ష్మి దంపతుల కుమార్తె హర్షశ్రీతో శుక్రవారం రాత్రి జరగగా, శనివారం పెళ్లి



కుమారుడు స్వగృహంలో నిర్వహించిన సత్యనారాయణస్వామి వ్రతంలో నామ పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఖమ్మం వైరా రోడ్డులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఖమ్మం 7వ డివిజన్‌కు చెందిన దొంగల నాగరాజు-రేణుక దంపతుల కుమార్తె శైలు వివాహం టేకులపల్లి వాస్తవ్యులు గోళ్ల విజయ కుమారుడు మనోహర్‌తో జరుగగా, వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వెంకటగిరి మాజీ సర్పంచ్ మొర్రి మేకల నాగేశ్వరరావు యాదవ్ కుమారుడు డాక్టర్ ప్రసాద్ వివాహం సౌమ్యతో ఇటీవల జరగగా మాజీ ఎంపీ నామ వారి స్వగృహానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో కనకమేడల సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు కూరాకుల వలరాజు, దొంగల సత్యనారాయణ, కౌన్సిలర్ మొర్రిమేకల సత్యనారాయణ, నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, చిలకల వెంకటనరసయ్య, చిత్తారు సింహాద్రి, మల్లీడి వెంకటేశ్వరరావు, పొదిల పాపారావు, చావా రవి, దత్తు మధు, గోనె వెంకటనారాయణ, దగ్గుబాటి గోపయ్య, వాకదాని కోటేశ్వరరావు, అప్పారావు, కృష్ణ, దుర్గా ప్రసాద్, గుర్రా చందర్ రావు, వట్టే నగేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు తెలంగాణకు మోదీ- చేరికలు ఉంటాయా

- బీజేపీకి టచ్‌లో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్‌నేతలెవరు




హైదరాబాద్, నేటి శుభోదయ ::: బెంగాల్‌పై ఫోకస్ చేసి మరీ కొట్టారు. నెక్స్ట్ మిషన్ సౌత్ లో భాగంగా తెలంగాణపై బీజేపీ ఫోకస్ చేసింది. నైజాంలోనూ కాషాయ జెండా ఎగరవేసేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఈ క్రమంలోనే ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత నరేంద్ర మోదీ తొలి సభ తెలంగాణలోనే జరుగనుంది. ఈ సభా వేదికగా బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరలేపనుందా ఇంతకు కమలనాథులతో టచ్‌లో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలెవరు? మోదీ సభలో చేరికలు ఉండబోతున్నాయనే టాక్ నిజమేనా మైండ్ గేమా గ్రేటర్ లో పాగా వేయడమే లక్ష్యంగా ఆపరేషన్ ఆకర్ష్.ఆఫ్టర్ ఎ లాంగ్ టైమ్ ప్రధాని మోదీ ఈ నెల 10న తెలంగాణకు వస్తున్నారు. ఇప్పటికే ప్రధాని షెడ్యూల్ టూర్ ఖరారైంది. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. సాయంత్రం 7 గంటల వరకు హైదరాబాద్‌లో టైమ్ స్పెండ్ చేయనున్నారు ప్రధాని. ఇందులో భాగంగా అధికార, పార్టీ కార్యక్రమాలు కూడా ఫిక్స్ చేశారు. పార్టీ కార్యక్రమాల వేదికగా బీజేపీని బలోపేతం చేసేందుకు సిద్ధం అవుతున్నారు. టార్గెట్ తెలంగాణ లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. తెలంగాణలో అధికారంలోకి రావాలంటే సాధారణ ఎన్నికల ముందు జరిగే గ్రేటర్ ఎన్నికలను సెమీ ఫైనల్‌గా భావిస్తున్నాయి అన్ని పార్టీలు. గ్రేటర్ పరిధిలోని మూడు కార్పొరేషన్లలో పాగా వేయడమే లక్ష్యంగా బీజేపీ పావులు కదుపుతోంది. ఇందుకోసం బీఆర్ఎస్ , కాంగ్రెస్ నేతలను పార్టీలో చేర్చుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారట.

### - బీజేపీలోకి మల్లారెడ్డి అండ్ ఫ్యామిలీ

ఇటీవల మాజీ మంత్రి మల్లారెడ్డి కోడలు బీజేపీ స్టేట్ ఆఫీస్‌కు రావడం పొలిటికల్ సర్కిల్స్‌లో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. మాజీ మంత్రి మల్లారెడ్డి కుటుంబంతో కలిసి ఢిల్లీలో నరేంద్ర మోదీని కలిశారు. దీంతో బీఆర్ఎస్‌లో ఒక్కసారిగా కలకలం రేగింది. మాజీ మంత్రి మల్లారెడ్డి కుటుంబంతో సహా కమలం గూటికి చేరేందుకు రెడీ అయ్యారన్న వార్తలు వస్తున్నాయి. అయితే బీజేపీలో చేరికపై మల్లారెడ్డి కోడలు ప్రీతీరెడ్డి క్లారిటీ ఇచ్చినా వారి కుటుంబం వేస్తున్న అడుగులు బీజేపీలో చేరేలా ఉన్నాయనే చర్చ నడుస్తోంది. ఇప్పుడు ఇదే అంశం బీఆర్ఎస్‌లోనూ చర్చకు దారి తీసిందంటున్నారు. నరేంద్ర మోదీ రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, అల్లుడు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్లారెడ్డి కొడుకు భద్రారెడ్డి, కోడలు ప్రీతీరెడ్డి బీజేపీలో చేరబోతున్నారా అనే ఊహాగానాలు మొదలయ్యాయి. బీజేపీ నేతలు కూడా ఈ అంశంపై నర్మగర్భంగా స్పందిస్తుండటం చర్చనీయాంశంగా మారింది.

### - గ్రేటర్‌లో కీలకంగా ఉన్న కాంగ్రెస్ నేతలే లక్ష్యం

ఇక గ్రేటర్‌లో కీలకంగా ఉన్న కాంగ్రెస్ నేతలే లక్ష్యంగా ఆపరేషన్ ఆకర్ష్‌కు తెర లేపేందుకు సిద్ధమయ్యారట కమలనాథులు. గ్రేటర్ పరిధిలో ఉన్న ఒక్కరిద్దరు కాంగ్రెస్ సీనియర్ నేతలను చేర్చుకునేలా పావులు కదుపుతున్నారట. జీహెచ్ఎంసీ, మల్కాజ్ గిరి కార్పొరేషన్, సైబరాబాద్ కార్పొరేషన్ పరిధిలో పాగా వేసేలా బలమైన నేతలను తమ వైపునకు తిప్పుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారట.

నరేంద్ర మోదీ సభ వేదికగా బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలను బీజేపీలోకి తీసుకోవడం ద్వారా ఆ రెండు పార్టీలకు షాక్ ఇవ్వాలనే ప్లాన్ నడుస్తోందట.మోదీ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న స్టేట్ బీజేపీ లీడర్లు, ఇక మోదీ సభకు ముందు, ఆ తర్వాత అన్నట్టుగా పార్టీ దూకుడు పెంచాలని డిసైడ్ అయ్యారట. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లో ఉన్న బలమైన నేతలను, ఆయా పార్టీలో ఉన్న అసంతృప్త నేతలను ఐడెంటిఫై చేసి వారిని దశల వారీగా కమలం గూటికి చేర్చుకోవాలనేది ప్లాన్ అంటున్నారు. మరి మోదీ సభ వేదికగా బీజేపీలో చేరేదెవరో చూడాలి మరి.

# కేసు ఏదైనా ఓవర్ టు సీబీఐ




హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఓవైపు దూకుడు. ఇంకోవైపు పదునైన వ్యూహాలు. అటు పార్టీని, ఇటు ప్రభుత్వంలో అంతా సెట్‌రైట్ చేసే పనిలో ఉన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇంకోవైపు పదవుల పంపకం షురూ చేశారు. ఆల్మోస్ట్ ఈ మంత్ లోనే క్యాబినెట్ ప్రక్షాళన, నామినేటెడ్, పార్టీ పోస్టులన్నీ భర్తీ చేయాలని ఫిక్స్ అయిపోయారట. మరోవైపు అంతకు మించి అన్నట్లుగా పొలిటికల్ స్కెచ్‌లు వేస్తున్నారు. కీలక కేసులన్నీ ఓవర్ టు సీబీఐ అంటూ, పక్కా ప్లాన్‌తో ముందుకెళ్తున్నారట ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి పదేపదే సీబీఐ వైపు మొగ్గు చూపడం వెనుకున్న మతలబేంటి? ఈ వ్యూహం వెనుక ఉన్న మర్మమేంటి..తెలంగాణలో ఎన్నికల వేడి రాజుకుంటోంది. ఇంకో రెండేళ్ల తర్వాత జరగబోయే ఎలక్షన్స్ కోసం ఇప్పటినుంచే ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి పార్టీలు. సీఎం రేవంత్ రెడ్డి అయితే బీఆర్ఎస్, బీజేపీ కంటే ఓ అడుగు ముందుకేసి నెక్స్ట్ లెవల్ ప్లానింగ్స్ చేస్తున్నారట. రాజకీయ ప్రత్యర్థులైన బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని చెప్పేందుకు ఒక దెబ్బకు రెండు పిట్టలు అనేలా పొలిటికల్ వెపన్స్ బయటికి తీస్తున్నారట. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ అంటూ లేఖ రాసి చర్చకు తెర లేపారు.

### బీజేపీని బీఆర్ఎస్ తో కలుపుతూ విమర్శలు

తాము లేఖ రాసి నెలలు గడిచిపోతున్నా, ఇప్పటివరకు సీబీఐ నుంచి రెస్పాన్స్ లేదంటూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని బీఆర్ఎస్ తో కలుపుతూ విమర్శలు చేస్తున్నారు. లేటెస్ట్ గా తెలంగాణ సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐకి అప్పగించిన రేవంత్ సర్కార్ విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలంటూ సీబీఐకి అప్పగించాలని డిసైడ్ అయ్యింది. దీనిపై త్వరలో సీబీఐ డైరెక్టర్‌ను కలిసి విచారణ కోరేందుకు సర్కార్ సిద్ధమవుతుండటం తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోళ్లలో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తోంది రేవంత్ సర్కార్. గతంలోనే జస్టిస్ ఎల్.నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో కమిషన్ వేసింది. అయితే విచారణ సమయంలో కమిషన్ ఛైర్మన్ నిబంధనలకు విరుద్ధంగా పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు కోర్టుకు వెళ్లడంతో ఆయనను తప్పించి జస్టిస్ లోకూర్ నేతృత్వంలో విచారణను పూర్తి చేసింది ప్రభుత్వం. ఇక ఇప్పుడు జస్టిస్ లోకూర్ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా సీబీఐ విచారణ కోరాలని సీఎం రేవంత్ రెడ్డి డెసిషన్ తీసుకోవడం పొలిటికల్‌గా చర్చనీయాంశం అవుతోంది.

### - విద్యుత్ కుంభకోణంపై మళ్లీ సీబీఐనే ఎంచుకోవడం వెనుక వ్యూహం

ఇప్పటికే రాష్ట్రంలో రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతున్న కాళేశ్వరం కేసును కూడా సీబీఐకి అప్పగిస్తూ అసెంబ్లీ వేదికగా నిర్ణయాన్ని ప్రకటించింది ప్రభుత్వం. అంతేకాదు, రెండు సార్లు కేంద్రానికి లేఖ కూడా రాసింది రేవంత్ సర్కార్. కాళేశ్వరంపై సీబీఐ విచారణ కోరి 10 నెలలు గడుస్తోంది. అయినా కేంద్ర ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదంటోంది రాష్ట్ర ప్రభుత్వం. అయినప్పటికీ, విద్యుత్ కుంభకోణంపై రేవంత్ మళ్లీ సీబీఐనే ఎంచుకోవడం వెనుక ప్రత్యేక వ్యూహం ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.సీబీఐ భుజంపై తుపాకి పెట్టి బీఆర్ఎస్, బీజేపీని టార్గెట్ చేయాలన్నదే రేవంత్ ప్లాన్‌గా కనిపిస్తోంది. కాళేశ్వరంతో పాటు విద్యుత్ కొనుగోళ్ల కేసులో కేంద్రం సీబీఐ విచారణకు అంగీకరిస్తే గత ప్రభుత్వ పెద్దలు, బీఆర్ఎస్ చిక్కుల్లో పడుతుందని లెక్కలు వేసుకుంటున్నారట. ఒకవేళ సీబీఐ విచారణపై కేంద్రం స్పందించకపోతే బీజేపీ-బీఆర్ఎస్ మధ్య లోపాయికారి ఒప్పందం సీక్రెట్ ఫ్రెండ్ షిప్ ఉందని ప్రజల్లోకి తీసుకెళ్లడమే రేవంత్ అసలు ప్లాన్ అంటున్నారు. దీంతో ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్టుగా విచారణ జరిగితే బీఆర్ఎస్ ఇరికిపోతుంది. విచారణ జరగకపోతే ప్రజల ముందు బీజేపీని దోషిగా నిలబెట్టొచ్చన్నది రేవంత్ రెడ్డి వ్యూహంగా చెబుతున్నారు.గత సర్కార్ హయాంలో అక్రమాలు, అవినీతి జరిగిందంటూ ఆరోపిస్తూ వస్తున్న రేవంత్ ప్రభుత్వం సాక్షాధారాలతో ప్రూవ్ చేయాలనే ప్లాన్‌తో ముందుకెళ్తోందట. దీనిలో భాగంగానే కాళేశ్వరం కమిషన్, జస్టిస్ లోకూర్ కమిషన్ రిపోర్టులను అస్త్రాలుగా మలుచుకుని కేసీఆర్ హయాంలో అక్రమాలు జరిగాయని ఎక్స్‌పోజ్ చేసే స్కెచ్ వేస్తున్నారట.

మరింత వ్యూహాత్మకంగా బాల్‌ను కేంద్రం కోర్టులోకి నెట్టి..బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనన్న ప్రచారాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేలా వ్యూహాన్ని ఇంప్లిమెంట్ చేస్తున్నారట. కాళేశ్వరం, కరెంట్ కొనుగోళ్లపై సీబీఐ విచారణ జరుగుతుందో లేక పొలిటికల్ హాట్ టాపిక్‌గానే కొనసాగుతుందో చూడాలి మరి.

## పసుమర్తి రామ్మోహనరావు కు ఘన సన్మానం




ఖమ్మం, నేటి శుభోదయ ::: 36వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు కార్పొరేటర్ గా ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సన్మాన కార్యక్రమం శనివారం వసంత బాబు వారి మిత్ర బృందం చే షీల్డ్ ప్రధానం చేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గడిచిన ఐదు సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి గురించి వారు కొనియాడారు. రాబోయే రోజుల్లో రాజకీయంగా మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని అదేవిధంగా రాబోయే కాలంలో జరగబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆశీస్సులతో, డివిజన్ ప్రజల ఆశీస్సులతో మరోసారి కార్పొరేటర్ గా గెలుపొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పెద్దలు గౌరోజు వసంత బాబు, ఉరిమెళ్ళ రామకృష్ణ, నాగాండ్ల ఆనంద్ బాబు, అరసవిల్లి అబ్బులు,రానేరు వెంకటేశ్వర్లు, కోటగిరి నాగేశ్వరరావు, ర్యాలీ బ్రహ్మాజీ, మహేశ్వరం సుబ్రహ్మణ్యం ,దర్శి వెంకట్, ఆలేటి ప్రసాద్ ,తునికి పాటి నాగ బ్రహ్మాచారి, కడార్ల వెంకటేష్, కడియం నాగకృష్ణ, కూడే మిధున్ ,కర్రీ రాజేష్ కర్రి బాబి, నామగిరి సతీష్, నామగిరి సంతోష్ ,నామగిరి మధు ,మారోజు కుమార్, పూడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## అంగవైకల్య నిరుపేద మైనార్టీ కుటుంబానికి జీకే సిటీ గృహ నిర్మాణ సామాగ్రి వితరణ





చింతూరు, నేటి శుభోదయ ::: చింతూరు మండలంలోని నిమ్మలగూడెం గ్రామానికి చెందిన అంగవైకల్య ముస్లిం మైనార్టీ కీ చెందిన ఖలీల్ కుటుంబానికి శుక్రవారం జెకె సీట్ ట్రస్ట్ ఛైర్మన్ తెలుగుదేశం మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ గృహ నిర్మాణ సామాగ్రి సిమెంట్ రేకులు అందజేశారు. అంగవైకల్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఖలీల్ కుటుంబ పరిస్థితిని స్థితిగతులను స్థానికల ద్వారా తెలుసుకొని ఖలీల్ అభ్యర్థన మేరకు నిర్మాణ సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జలీల్, వేసి మామ్ అబ్దుల్ వహీద్, తెలుగుదేశం ఎంపీటీసీ వేగి చిన్న, బాబు భాయ్ పాల్గొన్నారు.

## మాజీ మంత్రి వనమాతో నామ భేటీ

- పాల్వంచ పట్టణంలో మాజీ ఎంపీ నామ పర్యటన



ఖమ్మం, పాల్వంచ, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శనివారం పాల్వంచ పట్టణంలో పర్యటించారు. ముందుగా మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు స్వగృహానికి వెళ్లి వారితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతంపై చర్చించారు. అంతకు ముందు వనమా ఇంటి వద్ద మాజీ ఎంపీ నామ కు పాల్వంచ రూరల్, పట్టణ బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లుకు మాజీ ఎంపీ నామ పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం మాజీ ఎంపీ నామ మాట్లాడుతూ కేసీఆర్, కేటీఆర్ సూచనలకు అనుగుణంగా పార్టీ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు ప్రజలకు చేరువగా ఉండి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని సూచించారు ఆ తర్వాత పాల్వంచ పట్టణ వాస్తవ్యులు దొప్పలపూడి సురేష్ బాబు-సత్యవాణి దంపతుల కుమార్తె వివాహ వేడుక శనివారం రాత్రి జరగనున్న నేపథ్యంలో ముందుగానే మధ్యాహ్నం వారి స్వగృహానికి వెళ్లి నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ నుండి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, పాల్వంచ పట్టణ వాస్తవ్యులు రమణమూర్తి నాయుడు నివాసానికి వెళ్లి ఇటీవల ఆయనకు సర్జరీ జరగగా వివరాలు అడిగి తెలుసుకొని వారిని పరామర్శించారు. వైద్యుల సూచనలు పాటించాలని సూచించి తిరిగి త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. నాయుడు కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర నాయకులు వనమా రాఘవ, మోరంపూడి ప్రసాద్ రావు, పాల్వంచ మండల మాజీ అధ్యక్షులు, పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్ మూర్తి, బీఆర్ఎస్ కార్పొరేటర్లు గోవాడ గుణచరిత్, సింధు తపస్వి, గుగులోత్ రాంబాబు, కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, మాజీ ఎంపీపీ సరస్వతి, ఉర్దుగా మాజీ చైర్మన్ అన్వర్ భాష, చిన్నంశెట్టి రంగయ్య, రెడ్డి నాయక్, నాయకులు ముత్యాల ప్రవీణ్, దాసరి నాగేశ్వరరావు, వాకదాని కోటేశ్వరరావు, భూక్య వీరన్న,



శంకర్, జూపెల్లి దుర్గాప్రసాద్, హర్షవర్ధన్, ప్రభాకర్ రెడ్డి, పత్తిపాటి శ్రీను, దాసరి సురేష్, బిఎల్ నాయుడు, వంశీ, బొదుగుల శ్రీధర్, కంచర్ల రామారావు, అఖిల్, సేమియా, కాలం రాజమ్మ, ఏనుగుల శీను, ఆర్ఎంపి శీను, హైమద్, బత్తుల శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## దోతి సెర్మనీ అండ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:సదాశివపేట పట్టణంలోని హోటల్ 9 ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన డాక్టర్ భువనేశ్వరి పంచాల్ దంపతుల కుమారులు సుమేద్ పంచాల్, సుమన్ పంచాల్‌ల దోతి సెర్మనీ మరియు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో కలిసి సంతోషాన్ని పంచుకుని కార్యక్రమం విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బిట్ల నిఖిత ప్రేమ్, రియాజ్, అనిల్ రాగం, గుణాకర్, అఖిల్, సోమ శంకర్ తదితరులు పాల్గొని చిన్నారులకు ఆశీస్సులు అందజేశారు.

## మోడీ సభను విజయవంతం చేయండి.



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:ఆదివారంనాడు జరగబోయే మోడీ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోవూరి సంగమేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హ్యాట్రిక్ విజయాలతో కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రధాని బాధితులు చేపట్టి దేశంలో 21 రాష్ట్రాలలో బిజెపి ఎన్డీఏ ప్రభుత్వాలను అధికారంలోకి తెచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే సాధ్యమవుతుందన్నారు. తెలంగాణలో బిజెపి అధికారం రావాలన్న సంకల్పంతో ఆదివారం నాడు హైదరాబాద్ వస్తున్న సందర్భంగా, యావత్ తెలంగాణలోని ప్రజలందరూ నరేంద్ర మోడీ వైపే మొగ్గు చూపుతున్నారన్నారు.

## నూతన వధూవరులకు ఆశీస్సులు అందజేసిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర



ఖమ్మం, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు ఆకాంక్ష-నిఖిల్ రెడ్డిలకు తన ఆశీస్సులు అందజేశారు. ఉంద్యాల హన్మంతరెడ్డి-వసంత దంపతుల ఏకైక కుమార్తె ఆకాంక్ష పెళ్లి లొంకల్ పల్లి వాస్తవ్యులు లింగరెడ్డిగారి శ్రీధర్ రెడ్డి-రజిత దంపతుల ఏకైక కుమారుడు నిఖిల్ రెడ్డితో శనివారం ఘనంగా జరిగింది. హైదరాబాద్ శంషాబాద్ మైఫేర్ కన్వెన్షన్ హాలులో జరిగిన ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులు ఆకాంక్ష-నిఖిల్ రెడ్డిలను ఆశీర్వదించారు, వారి తల్లిదండ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## సామ్ ట్రస్ట్ చారిటీ మరియు వెల్ఫేర్ జాతీయ అవార్డు కార్యక్రమము





నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: సదాశివపేట పట్టణంలో ఈరోజు 9 5 2026 నాడు ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ యందు సామ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక సామాజిక కార్యక్రమం నిర్వహించారు సామ్ ట్రస్ట్ చైర్మన్ షేక్ అంజుమ్ ఆధ్వర్యంలో చింత ప్రభాకర్ శాసనసభ్యులు సంగారెడ్డి చేతులమీదుగా అవార్డు పంపిణీ చేయడం జరిగింది మెహందీ డిజైన్ విజేతలు మరియు టైలరింగ్ శిక్షణ సర్టిఫికెట్లు కుట్టు మిషన్ పంపిణీ చేయడం జరిగింది అదే విధంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన సాధించిన విద్యార్థులకు కూడా సన్మానించడం నగదు బహుమతులు అందించడం జరిగింది. సామ్ ట్రస్ట్ సదాశివపేట వాళ్లు సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయం అని చింత ప్రభాకర్ వారిని కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో శ్రీ అక్బర్ హుస్సేన్ ఈద్గా కమిటీ అధ్యక్షులు మరియు కౌన్సిలర్లు సోమశేఖర్, ఫణి కృష్ణ, మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ టిఆర్ఎస్ నాయకులు నాగుల విజయకుమార్ లతేఫ్ నసీరుద్దీన్ శ్రీహరి,హాజీ, చింత సాయినాథ్, మోబిన్ తదితరులు పాల్గొన్నారు

## జర్నలిజంపై వారి గొంతు నొక్కే ప్రయత్నాలు చేస్తే సహించేది లేదు

**జర్నలిస్టు సహదేవ్‌కు వెంటనే క్షమాపణ చెప్పాలి**

**తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు గౌడ్ డిమాండ్**



మహబూబాబాద్/నేటి శుభోదయ : జర్నలిస్టు బేతమల్ల సహదేవ్‌పై వ్యక్తిగత దూషణలు చేయడాన్ని వార్తలు రాసినందుకు జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో దూషణలకు దిగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. మే 5న కురవి భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో బీజేపీ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ వీరన్న ప్రత్యేక పూజల్లో పాల్గొనడం రాజకీయంగా చర్చనీయాంశమైంది . ఈ నేపథ్యంలో ప్రజల్లో వ్యక్తమైన అనుమానాలు, రాజకీయ విశ్లేషణలను ఆధారంగా చేసుకొని "ఒక పత్రిక"లో కథనం ప్రచురించడం జరిగింది. ఆ వార్తను వక్రీకరించి జర్నలిస్టు సహదేవ్ పై డబ్బులు డిమాండ్ చేశారంటు సోషల్ మీడియాలో ఆరోపణలు చేయడం అనైతికమని జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వార్త రాసినందుకు జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకోవడం, వ్యక్తిగతంగా దూషించడం సరైన పద్ధతి కాదన్నారు. అధికార అహంకారంతో మీడియా గొంతు నొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు నిజాలు తెలియజేయడం జర్నలిస్టుల బాధ్యత అని, వార్తలపై స్పందించాల్సింది పోయి వ్యక్తిగత ఆరోపణలు చేయడం అనైతికమని పేర్కొన్నారు. అధికారం ఉందని ఇష్టానుసారం ప్రవర్తించడం, మీడియాపై ఒత్తిళ్లు తీసుకురావడం సరైన పద్ధతి కాదన్నారు. జర్నలిస్టుల గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను సమాజం సహించదని ఇతర జర్నలిస్ట్ సభ్యులు హెచ్చరించారు. ఈ వ్యవహారంలో డాక్టర్ వీరన్న వెంటనే జర్నలిస్టు బేతమల్ల సహదేవ్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని, అలాగే జర్నలిస్టు సమాజానికి కూడా క్షమాపణలు తెలపాలని జిల్లా ప్రెస్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభమని, దాని స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎందుకు ప్రతి జర్నలిస్ట్, ప్రెసెంట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఆయనకు సపోర్ట్ గా ఉంటామని శనివారం ఒక ప్రకటనలో ఆయన తెలిపారు.

# ఖమ్మం జిల్లాలో మరింత అసంతృప్తితో యాదవులు

**- ఈ విషయమై ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రుల్ని కలుస్తాం - అవసరమైతే ఆందోళన కార్యక్రమం చేపడతాం - విలేకరుల సమావేశంలో అఖిలభారత యాదవ మహాసభ నేతలు**




ఖమ్మం, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడిన ఖమ్మం జిల్లా యాదవులకు నామినేటెడ్ పదవుల విషయంలో తీవ్ర అన్యాయం జరిగిందని, ఈ విషయంపై ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులను కలిసి వినతి పత్రాలు సమర్పిస్తామని, అవసరమైతే ఆందోళన కార్యక్రమం చేపట్టి, యాదవుల సత్తా ఏమిటో చూపిస్తామని, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా, రాష్ట్ర నాయకులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నామినేటెడ్ పదవులు నియామకం జరిగిన తర్వాత బీసీ వర్గాలలో ముఖ్యంగా యాదవులలో తీవ్ర అసంతృప్తితో ఉన్నారు అనేది నిజం. శనివారం ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, రాష్ట్ర ఉద్యోగుల విభాగం సంఘం నాయకులు దుబాకుల శ్రీనివాస్ లు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా బిసి కులాలలో అత్యధిక జనాభా కలిగిన యాదవులకు రాజకీయ పదవుల విషయంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో అన్యాయం జరిగిందని, గత ప్రభుత్వం హయాంలో కనీసం ఐదుగురు ఎమ్మెల్యేలు, ఒక రాజ్యసభ ఎంపీ, రెండు ఎమ్మెల్సీలు ఒక మంత్రి పదవి, కార్పొరేషన్ చైర్మన్లు డిసిసిబి చైర్మన్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉండి పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేసిన యాదవులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించడం జరిగిందని, ఇప్పటివరకు యాదవులకు ఖమ్మం జిల్లా నుండి రాష్ట్రస్థాయి నామినేట్ పదవిని ఇవ్వలేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వమైనా కేటాయిస్తారని ఆశించామని, కానీ అంతా ఒకే తాను కు చెందిన ముక్కలనిఅర్థమైందని ,ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన వ్యక్తి, 30 సంవత్సరములకు పైగా రాజకీయాల్లో ఉండి, యాదవులకొరకు , గొర్రెల సంఘాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు, మాజీ జడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ 2023 లో జరిగిన ఎన్నికల లో జిల్లా మొత్తం పర్యటించి యాదవుల ప్రజా సమావేశాలు నిర్వహించి, యాదవులను కాంగ్రెస్ పార్టీ వైపు మళ్ళించటానికి ఎంతో ప్రయత్నం చేశారని, ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులకు 57 రోజులు జైలు జీవితం కూడా గడిపారని,ఆర్థికంగా, మానసికంగా, కుటుంబ పరంగా ఎంతో నష్ట పోవడం జరిగిందని ఈ విషయం జిల్లాలో గెలిచిన ఎమ్మెల్యేలకు మంత్రులకు తెలుసని పేర్కొన్నారు. మా యాదవులకు ఇలాంటి అన్యాయం జరిగితే సహించబోమని, కేవలం రాజకీయ స్వార్థం కోసం, ఓట్ల కోసం మల్లి బాబు యాదవ్ ను, యాదవ సంఘం నాయకులను ఉపయోగించుకున్నారని, ఈ విషయమై ముగ్గురు మంత్రులను కలిసి విన్నవిస్తామని, అవసరమైతే జిల్లాలోని యాదవులంతా ఏకమయ్యి ఆందోళన కార్యక్రమం కూడా చేపడతామని హెచ్చరించారు. వీళ్ల గొర్రెలు కాచుకునే వాళ్లు కదా, అని చులకనగా చూడవద్దని , సాధ్యమైనంత త్వరలో ఈ సమస్య ను పరిష్కరిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షురాలు కనక బండి విజయలక్ష్మి, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు మొరిమేకల కోటయ్య, సత్తి వెంకన్న, తెల్లబోయిన రమణ, తోడేటి లింగరాజు, పొదిల భూపతి, వాకదాని వల రాజు, రాగం బాబురావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# - జిల్లాలో లాడ్జిలను నడిపించే యాజమాన్యాలు నిబంధనలను కచ్చితంగా పాటించాలి

**- కొత్తగూడెం ఐఎంఏ ఫంక్షన్ హాలులో జిల్లాలోని లాడ్జిల యజమానులకు అవగాహనా సదస్సును ఏర్పాటు చేసి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**




కొత్తగూడెం, నేటి శుభోదయ ::: జిల్లాలో లాడ్జిలను నడిపించే యజమానులు నేరచేదనలో,నేరాలను నియంత్రించడంలో పోలీసు వారికి సహకరించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. శనివారం కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాలులో లాడ్జిల నిర్వాహకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎస్పీ వారికి పలు సూచనలను చేశారు. లాడ్జిలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ఖచ్చితమైన నియమ నిబంధనలను పాటిస్తూ సామాజిక బాధ్యతను కలిగి ఉండి పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా లాడ్జీ యాజమాన్యాలకు పలు సూచనలను చేశారు.

**- లాడ్జిల యాజమాన్యాలు పాటించాల్సిన ముఖ్యమైన సూచనలు**

ప్రతి అతిధి నుండి ఖచ్చితంగా ప్రభుత్వం జారీ చేసిన ఏదో ఒక గుర్తింపు కార్డు (ఆధార్, ఓటర్ ఐడి, పాస్పోర్ట్ అండ్ డ్రైవింగ్ లైసెన్స్) తీసుకోవాలి. లాడ్జీలో చేరే వారి పేరు,పూర్తి చిరునామా,ఫోన్ నంబర్,వచ్చిన సమయం మరియు వెళ్ళే సమయాన్ని రిజిస్టర్లో స్పష్టంగా నమోదు చేయాలి. గదుల్లో ఉన్న వారిని కలపడానికి వచ్చే విజిటర్లను నేరుగా లోపలికి పంపకూడదు. రిసెప్షన్ వద్ద వారి వివరములు,ఫోన్ నంబర్ నమోదు చేసుకున్న తర్వాత పంపాలి. విదేశీయులు ఎవరైనా లాడ్జిలో స్టే చేస్తే,వారి వివరములు 24 గంటల లోపు ఆన్లైన్ ద్వారా (ఫారం - సి ) రూపంలో పోలీసులకు సమర్పించాలి. ప్రతిరోజు ఉదయం 6.00 గంటలకు రిజిస్టర్లోని సమాచారము,గుర్తింపు కార్డుల జిరాక్స్ కాపీలను సంబంధిత పోలీస్ స్టేషన్లో సమర్పించాలి. ఎంట్రన్స్,రిసెప్షన్ మరియు కారిడార్, బయటవైపు రోడ్డు కనిపించే విధంగా,రాత్రి వేళల్లో కూడా స్పష్టంగా కనిపించేలా పని చేసే స్థితిలో ఉన్న సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. వీటి ఫుటేజిని కనీసం 30 రోజుల వరకు భద్రపరచాలి. అనుమానాస్పదంగా అనిపించే లగేజిని తనిఖీ చేయాలి. అధిక మొత్తంలో బ్యాగులు లేదా అనుమానిత వస్తువులు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. అనుమానిత వ్యక్తులు ఎవరైనా ఉన్నా లేదా తప్పుడు వివరాలు ఇస్తున్నారని అనిపించినా,లాడ్జి గదుల్లో మద్యం సేవించడం, జూదం ఆడటం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా. అపరిచిత వ్యక్తులు గ్రూపులుగా వచ్చి బస చేసినా వెంటనే స్థానిక పోలీసు స్టేషన్ కి లేదా డయల్ 100కు సమాచారం అందించాలి. స్థానిక పోలీస్ స్టేషన్, ఎస్ హెచ్ ఓ నంబర్లను ఎల్లప్పుడూ రిసెప్షన్ వద్ద అందుబాటులో ఉంచుకోవాలి. పోలీసులు ఎవరైనా నిందితుల కోసం గాలిస్తున్నపుడు, వారికి సహకరించాలి. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి మరియు మంటను అదుపు చేసే వస్తువులను అందుబాటులో ఉంచుకోవాలి. అత్యవసర ఎగ్జిట్ ను కలిగి ఉండాలి. రిసెప్షన్ డెస్క్ క్రింద అత్యవసర అలారం ఏర్పాటుచేసుకోవాలి. ఏదైనా ప్రమాదం లేదా గొడవ జరిగినప్పుడు దాన్ని నొక్కితే వెంటనే అలారం మోగేలా లేదా దగ్గరలోని పోలీస్ స్టేషనుకు సమాచారం వెళ్ళేలా ఉండాలి. సిబ్బంది యొక్క వివరములు,వారి పూర్వాపరాలను పోలీసు వెరిఫికేషన్ చేయించుకోవడం మంచిది. లాడ్జిలో సెక్యూరిటీ గార్డులను నియమించుకుంటే,వారు గుర్తింపు పొందిన ఏదైనా సెక్యూరిటీ ఏజెన్సీకి చెందిన వారై ఉండాలి. వారి వెరిఫికేషన్ తప్పనిసరిగా చేసి ఉండాలి. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే,చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా,లాడ్జి లైసెన్సు రద్దు చేయబడుతుంది.



## మహిళలకు ప్రత్యేకంగా డ్రెస్ చేంజ్ కొరకు మున్నేరు ఒడ్డున గది ఏర్పాటు చేయడం అభినందనీయం

**ఏదులాపురం మున్సిపల్ ఛైర్పర్సన్ పొకబత్తిని అనిత**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం మున్నేరు ఒడ్డున గురుదక్షిణ ఫౌండేషన్ సమీపంలో మున్నేరు లో ఈతకు వచ్చే మహిళలకు ప్రత్యేకంగా డ్రెస్ చేంజ్ చేసుకోవడానికి ఏర్పాటుచేసిన గదిని ఏదులాపురం మున్సిపల్ ఛైర్పర్సన్ పోకబత్తిని అనిత రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం లో మున్నేరు ఒడ్డున ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఈత కొట్టడానికి, నేర్చుకోవడానికి వచ్చే మహిళల కొరకు ప్రత్యేకంగా బట్టలు మార్చుకోవడానికి గది ఏర్పాటు అభినందనీయమని మున్నేరు స్విమ్మింగ్ అసోసియేషన్ చేపట్టిన ఈ కార్యక్రమం ఎందరికో ఆదర్శప్రాయంగా నిలవనున్నదని కొనియాడారు. ప్రభుత్వం నుండి,ఏదులాపురం మున్సిపాలిటీ నుండి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు తనవంతు సహకారం అందిస్తానని అనిత మున్నేరు స్విమ్మింగ్ అసోసియేషన్ వారికి హామీనిచ్చారు. అసోసియేషన్ అధ్యక్షులు కోదాటి గిరి మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం సాయంత్రం సుమారు నాలుగు వందల మంది పురుషులు, మహిళలు ఈత కొట్టడానికి, నేర్చుకోవడానికి ఈ ప్రాంతానికి వస్తారని గురుదక్షిణ గేట్ నుండి మున్నేరు ఒడ్డు వరకు సరైన రోడ్డు సౌకర్యం కల్పించి వీధి దీపాలు ఏర్పాటు చేయించాలని మున్సిపల్ ఛైర్పర్సన్ అనిత కు విజ్ఞప్తి చేసారు. ఏ వయస్సు వారికైనా తమ అసోసియేషన్ తరపున ఉచితంగా ఈత నేర్పిస్తామని,ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. త్వరలో తమ అసోసియేషన్ తరపున మంత్రి వర్యులు పొంగులేటి, తుమ్మలను కలిసి రిటైనింగ్ వాల్ పూర్తి అయ్యే సందర్భంలో వాల్ కు ఇరువైపులా మెట్లు నిర్మించాలని,ఈ ప్రాంతాన్ని శాశ్వత స్విమ్మింగ్ హబ్ గా మార్చాలని, ఓపెన్ జిమ్,థీమ్ పార్క్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయనున్నట్లు మున్సిపల్ ఛైర్పర్సన్, కౌన్సిలర్లు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఒకటో వార్డు కౌన్సిలర్ చింతమళ్ళ రవీందర్, మూడో వార్డు కౌన్సిలర్ కొమరగిరి సత్యావతి, రెండో వార్డు, మూడో వార్డు నాయకులు ఏనుగు మహేష్,కొమరగి సుమన్, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సిరిపురపు బుజ్జి, వర్కింగ్ ప్రెసిడెంట్ కొనకంచి వీరభద్రం, బాధ్యులు బొక్కా రాంరెడ్డి, కొల్లు మాధవరావు,ఏపూరి దామోదర్, తూము శ్రీనివాస్ రావు, షేక్ జానీమియా, మాజీ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు,ఆవుల కృష్ణమోహన్, యడ్లపల్లి రమేష్, సీతారాములు, జానీ,సక్రూ నాయక్, ఏలూరి కోటేశ్వరరావు, రాగం కొండల్ రావు, కృష్ణార్జున్ రావు, దయాకర్ రెడ్డి, గణేష్,నీలిమా,ప్రియా, విజయలక్ష్మి,రచన తదితరులు పాల్గొన్నారు.



## సిఎం ఆర్ సహాయ నిధి చెక్కలను పంపిణీ చేసిన తాత మధుసూదన్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ సహాయ నిధి చెక్కులను శనివారం పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ప్రత్యేక చొరవతో మంజూరైన మొత్తం రూ 20,62,000 విలువైన చెక్కులను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఇతర ముఖ్య నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీఎం సహాయ నిధి ఖమ్మం జిల్లా ప్రజలకు కొంతమేరకైనా ప్రయోజనకరంగా ఉండాలని ఆకాంక్షతో అండగా నిలుస్తూ, సహాయ సహకారాలు అందించడంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వేదికగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఎల్లప్పుడూ ముందుంటున్నారని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సీఎం సహాయ నిధి ద్వారా లక్షలాది రూపాయల చెక్కులు నిరుపేదలకు అందించబడినట్లు తెలిపారు. ప్రతినెల సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ పండగ కోలాహలంగా జరిగేదని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంత ఖర్చు అయినా, ఎంత పెద్ద జబ్బు అయినా కేవలం రూ.40 వేలకే పరిమితం చేస్తుండటంతో అనేక మంది నిరుపేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం కనిపించలేదని అన్నారు. నిరుపేదలకు నిజమైన మేలు జరగాలంటే మళ్లీ తెలంగాణలో కేసీఆర్ నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, సీఎం సహాయ నిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఎం సహాయ నిధి చెక్కులను అందుకున్న ప్రతి లబ్ధిదారుని పేరుపేరునా ఆత్మీయంగా పలకరించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, నాయకులు ముత్యాల వెంకటప్పారావు, పొట్ల ప్రసాద్, మహమ్మద్ రఫీ, పేరం వెంకటేశ్వర్లు, బలుసు మురళీకృష్ణ, లింగనబోయిన సతీష్, లెనిన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.




Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## - కొత్త ఆధ్వర్యంలో పసుమర్తి కి ఘన సన్మానం




ఖమ్మం, నేటి శుభోదయ ::: పసుమర్తి రామ్మోహన్రావు కార్పొరేటర్ గా ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శనివారం బిఆర్ ఎస్ నాయకులు కొత్త వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో గల 36వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు కార్పొరేటర్ గా ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సన్మాన కార్యక్రమం ప్రముఖ న్యాయవాది బిఆర్ఎస్ నాయకులు కొత్త వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం పూలదండలు వేసి శాలువా కప్పి ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా కొత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పసుమర్తి రామ్మోహనరావు భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు ఖస్వీకరించాలని అదేవిధంగా వచ్చే కార్పొరేషన్ ఎలక్షన్ లో అత్యధిక మెజార్టీతో 36 డివిజన్లో గెలవాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ప్రజలతో నిత్యం సంబంధాలు ఏర్పరచుకొని ప్రజా సమస్యలు తెలుసుకుంటూ నిత్యం 36 డివిజన్ ని అంటిపెట్టుకొని ఉంటూ ప్రజా సమస్యలు తీర్చడంలో అతనికి అతనే సాటి అని నిరూపించుకున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పెద్దలు గుంటుపల్లి దివాకర్ గుప్తా, బచ్చు మురళీకృష్ణ, కురువెల్ల లక్ష్మి కాంతారావు, ఆత్మకూరి వెంకటరావు, గుర్రం గణపతి రావు, ఓరుగంటి వెంకటేష్ బాబు, కనకం భద్రయ్య చంద్ర , గంగుల చందు అడ్వకేట్, తదితరులు పాల్గొన్నారు.

## ఫైనాన్స్ ఆఫీసర్ నుంచి డిప్యూటీ సీఈఓగా శైలజా రెడ్డి ఎదుగుదల




**డిప్యూటీ సీఈఓ హోదాలో శైలజా రెడ్డి సేవలు**

**మహేశ్వరం ఎంపీడీవో శైలజ రెడ్డి కీలక బాధ్యతలు**

( నేటి శుభోదయ మహేశ్వరం మే 09:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం ఎంపీడీవో శైలజ రెడ్డికి పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయం హైదరాబాద్లో ఈజీఎంఎం (జు+వీవీ) ఈజీ ఎంఎం ఫైనాన్స్ ఆఫీసర్గా పనిచేస్తున్న శైలజా రెడ్డి డిప్యూటీ సీఈఓగా పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా సహచర అధికారులు,సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.ఆర్థిక పరిపాలనలో సమర్ధవంతమైన సేవలు అందించినందుకు గుర్తింపుగా ఈ పదోన్నతి లభించినట్లు అధికారులు పేర్కొన్నారు.కొత్త బాధ్యతల్లో కూడా సమర్థంగా పనిచేసి శాఖ అభివృద్ధికి కృషి చేస్తానని శైలజా రెడ్డి తెలిపారు

## అక్రమ క్రషర్ మిల్లును సీజ్ చేయాలి

**చింతపల్లి గ్రామ శివారులో పర్యటించిన**

**సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి**




మహబూబాబాద్/నేటి శుభోదయ : మహబూబాబాద్ జిల్లా సిరోలు మండలం చింతపల్లి గ్రామ శివారులో దశాబ్దాలుగా సాగుతున్న అక్రమ క్రషర్ మిల్లు ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని, వెంటనే దానిని సీజ్ చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానిక గ్రామాల బాధితులతో కలిసి క్రషర్ కంకర మిల్లును సందర్శించి, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. క్రషర్ నిర్వాహకులు అధికారుల నుండి కేవలం రెండు ఎకరాల వరకు మాత్రమే అనుమతి పొంది, నిబంధనలకు విరుద్ధంగా పెద్ద ఎత్తున బ్లాస్టింగ్ పనులు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో భారీ శబ్దాలతో బ్లాస్టింగ్ చేయడం వల్ల కూతవేటు దూరంలో ఉన్న చింతపల్లి, కొత్తూరు, సి. కందికొండ స్టేజీ గ్రామాల్లోని ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పగులుతున్న ఇండ్ల స్లాబ్లు:బ్లాస్టింగ్ ధాటికి గ్రామాల్లోని నివాస గృహాలు కంపించిపోతున్నాయని, ఇండ్ల స్లాబ్లు పగిలిపోతున్నాయని ఆయన పేర్కొన్నారు. దెబ్బతిన్న ఇండ్లను




పరిశీలించిన ఆయన, బాధితుల గోడును అడిగి తెలుసుకున్నారు. "దశలవారీగా ప్రజలు ఆందోళనలు చేస్తున్నా, ఫిర్యాదులు అందుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం వెనుక మర్మమేమిటి?" అని ఆయన ప్రశ్నించారు. అక్రమంగా సాగుతున్న ఈ దందాను అరికట్టాలని, ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధితులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు, సీపీఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హంక్ ఫిట్నెస్ సెంటర్ ప్రారంభించిన మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



( నేటి శుభోదయ మహేశ్వరం మే 09:)మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధి బడంగ్పేట్ డివిజన్లో నూతనంగా ఏర్పాటు చేసిన హంక్ ఫిట్నెస్ సెంటర్ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రోజువారీ వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. వ్యాయామం వల్ల శారీరకంగానే కాకుండా మానసికంగానూ ఉల్లాసంగా ఉంటామని తెలిపారు.చిన్న వయసులోనే గుండెపోటు వంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో యువత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.బడంగ్పేట్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన హంక్ ఫిట్నెస్ సెంటర్ను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.నేటి సమాజంలో ఆరోగ్యకరమైన జీవన విధానానికి వ్యాయామం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ,నిరుడు శ్రీరాములు,పగడాల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం
# మూడు నెలల్లోపే దరఖాస్తుల కొలిక్కి

**- క్లస్టర్ల వారీగా సమస్యల సేకరణ.. అక్కడికక్కడే పరిష్కారానికి ప్రాధాన్యత- మే నెలాఖరు నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు- తిరుమలాయపాలెం క్లస్టర్ ప్రజా దర్బార్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**




ఖమ్మం, తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: ప్రజా దర్బార్లో స్వీకరించే ప్రతి దరఖాస్తును మూడు నెలల కాలపరిమితిలోపు పరిష్కరించేలా పక్కా కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం తిరుమలాయపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు నిర్వహించిన సభల్లో 14,700 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్లు, భూ సమస్యలు, పింఛన్లు, ఉచిత విద్యుత్ కోరుతూ వచ్చినవేనని పేర్కొన్నారు. తక్షణమే పరిష్కరించే వీలున్న వాటిని స్పాట్లోనే పూర్తి చేస్తున్నామని, మిగిలిన వాటిని మూడు నెలల గడువులోపే పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

**- మే నెలాఖరు నుంచి రెండో విడత ఇళ్లు**

ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన మొదటి ఏడాదిలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని మంత్రి గుర్తు చేశారు. ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా లబ్ధిదారులైన మహిళల బ్యాంకు ఖాతాల్లోనే నేరుగా నిధులు జమ చేస్తూ పారదర్శకతకు పెద్దపీట వేశామన్నారు. మే నెలాఖరు నుంచి రెండో విడత ఇళ్ల మంజూరు ప్రక్రియను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు.

**- ధరణి చిక్కుముడులకు 'భూ భారతి'**

గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ తెచ్చిన తప్పుల వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని మంత్రి విమర్శించారు. ఒకే సర్వే నంబర్లోని కొంత భూమి సేకరణ జరిగితే మొత్తం నంబర్ను నిషేధిత జాబితాలో పెట్టడం వంటి అవకతవకలను సరిదిద్దడానికే 'భూ భారతి' కార్యక్రమాన్ని తీసుకొచ్చామని వివరించారు. సాదా బైనామా దరఖాస్తులను పేదలకు న్యాయం జరిగేలా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**- ధాన్యం కొనుగోళ్లపై భరోసా**

రైతులు పండించిన ప్రతి గింజను మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని మంత్రి భరోసా ఇచ్చారు. సన్న వడ్లకు క్వింటాల్కు రూ.500 బోనస్ అందిస్తున్నామని, వరితో పాటు మొక్కజొన్నను కూడా పూర్తిస్థాయిలో సేకరిస్తామని తెలిపారు. రైతును రాజును చేయడమే లక్ష్యంగా ఇప్పటికే రూ.2 లక్షల లోపు రుణమాఫీని అమలు చేశామని చెప్పారు. గతంలో రైతులపై బేడీలు వేసిన వారు నేడు కొనుగోలు కేంద్రాల వద్ద విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్, జిల్లా స్థాయి అధికారులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**రైతు ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియపై దృష్టి సారించాలి.విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలి.. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**




మహబూబాబాద్ /శుభోదయ : ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, సెన్సస్, విద్యా వారోత్సవాలపై శనివారం హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ అన్ని జిల్లాలలో వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ కు ఒక్క రోజే మిగిలి ఉండడంతో ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో పది లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, వీరంతా స్వీయ గణన చేసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 11వ తేదీ నుంచి నిర్వహించే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా సిఎస్ కోరారు. కలెక్టరేట్ మొదటి అంతస్తు వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సూచనలు ఆదేశాల మేరకు సంబంధిత అంశాలపై పకడ్బందీగా ముందుకెళ్తామన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యా వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. సెన్సెస్ పై సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లకు గూగుల్ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, వ్యవసాయ శాఖ అధికారిని సరిత, విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి, ఇంటర్మీడియట్ అధికారి మదర్, ఈ ఈ అరుణ్ కుమార్, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్, మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు, సిపిఓ శ్రీనివాసరావు,డి.ఎస్ఓ రమేష్, డి ఎం సప్లై సివిల్ సప్లై నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొప్పుల అశోక్ నియామకం

**-- ప్రజాసేవకు దక్కిన గౌరవం**



తిరుమలాయపాలెం మే 9 (నేటిశుభోదయ)తిరుమలాయపాలెం: కాంగ్రెస్ పార్టీ తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడిగా కొప్పుల అశోక్ నియమితులవడం మండల ప్రజలకు గర్వకారణమని పలువురు ప్రజాప్రతినిధులు, మేధావులు, రాజకీయ విశ్లేషకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నాయకుడిగా అశోక్కు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొంటున్నారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడిగా పనిచేసిన కాలంలో గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలులో విశేష సేవలు అందించి ప్రజల మన్ననలు పొందారని కొనియాడుతున్నారు. ప్రజా సేవలో చూపిన నిబద్ధత, పార్టీ పట్ల ఉన్న అంకితభావం కారణంగానే పార్టీ అధిష్టానం ఈ కీలక బాధ్యతను అప్పగించిందని అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా పాలేరు శాసనసభ్యులు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే నూతన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కొప్పుల అశోక్కు మండల ప్రజలు, పార్టీ నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు మరింత సేవ అందిస్తానని కొప్పుల అశోక్ ఈ సందర్భంగా తెలిపారు.

# ప్రతి దరఖాస్తు మూడు నెలల లోపు పరిష్కారం అయ్యేలా కార్యాచరణ

**: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి- ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ కార్యక్రమం- ప్రతి గ్రామంలోని ధాన్యం, మొక్కజొన్న మద్దతు ధరతో పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తాం- ధరణి సమస్యల పరిష్కారానికే భూ భారతినీ తీసుకొచ్చాం -- తిరుమలాయపాలెం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి**




తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: ప్రజా దర్బార్ కార్యక్రమంలో నమోదయ్యే ప్రతి దరఖాస్తు మూడు నెలల లోపు పరిష్కారం అయ్యేలా కార్యాచరణ సిద్ధం చేశామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.శనివారం తిరుమలాయపాలెం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే ప్రజల వద్దకు అధికారులను పంపించి ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన నేపథ్యంలో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం పేరుతో ముఖ్య శాఖల ద్వారా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు ప్రజాదర్బార్ లో వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, ప్రతి క్లస్టర్ పరిధిలో 10 నుంచి 15 గ్రామాలను చేర్చి ప్రజా సమస్యలపై దరఖాస్తులను స్వయంగాస్వీకరిస్తున్నామని తెలిపారు. అక్కడికక్కడే పరిష్కరించగల దరఖాస్తులను స్పాట్లోనే పరిష్కరిస్తూ, మరికొన్ని దరఖాస్తులను వారం రోజుల్లో, ఇంకొన్నింటిని నెల రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని చెప్పారు. ప్రతి దరఖాస్తు మూడు నెలల్లోపు పరిష్కారమయ్యేలా కార్యాచరణ సిద్ధం చేసినట్లు మంత్రి పేర్కొన్నారు.పాలేరు నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమాలలో 14,700 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో అధికంగా ఇందిరమ్మ ఇండ్లు, భూ సమస్యలు, ఫించన్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యానికి సంబంధించిన దరఖాస్తులే ఉన్నాయని తెలిపారు. గత పదేళ్ల పాలనలో పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచే ఇండ్లు ఇవ్వాలనే ఆలోచన కూడా గత ప్రభుత్వం చేయలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు, ఇండ్ల నిర్మాణ పురోగతి ఆధారంగా ప్రతి సోమవారం లబ్ధిదారుల మహిళల బ్యాంకు ఖాతాల్లో ఎటువంటి పైరవీలు లేకుండా నేరుగా నిధులు జమ అయ్యేలా పారదర్శక వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. సొంతింటి కల నెరవేరుతుందనే నమ్మకం ప్రజల్లో పెరిగిందని, అందువల్ల ఇందిరమ్మ ఇండ్ల కోసం అధిక సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయని పేర్కొన్నారు. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమం మే నెలాఖరు నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. ధరణి వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఒకే సర్వే నంబర్లో కొంత భూమిని వివిధ ప్రాజెక్టుల కోసం భూసేకరణ చేసినా, మొత్తం సర్వే నంబర్ను నిషేధిత జాబితాలో చేర్చడం వంటి అనేక సమస్యలు తలెత్తాయని అన్నారు. ఈ సమస్యల పరిష్కారానికే భూ భారతినీ తీసుకొచ్చామని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులను పేదలకు భరోసా కలిగేలా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పేద ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, పేద కుటుంబా లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, అర్హులైన నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డుల పంపిణీ, గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు వంటి కార్యక్రమాలు అమలు చేసినట్లు పేర్కొన్నారు. రైతును రాజుగా నిలబెట్టాలనే లక్ష్యంతో ప్రభుత్వం 25 లక్షల మంది రైతులకు 2 లక్షల లోపు రుణమాఫీ అమలు చేశామని తెలిపారు. గత పాలకులు వరి వేస్తే ఉరి వేసుకున్నట్లేనని రైతులను భయపెట్టారని, కానీ తమ ప్రభుత్వం రైతులు పండించిన పూర్తి ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయడంతో పాటు సన్న వడ్లకు క్వింటాల్కు అదనంగా 500 రూపాయలు బోనస్ అందిస్తున్నామని అన్నారు. రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేలు పంట సహాయం అందిస్తున్నామని, వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై రైతులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో ఉన్న వరి, మొక్కజొన్న పంటలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా కల్పించారు. గతంలో పంట కొనుగోళ్లు చేయని ప్రతిపక్ష నాయకులు నేడు కొనుగోలు కేంద్రాలకు వెళ్లి ప్రసంగాలు చేయడం విడ్డూరంగా ఉందని మంత్రి ఎద్దేవా చేశారు. ఖమ్మం జిల్లాలో రైతులకు బేడీలు వేసింది గత ప్రభుత్వమనే విషయాన్ని ప్రజలు మర్చిపోలేదని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అధికారులను ప్రజల మధ్యకు తీసుకువచ్చి సమస్యలను నేరుగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి సమస్యల పరిష్కారంపై నివేదికలు కూడా సమర్పిస్తున్నామని చెప్పారు.లబ్ధిదారులు సుకన్య, ప్రియాంక లు మాట్లాడుతూ తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లుల చెల్లింపులు పూర్తవుతున్నాయని, ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు కాలేదని, కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత తమ మల్లిక మహిళా సంఘానికి 63 వేల వడ్డీ సొమ్ము జమ చేసినట్లు తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు ఎంతో ఉపయోగపడుతున్నా యనీ ప్రియాంక తెలిపారు.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, ఇవిధ గ్రామల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు....

## భూలక్ష్మి, మహాలక్ష్మి, సహిత బొడ్రాయి స్థిర ప్రతిష్ఠలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు



మంథని, మే-09,నేటి శుభోదయ: మంథని మండలంలోని సూరయ్యపల్లి గ్రామంలో నిర్వహించిన భూలక్ష్మి, మహాలక్ష్మి ,సహిత బొడ్రాయి స్థిర ప్రతిష్ట మరియు పోచమ్మ కొలుపు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు. గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు, యువకులు,మహిళా సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లా లో గుట్కాపై చీత ఫోర్స్ మెరుపు దాడి

**అందజా 30 లక్షల విలువ చేసే గుట్కా ప్యాకెట్లు స్వాధీనం : పోలీస్ కమీషనర్ వెల్లడి**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 09 నేటి శుభోదయ :శనివారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు సి.సి.ఎస్ ఏసీపీ ఇంచార్జ్ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో చీత ఫోర్స్ భోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆచన్‌పల్లి గ్రామంలో మెరుపు దాడులు నిర్వహించారు.ఈ సందర్భంగా హెచ్ కే జి ఎన్ డంప్ షాప్,మటన్ షాప్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన భారీ మొత్తంలో గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన గుట్కా సరుకుల అంచనా విలువ సుమారు రూ.30 లక్షలు ఉన్నట్లు అధికారులు తెలిపారు.ప్రజల ఆరోగ్యానికి హానికరమైన గుట్కా,నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలు,నిల్వలు,రవాణాపై పోలీస్ శాఖ కఠిన చర్యలు కొనసాగిస్తుందని అధికారులు హెచ్చరించారు.స్వాధీనం చేసుకున్న గుట్కా సరుకును తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం బోధన్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కి అప్పగించినట్లు తెలిపారు.

## గోపా నాయక్ జ్ఞాపకార్థంగా కుటుంబానికి ఆర్థిక సాయం

**. కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ డాక్టర్స్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వీరన్న నాయక్**



మహబూబాబాద్ /శుభోదయ : మహబూబాబాద్ జిల్లా కురవి మండలం మోదుగుల గూడెం గ్రామానికి చెందిన కందిపటి ఉప్పలమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డాక్టర్స్ వింగ్ నాయకుడు డాక్టర్ వీరన్న నాయక్ రూ.2,000 ఆర్థిక సాయం అందించారు. డాక్టర్ వీరన్న నాయక్ వ్యక్తిగతంగా హాజరు కాలేకపోయినా, మోదుగుల గూడెం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ చింతమల్ల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు వెళ్లి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చింతమల్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, డాక్టర్ వీరన్న నాయక్ తమ తండ్రి గోపా నాయక్ జ్ఞాపకార్థంగా మోదుగుల గూడెం ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో ఇప్పటివరకు దాదాపు 10 కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షిస్తూ డాక్టర్ వీరన్న నాయక్‌కు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీలమని చెప్పుకుంటే సరిపోదు..

**షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్**

**బీసీలకు సామాజిక న్యాయం దక్కకే వరకు నిలబడాలి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 09 :ప్రధాని నరేంద్ర మోడీ బీసీ ప్రధానమంత్రిగా చెప్పుకుంటున్నప్పటికీ, ఓబీసీలను జనాభా గణనలో ఎందుకు విస్మరిస్తున్నారని రాష్ట్ర ప్రధాన చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రశ్నించారు. బీసీలకు 60 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ శనివారం కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు నివాసంలో చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రత్యేకంగా హాజరయ్యారు. స్థానిక బిసి నేతలు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మరో నాయకుడు రాయికల్ శ్రీనివాస్ తైతర నేతలతో కలిసి హనుమంతరావు దీక్షకు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరగబోయే జనాభా గణనలో బీసీలను చేర్చాలనే డిమాండ్‌తో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.హనుమంతరావు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం విశేషం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఓబీసీలను జనగణనలో చేర్చకపోతే ఈ దీక్ష చేపడతానని హనుమంతరావు ఎంతో కృత నిశ్చయంతో స్పష్టం చేశారని అన్నారు.. దేశవ్యాప్తంగా జరగబోయే జనాభా గణనలో బీసీ (ఇతర వెనుకబడిన తరగతులు)లను మొదటి దశ నుంచే లెక్కించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌కు మద్దతుగా, కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జనగణనలో ఓబీసీలను చేర్చకపోతే తన దీక్ష విరివింప చేసేది లేదని ప్రకటించారని తెలిపారు. ఈ సందర్భంగా, కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ తీసుకున్న కులగణన అంశాన్ని దేశవ్యాప్తంగా ఒక పెద్ద సామాజిక సంస్కరణగా ఆయన అభివర్ణించారు. ఇది సామాజిక న్యాయానికి దారితీస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రూ.150 కోట్ల బడ్జెట్‌తో కులగణన నిర్వహించి, లెక్కలను వెల్లడించడం ఒక చారిత్రాత్మక నిర్ణయమని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య బీసీల హక్కుల సాధనలో ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన ప్రశంసించారు.గతంలో రాజ్యసభ సభ్యుడిగా వి హనుమంతరావు ఉన్నప్పుడు ఢిల్లీలో 80 మంది ఎంపీల మద్దతు కూడగట్టి, సోనియా గాంధీని ఒప్పించి ఐఐటి, ఐఐఎం వంటి ఉన్నత విద్యాసంస్థల్లో బీసీలకు 27% రిజర్వేషన్లు సాధించడంలో కీలక పాత్ర పోషించినట్లు ఆయన తెలిపారు. అప్పటి తన కృషిని గుర్తు చేసుకుంటూ, బీసీల హక్కుల కోసం తాను ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటానని తెలిపారు..

# మా సైన్యాన్ని లాక్కున్నారు.. మళ్లీ తయారు చేస్తాం

**2029 లో అధికారమే లక్ష్యంగా పనిచేస్తాం.. ఎన్టీఆర్ ఆదర్శాలు.. చంద్రబాబు పథకాలు విస్తృతంగా ప్రచారం.. అన్ని వర్గాలకు న్యాయం చేసిన ఘనత టిడిపిది మాత్రమే..తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు.. ఉమ్మడి పాలమూరు జిల్లా టిడిపి పార్లమెంటరీ సమావేశం**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 09 :తెలుగు రాష్ట్రాలలో తెలుగుదేశం పార్టీ ఓ తిరుగులేని శక్తి.. కానీ ప్రజల మద్దతుతో గెలిచిన మా నాయకులను, వారి వెన్నంటే ఉండే కార్యకర్తలను బీఆర్ఎస్ నాయకులు లాగేసుకున్నారు.. ఇప్పుడు మళ్లీ సైన్యాన్ని తయారు చేస్తాం.. 2029 ఎన్నికల కల్లా అధికారంలోకి వచ్చేలా పార్టీని విస్తృతం చేస్తాం.. అని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా పార్లమెంటరీ సమావేశాన్ని షాద్ నగర్ పట్టణంలోని వీ కన్వెన్షన్ లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడుతూ జిల్లాల విభజన తర్వాత 7 నియోజకవర్గాల ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశామని, ముఖ్య నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలు సేకరించామని వెల్లడించారు. 1982లో పార్టీని స్థాపించాక విపరీతమైన రాజకీయ ప్రభావం వల్ల వెట్టి చాకిరీ వ్యవస్థ ఉండేదని, తెలుగులో మాట్లాడే స్వతంత్రం కూడా ఉండేది కాదని గుర్తు చేశారు. అలాంటి తరుణంలో తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఎన్టీ రామారావు తెలుగులోనే మాట్లాడే అవకాశాన్ని కల్పించారని గుర్తు చేశారు. పటేల్, పట్వారి వ్యవస్థలను రద్దుచేసి తాలూకాలను తొలగించి మండల వ్యవస్థను తీసుకువచ్చి నిజమైన స్వాతంత్ర్యాన్ని తెచ్చారని వెల్లడించారు. మండల వ్యవస్థ వచ్చాకే గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు నడిచాయని పేర్కొన్నారు. మహిళలకు ఆస్తి హక్కు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాజకీయ అవకాశాలు, వెనకబడిన వర్గాలు, నిరుపేదలకు ఎంపీ, ఎమ్మెల్యేలు, రాజ్యసభ లాంటి అవకాశాలు కల్పించి ముందుకు నడిపారని వెల్లడించారు. వివిధ రంగాలలో ఉన్న వారికి రాజకీయాలను పరిచయం చేసిన ఘనత ఎన్టీ రామారావు కు దక్కుతుందని అన్నారు.

### ఎన్టీఆర్ ఆశయాల వైపు బాబు..

ఎన్టీ రామారావు ఆశయాలను కొనసాగిస్తూ తర్వాత కాలంలో చంద్రబాబు నాయుడు పూర్తిస్థాయిలో తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. జన్మభూమి ద్వారా అధికారులను ప్రజల వద్దకే రప్పించడం, మహిళా పొదుపు సంఘాల ఏర్పాటు, వాటర్ షెడ్ల ద్వారా చెరువుల సంరక్షణ, చదువుల పండుగ ద్వారా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించడం, అందరికీ విద్యా అందేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక 53 సార్లు మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటించారని పేర్కొన్నారు. ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు ఉల్ఫెన్ సన్, మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ లాంటి వాళ్లను ఇక్కడికి తీసుకు వచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. కార్యకర్తల కోసం సంక్షేమ నిధి, బీమా వంటివి ఏర్పాటు చేసిన మొట్టమొదటి పార్టీ తెలుగుదేశం అని అన్నారు.

### రాజకీయంగా ఎదుగుతాం..

తెలంగాణలో తిరుగులేని శక్తిగా ఉన్న తెలుగుదేశం పార్టీకి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ద్రోహం చేసిందని మాజీ ఎమ్మెల్యే బకతకని నర్సింహులు అన్నారు. తమ పార్టీ గుర్తుపై గెలిచిన వారిని వారి పార్టీలోకి లాక్కొని తెలుగుదేశం పార్టీని నిర్వీర్యం చేసే పరిస్థితి కల్పించారన్నారు. అయితే తెలుగుదేశం పార్టీకి నేటికీ నమ్మకమైన నాయకులు, కార్యకర్తలు, అభిమానించే ప్రజల అండ ఉందని స్పష్టం చేశారు. అందుకే మండల కమిటీలు, జిల్లా కమిటీలు, పార్లమెంటు, నియోజకవర్గ కమిటీలు నిర్వహించి తిరిగి సైన్యాన్ని కూడగట్టుకుంటామని వెల్లడించారు. మూడేళ్ల అనంతరం రానున్న ఎన్నికలకు పూర్తిస్థాయిలో సంసిద్ధమవుతామని స్పష్టం చేశారు. 2029లో అధికారంలోకి వచ్చేలా పనిచేస్తామని స్పష్టం చేశారు. యువతకు అవకాశాలు ఇచ్చి వారి సూచనలు సలహాలతో, అదేవిధంగా సీనియర్ నాయకుల ఆలోచనలతో ముందుకు వెళదామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పొలిట్ బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ, మాజీ పార్టీ ఉపాధ్యక్షులు సామ భూపాల్ రెడ్డి, మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి నెల్లూరు దుర్గాప్రసాద్, పార్లమెంటరీ పరిధిలోని అదేవిధంగా ఏడు నియోజకవర్గాల నుండి పార్టీ ఇన్చార్జిలు ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు..

## అంగరంగ వైభవంగా హనుమాన్ మందిరంలో ఏడ వ వార్షికోత్సవం



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:సదాశివపేట మండలంలోని ఆరూరు గ్రామంలో హనుమాన్ మందిరం 7వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఉదయాన్నే ఆంజనేయ స్వామికి అభిషేకం నిర్వహించి, చంద్రం దిద్ది స్వామి వారిని అలంకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆరూర్ సర్పంచ్ నాయి కోటి లావణ్య మధు దంపతులు ఆలయంలో యజ్ఞం



నిర్వహించారు. గ్రామంలోని ప్రజలందరూ, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదం పొందారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది.

## నూతన దంపతులకు ఆశీస్సులు అందించిన మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్



బోనకల్, మే 09 :: బోనకల్ మండల కేంద్రంలో లావూరి సుక్యా నాయక్, సైదమ్మ దంపతుల కుమారుడు , ప్రముఖ మిల్లర్ వ్యాపారి బాదావత్ హుస్సేన్ మేనల్లుడు రాజేంద్ర వివాహ రిసెప్షన్ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకకు ఖమ్మం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల కమల్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన దంపతులు ఆనందంగా, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, రాజకీయ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సందడి చేశారు. నూతన దంపతులను ఆశీర్వదించిన వారిలో బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండ, సీపీఎం నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు, ఉప్పర శ్రీను, గద్దె రామారావు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు తేళ్లూరి రమేష్, జరపల శివకృష్ణ, 9వ వార్డు సభ్యురాలు జరపల లావణ్య, భూక్య శ్రీను, మూడవత్ శివసాయి , మరిదు శేషు, బాధావతు గంగు, గుగులోతు శ్రీను, షేక్ నాగుల్ మీరా, మీరా సాహెబ్, మారుతి నరసింహారావు, గోపీనాథ్, చిట్టూరి శ్రీనివాస ప్రసాద్, టైగర్ తదితరులు పాల్గొన్నారు.వివాహ రిసెప్షన్ వేడుక ఆనందోత్సాహాల మధ్య కుటుంబ సభ్యుల సమక్షంలో ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది.

# 'ఫోన్ కొడితే సిలిండర్' సరే కానీ మరి పైప్ లైన్ సంగతేంటి..

**షాద్ నగర్ లో గ్యాస్ పైప్ లైన్ వల్ల ఎవరికి ప్రయోజనం .. భవిష్యత్తులో నిర్మాణ కార్యకలాపాలు జరుగుతున్న నేపథ్యంలో పైప్ లైన్ సురక్షితమేనా.. పైప్లైన్ గ్యాస్ ప్రాజెక్ట్ ప్రారంభానికి ముందు ప్రజల అభిప్రాయాలు అవసరం లేదా..**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 09 'ఫోన్ కొడితే సిలిండర్'వస్తున్న తరుణంలో ప్రైవేట్ కంపెనీలు కొన్ని గ్యాస్ పైప్ ద్వారా కనెక్షన్లు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారు. ఈ కొత్త మార్పుపై షాద్ నగర్ ప్రజల్లోనూ అనాసక్తే కనిపిస్తోంది.. ఇటీవల షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలో ప్రైవేట్ గ్యాస్ పైప్ లైన్ ఏజెన్సీ నిర్వాహకులు తెగ హడావిడి చేసేస్తున్నారు.అయితే స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ఈ గ్యాస్ పైప్ లైన్ కనెక్షన్ పట్ల ప్రజల్లో ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి బాధ్యత వహించే అధికారులు కానీ ఇతర హోదాలో ఉన్నవారు ఎవరు ఇప్పటివరకు ప్రజల ముందుకు రాలేదు. హైదరాబాద్ నగరానికి అతి చేరువలో ఉన్న షాద్ నగర్ పట్టణంలో గ్యాస్ పైప్ లైన్ కనెక్షన్లు ఇవ్వడానికి ఓ కంపెనీ సిద్ధం అవుతుంది. అయితే ఈ కంపెనీ ఏర్పాటు పట్ల కానీ ఇతర విషయాలలో కానీ ఇప్పటివరకు ప్రజల అనుమతి కోరలేదు. నేరుగా అధికారులను ప్రజాప్రతినిధులను పట్టుకొని మార్కెట్లో ప్రజలకు ప్రైవేటు పైప్ లైన్ గ్యాస్ ను త్వరలోనే అంటగట్టేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని మేధావులు విశ్లేషిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో గత కొంతకాలంగా పి.ఎన్.జి గ్యాస్ కనెక్షన్లు ఇచ్చేందుకు నూతన ప్రణాళికను చేపడుతున్నట్లు మీడియాలో అరకొర ప్రకటనలు గుప్పిస్తున్నారు. అయితే దీని పట్ల పట్టణంలో ప్రజల్లో అయోమయం నెలకొంటుంది. ఇప్పటికే ఎల్ పి జి గ్యాస్ కనెక్షన్లు ఉన్నవారు పి.ఎన్.జి గ్యాస్ కనెక్షన్లు వస్తే వీటిని తీసుకుంటే ఆ తర్వాత పరిస్థితులు ఎలా ఉంటాయన్న దానిపై ఎలాంటి



సమాధానాలు లేవు. ముఖ్యంగా పైప్ లైన్ నివాస ప్రాంతాల మధ్య లేదా సమీపంలో ఏర్పాటు చేయడానికి అనుసరించాల్సిన సురక్షిత నిబంధనల గురించి కూడా ప్రజలకు ముందే తెలపాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆయా ప్రాంతాల్లో పైప్ లైన్ ఏర్పాటు నిబంధనలకు అనుగుణంగా ఉందా సంబంధిత ఆధారాలు ఎలా సమర్పించారు అన్న విషయాలు కూడా ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. షాద్ నగర్ పట్టణంలో భవిష్యత్తులో నిర్మాణ కార్యకలాపాలు పెద్ద ఎత్తున జరిగే అవకాశాలు ఉన్నాయి ఈ సందర్భంగా పైప్ లైన్ సురక్షితంగా ఉండేలా ఎలాంటి చర్యలు తీసుకుంటారు తెలియాల్సిన అవసరం ఉంటుంది. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో గ్యాస్ కనెక్షన్ పరిస్థితి ఎలా ఉంటుంది..? గ్యాస్ లిమిట్ అయిపోతే అప్పటికప్పుడు గ్యాస్ ఎలా లభిస్తుంది? ఒకవేళ సాంకేతిక కారణాలతో గ్యాస్ నిలిచిపోతే వినియోగదారుల పరిస్థితి ఏమిటి అన్న అనుమానాలు కూడా లేకపోలేదు. పైప్ లైన్ నిర్వహణ రెగ్యులర్ తనిఖీలు తదితర అంశాలలో కూడా అనేక అంశాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంటుంది. ఒక కొత్త ప్రాజెక్టు చేపట్టినప్పుడు దాని గురించి ప్రజలకు పూర్తిగా వివరించాల్సిన అవసరం ఉంటుంది. ప్రజా ప్రతినిధులను ఆయా కంపెనీలు పట్టుకొని వారికి మాత్రమే వివరించి వారి ద్వారా ప్రాజెక్టు ప్రారంభానికి కసరతులు కొందరు చేస్తుంటారు. అయితే ఈ ప్రాజెక్టు ప్రవర్భానికి ముందు ప్రజల అభిప్రాయాలు సేకరించబడ్డాయా లేదా అన్న విషయాలు కూడా తెలియాల్సి ఉంది. ఒకవేళ సేకరిస్తే అందులో వారి అభిప్రాయాలు అనుకూలంగా ఉన్నాయ భిన్నంగా ఉన్నాయా అన్న విషయాలు తెలియాలి. పైపులైన్ వల్ల జరిగే ప్రమాదాలు వల్ల ప్రజలు సురక్షితంగానే ఉంటారా ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఎలా ఎదుర్కొంటారు అన్న విషయాలు కూడా తీయాల్సి ఉంది. గత ఎన్నికలకు ముందు కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కూడా పట్టణంలో గ్యాస్ పైప్ లైన్ నిర్మాణం చేపడతామని హడావుడి చేసిన అనంతరం పనులు నిలిచిపోయాయి. మళ్లీ మూడేళ్ల తర్వాత ఈ కథ మళ్ళీ తెరపైకి వచ్చింది. ఇప్పుడిప్పుడే షాద్ నగర్ పటను అభివృద్ధి చెందుతుంది. ఇప్పుడిప్పుడే నిర్మాణాలు జరుగుతున్నాయి. దీనివల్ల భవిష్యత్తులో నిర్మాణాలకు ఆటగా జరిగే అవకాశాలు కూడా ఉన్నాయని పలువురు అంటున్నారు.

### గ్యాస్ సిలిండర్ల కొత్త నిబంధన..

ముఖ్యంగా పి.ఎన్.జి కలెక్షన్లు ఉన్న వారిపై ప్రభుత్వం కొత్త విధానం తీవ్ర ప్రభావం చూపుతోందని కొన్ని ప్రాంతాల్లో వినియోగదారులు అంటున్నారు. ఒకే ఇంటికి ఒకే గ్యాస్ కనెక్షన్ అనే ఈ పాలసీ ప్రకారం రెండు కనెక్షన్లు ఒకే...




# దేశ ప్రధాని నరేంద్రమోడీకి విజ్ఞప్తి చేసినా ఎం పి వద్ధిరాజు రవిచంద్ర

ఖమ్మం, నేటి శుభోదయ ::: పాలమూరు-రంగారెడ్డి సాగునీటి పథకానికి జాతీయ హోదా కల్పించడంతో పాటు తెలంగాణ ప్రజల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రధానమంత్రి నరేంద్రమోడీకి విజ్ఞప్తి చేశారు.ప్రధాని ఆదివారం హైదరాబాద్ విచ్చేస్తున్న సందర్భంగా ఎంపీ రవిచంద్ర శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు పాలమూరు-రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తూ నిధులు విడుదల చేయాల్సిందిగా,బయ్యారం ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు ఆమోదం తెల్పాల్సిందిగా, ఖాజీపేటలో రైల్వే మానిఫ్యాక్చరింగ్ యూనిట్ కాకుండా కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటునకు పచ్చజెండా ఊపాల్సిందిగా ఎంపీ రవిచంద్ర ప్రధానమంత్రి మోడీని కోరారు.అదేవిధంగా తెలంగాణలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎం)నెలకొల్పాలని, గిరిజన యూనివర్సిటీకి మరిన్ని నిధులు విడుదల చేయాలని,మామునూరు, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణపు పనులను మరింత వేగవంతం చేయాలని ఎంపీ రవిచంద్ర విజ్ఞప్తి చేశారు.దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయాన్ని సందర్శించే లక్షలాది మంది భక్తుల సౌకర్యార్థం కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం నిర్మించాలని ఆయన కోరారు. భద్రాచలం రోడ్ (కొత్తగూడెం)రైల్వేస్టేషన్ ఏర్పాటై 2032 నాటికి 100 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా డివిజన్ ఏర్పర్చాల్సిందిగా ప్రధాని నరేంద్రమోడీకి ఎంపీ వద్దిరాజు విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో 33 జిల్లాలు ఉండగా జవహర్ నవోదయ పాఠశాలలు కేవలం 16 మాత్రమే ఉన్నాయని,జిల్లాకొకటి చొప్పున



మరో 17,రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2 సైనిక్ స్కూల్స్ మంజూరు చేయాల్సిందిగా ఆయన కోరారు.ప్రజల కోరిక మేరకు భద్రాచలం పట్టణాన్ని ఆనుకుని ఉన్న 5 గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాల్సిన అవసరాన్ని తన ప్రకటన ద్వారా ఎంపీ రవిచంద్ర ప్రధాని మోడీ దృష్టికి తెచ్చారు.అలాగే,జనగణన సందర్భంగా కులగణన చేపట్టాలని,చట్టసభల్లో ఓబీసీలకు రిజర్వేషన్స్ కల్పిస్తూ మహిళా రిజర్వేషన్లతో పాటుగా అమలు చేయాల్సిందిగా ప్రధానమంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు.ఓబీసీల సంక్షేమం, అభ్యున్నతికి కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు.


# 11 వ తేదీ నుండి విద్యా వారోత్సవాలు

## : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుండి నిర్వహించేచే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి జనగణన, రైతు నమోదు, ధాన్యం కొనుగొలు, విద్యా వారోత్సవాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సి ఎస్ సమీక్షించగా, పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం తహసిల్దార్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్లతో సి ఎస్ మాట్లాడుతూ విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టే వారోత్సవాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను, రోజు వారీ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్లకు విద్యాశాఖ ఉన్నతాధికారులు వివరించారు. అంతకుముందు వ్యవసాయ శాఖ అధ్వర్యంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ కి సంబంధించిన పురోగతి, పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లు, జనాభా స్వీయ గణన కు సంబంధించిన అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సి ఎస్ జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో డిఎస్డీవో సునీల్ రెడ్డి, సీపివో శ్రీనివాస్, డిఈవో చైతన్యజైనీ, వ్యవసాయ, విద్యాశాఖ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యవర్గం రద్దు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 09 నేటి శుభోదయ**




తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కు సంబందించిన కార్యవర్గం రద్దు చేయడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో చెప్పారని నగర కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ తెలిపారు. ముందుగా జిల్లా అధ్యక్షుల ఎంపిక ఉంటుందని, ఇందుకుగాను జిల్లాల వారీగా పరిశీలకులను నియమించడం జరిగిందని అందులో భాగంగా నిజామాబాద్ పరిశీలకులుగా చుక్కా శ్రీనివాస్ ని నియమించడం జరిగిందని బొబ్బిలి రామకృష్ణ తెలిపారు. ఆశావాహులైన దళిత నాయకులు తమ బయోడేటాను దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. త్వరలో జిల్లా కమిటీలు ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని, పార్టీకి కష్టపడి పనిచేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలిపారు.

# రోహిత జ్ఞాపకార్థం గ్రంథాలయానికి బుక్స్ అందజేత

## . సివిల్ సర్వీసెస్ మెటీరియల్ అందజేసిన తల్లి సునంద



మంథని, మే-09, నేటి శుభోదయ: చదువులో ఎంతో ముందుండే యువతి అనుకోని ప్రమాదంలో మృతి చెందిన సంఘటనతో ఆ కుటుంబం పూర్తిగా కృంగిపోయింది. ఎంతో ఉన్నతమైన స్థానానికి ఎదగాల్సిన కన్న కూతురు మరణ వార్త తెలిసిన వెంటనే ఆ తల్లి ఆవేదనకు అంతే లేకుండా పోతుంది . వివరాల్లోకి వెళితే మంథని ఆర్డీవో ఆఫీస్ లో డిప్యూటీ తాసిల్దార్ హోదాలో విధులు నిర్వహిస్తున్న మారుపాక సునందకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. వారిలో పెద్ద కుమార్తె సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తుండగా రెండవ కుమార్తె రోహిత సైతం సాఫ్ట్వేర్ కంపెనీలో మంచి ఉద్యోగంలో స్థిరపడింది. డ్యూటీ కి స్కూటీ పై బయలుదేరుతున్న రోహిత బస్సు కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఎప్పటికైనా సివిల్స్ లో మంచి ర్యాంకు సంపాదించాలని ఉద్దేశంతో సివిల్స్ స్టడీ మెటీరియల్ తెచ్చుకుని ఇంట్లోనే ప్రిపేర్ అవుతుండేది. అనుకోకుండా దుర్మార్గం పాలైన రోహిత స్టడీ మెటీరియల్ మొత్తాన్ని మంథని గ్రంథాలయంలో విద్యార్థినీ, విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండాలని ఆమె తల్లి సునంద, అక్క హర్షితలు లైబ్రేరియన్ మౌళికి అందజేశారు. ఈ సందర్భంగా సునంద మాట్లాడుతూ మంచి భవిష్యత్తు ఉన్న తన కూతురు మరణం తమను ఎప్పుడు బాధిస్తుందని, సివిల్స్ లో మంచి ర్యాంకు సంపాదించాలనే ఉద్దేశంతో సివిల్స్ స్టడీ మెటీరియల్ ద్వారా ప్రిపేర్ అవుతుండేదని తన కూతురు లక్ష్యాన్ని సాధించడంలో విద్యార్థినీ, విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ బుక్స్ ను గ్రంథాలయంలో అందజేసినట్లు తెలిపారు. అలాగే తన కూతురు కోరిక మేరకు రెండు కళ్ళను కూడా దానం చేసినట్లు ఆమె వివరించారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై అవగాహన సదస్సు

**తెలంగాణ ప్రైవేట్ ఎంప్లాయిస్**

**స్కిల్,స్కిల్డ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆదిరాల రవికుమార్.**




రాజేంద్ర నగర్,మే09(నేటి శుభోదయ):తెలంగాణ ప్రైవేట్ ఎంప్లాయిస్ స్కిల్ అండ్ అండ్ స్కిల్డ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆదిరాల రవికుమార్ సమక్షంలో ప్రోగ్రాం చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమైన విషయాలు చర్చించుకోవడం జరిగిందన్నారు. లేబర్ కార్డులు,గవర్నమెంట్ నుంచి వచ్చే పథకాలు లేబర్ కు అందే విధంగా మా అసోసియేషన్ తోడుంటుందన్నారు. మీరు ఎవరైనా సరే లేబర్ కార్డు చేయించుకోవాలనుకుంటే మా అసోసియేషన్ను సంప్రదించగలరు అని సూచించారు. పూర్తి వివరాలకు..మా అడ్రస్ చింతల్ మెట్ ఎక్స్ రోడ్ లో ఆఫీస్ ఉన్నది కాబట్టి మీరు ఇక్కడ సంప్రదించగలరు. అదేవిధంగా మేస్త్రీలు భవన నిర్మాణ కార్మికులకు రేట్లు పెంచుకోవాలని ఉద్దేశం,స్లాబ్ ఏరియా ఫర్ ఎస్ ఎఫ్ టి 350 రూపాయలు నిర్ణయించడం జరిగింది. అదేవిధంగా 100 గజాలు లోపు ఉన్న ఏరియా 400 అని నిర్ణయించడం జరిగింది. ఇంటి యజమాని సేఫ్టీ విషయంలో నిర్లక్ష్యంగా వివరిస్తున్నారు. లేబర్ కు అన్ని విధాల సహకరించాలని ఇంటి యజమానిని కోరుతున్నాం అని తెలిపారు. కొంతమంది వ్యక్తులు బిల్డర్స్ మేస్త్రి కాంట్రాక్ట్ వాళ్లను సతాయిస్తున్నారు. పని అయిపోయినాక ఒక మాట పనికి ముందు ఒక మాట చెప్పడం జరుగుతుందన్నారు. వీటి విషయాల మీద చర్చించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాలాద్రి,హరిబాబు,నరసింహ,సుధాకర్,మాలకొండయ్య,నరసింహ,సుధాకర్,సుబ్బారావు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంచం పై వచ్చి మంత్రికి దరఖాస్తు




తిరుమలాయపాలెం మే 9నేటి శుభోదయ: తిరుమలాయపాలెం మండలం ప్రజా దర్బార్ కార్యక్రమంలో తెట్టెలపాడు గ్రామానికి చెందిన కట్ట వీరయ్య అనే వృద్ధుడు ఎన్నో సంవత్సరాలుగా వాతము వ్యాధితో బాధపడుతున్నాడు పింఛన్ కోసం పలుమార్లు దరఖాస్తు చేసుకున్నా గానీ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజాదర్బార్ కార్యక్రమంలో స్వయంగా మంత్రి ని కలసి పింఛన్ కోసం గత కొంతకాలంగా ఎదురుచూస్తూ చివరకు గ్రామస్తుల సహాయంతో మంచంపై ప్రజా దర్బార్‌కు చేరుకున్న ఘటన హృదయ విదారకంగా మారింది. “మంత్రిగారు మమ్మల్ని రక్షించండి... మాకు మీరే దిక్కు” అంటూ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వేడుకోవడంతో అక్కడి వాతావరణం భావోద్వేగానికి గురైందివృద్ధుడి పరిస్థితిని స్వయంగా పరిశీలించిన మంత్రి వెంటనే అధికారులను ఆదేశించి పింఛన్ మంజూరు ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. అధికారుల నిర్లక్ష్యంతో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్య ప్రజా దర్బార్ వేదికగా పరిష్కారం దిశగా అడుగులు వేయడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు బిల్లగిరి ధనుంజయ్ సర్పంచి చిర్ర నర్సమ్మ ఉపసర్పంచ్ పంతంగి లక్ష్మీనారాయణ వార్డు సభ్యులు దొరికొండ వెంకటనారాయణ అంగడి నరేష్ పగిడిపల్లి బాబు పగిడిపల్లి సుమతి వంగూరి మధుబాబు వంగూరి రేణుక తదితరులు పాల్గొన్నారు



# రోహిణి కార్తె ప్రారంభం ఎప్పుడు

## ఈ రోజులు చాలా ప్రమాదకరం.. తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే




వైరా నేటి శుభోదయ:తెలంగాణలోఎండలు మండిపోతున్నాయి. మేనెల రెండో వారంలోనే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండటంతో జనం విలవిలలాడుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు పలు ప్రాంతాల్లో 45 నుంచి 46 డిగ్రీల మార్కును తాకడం భయాందోళన కలిగిస్తోంది. ఇప్పుడే ఇలాఉంటే రోళ్లు బద్దలయ్యే రోహిణి కార్తె పేరు వింటేనేజనాలుబెంబేలెత్తుతున్నారు. ఈ ఏడాది (2026) రోహిణి కార్తెఎప్పుడుప్రారంభమవుతుంది.. ఎప్పుడు ముగుస్తుంది .. ఆ సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. రోహిణి కార్తెలో ఎండలకు రోళ్లు పగిలిపోతాయ్ అని తీవ్రత ఎలా ఉంటుందో చెబుతారు. ఈ సమయంలో వేడిగాలులు, తీవ్రమైన ఎండలు, ఉక్కపోత, అగ్నిప్రమాదాలు భయపెడతాయ్. ఈ సమయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. రోహిణి కార్తె వచ్చిందంటే . అంటే వామ్మో రోహిణి కార్తెలో ఎండలకు రోళ్లు, రోకళ్లు పగిలే ఎండలు ఉంటాయి అనే నానుడి మనలో మెదలాడుతూ ఉంటుంది. ఈ ఏడాది ( 2026) మే 25 నుంచి జూన్ 2 వరకు ఉంటుంది. రోహిణి కార్తె ఫలితంగా ఈ పక్షం రోజులు అధిక వేడి గాలులు , ఎండ తీవ్రతలు , అగ్ని ప్రమాదాలు , ఉక్కపోతలు ఉంటాయి. జ్యేష్ఠ మాసం శుక్ల పక్షంలో, సూర్యుడు రోహిణి నక్షత్రంలోకి ) ప్రవేశించినప్పుడు, ఆ క్షణం నుంటి తదుపరి పది నక్షత్రాల వరకు తీవ్రమైన వేడి గాలులు వీస్తాయి. మామూలుగా ఉండే ఎండల వేడినే తట్టుకోలేమంటే ఎండాకాలంలో చివరి కార్తె అయిన రోహిణిలో ఎండలుదద్దరిల్లుతాయి. ఉదయం 9 గంటల నుంచే ఎండ తీవ్రత మొదలై, మధ్యాహ్నం అయ్యేసరికి నిప్పుల కొలిమిని తలపిస్తోంది. వేడి గాలుల (వడగాల్పుల) ప్రభావంతో ప్రజలు మధ్యాహ్నం వేళ బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ప్రధాన రహదారులన్నీ జనసంచారం లేక కర్ఫ్యూను తలపిస్తున్నాయి. ఉక్కపోత.. ఎండ తీవ్రతతో పలు ప్రాంతాల్లో మరిన్ని ప్రాంతాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు మధ్యాహ్నం వేళ బయటకు రావొద్దని వైద్యులు సూచిస్తున్నారు. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండేలా ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని కోరుతున్నారు.

### బిరోహిణి కార్తెలో చేయాల్సిన పనులు ఇవే..

ఎండ తీవ్రతకు శరీరం అలసిపోతుంది. కావునా ఆరోగ్య రీత్య తగు శ్రద్దలు తీసుకోవాలి. ఎక్కువగా మట్టికుండ నీళ్ళు త్రాగడం , మజ్జిగ , పండ్ల రసాలు , కొబ్బరినీళ్ళు , నిమ్మరసం , రాగి జావ , ఫలుదా లాంటివి ఎక్కువగా త్రాగడం వలన ఆరోగ్యానికి అనుకూలంగా ఉంటుంది... కొంత ఉపశమనం లభిస్తుంది. మసాలాకు సంబంధించిన ఆహార పదార్థాలు , వేపుళ్ళు , పచ్చళ్ళు , ఎక్కువ ఆయిల్ ఫుడ్ కలిగిన ఆహార పదార్ధాలు తినకూడదు. పశు , పక్ష్యాదులకు త్రాగడానికి మీరు నివసించే చోట వాటికి నీళ్ళను ఏర్పాటు చేయండి. బాటసారులు ఎవరైనా సరే వాళ్ళు అడగక పోయిన వాళ్ళ దాహాన్ని తీర్చేందుకు వారికి త్రాగడానికి చల్లటి నీళ్ళను అందివ్వండి.బి

### ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి

నీళ్ళ సౌకర్యం ఉన్నవారు తప్పకుండా రెండు పూటల స్నానం చేయండి. కాటన్ దుస్తులు వాడండి.తెల్లని రంగు కల్గినవి , తేలిక రంగులు గల కాటన్ బట్టలు ధరిస్తే ఉష్ణ తాపం నుండి ఉపశమనంలభిస్తుంది.బిఉష్ణోగ్రత తీవ్రతను బట్టి చిన్నపిల్లలను తడి గుడ్డతో తుడిచి బట్టలు మార్చండి.

### తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యవర్గం రద్దు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 09 నేటి శుభోదయ :తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కు సంబందించిన కార్యవర్గం రద్దు చేయడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో చెప్పారని నగర కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ తెలిపారు.ముందుగా జిల్లా అధ్యక్షుల ఎంపిక ఉంటుందని,ఇందుకుగాను జిల్లాల వారీగా పరిశీలకులను నియమించడం జరిగిందని అందులో భాగంగా నిజామాబాద్ పరిశీలకులుగా చుక్కా శ్రీనివాస్ ని నియమించడం జరిగిందని బొబ్బిలి రామకృష్ణ తెలిపారు.ఆశావాహులైన దళిత నాయకులు తమ బయోడేటాను దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.త్వరలో జిల్లా కమిటీలు ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని,పార్టీకి కష్టపడి పనిచేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలిపారు.



# గంగపుత్ర సంఘానికి జిల్లా స్థాయిలో గుర్తింపు



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో ఉన్న గంగపుత్ర సంఘం చెరువుల నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. చెరువుల సంరక్షణ, మత్స్య సంపద అభివృద్ధి కోసం సంఘం చేపట్టిన కార్యక్రమాలను గుర్తిస్తూ రంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ అధికారులు సంఘం నాయకులను అభినందించారు. శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కొత్తపేట గ్రామానికి చెందిన గంగపుత్ర సంఘం పనితీరును ప్రత్యేకంగా ప్రస్తావించారు. చెరువు కట్టలపై పెరిగిన ముళ్లపదలను తొలగించడం, చెరువులలో గుర్రపు డెక్క వంటి కలుపు మొక్కలను శుభ్రం చేయడం ద్వారా చేపల పెంపకానికి అనుకూల వాతావరణం కల్పించినందుకు సంఘాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగా సంఘం మాజీ అధ్యక్షుడు కడమోని జంగయ్యను అధికారులు ఘనంగా సన్మానించారు. మత్స్య సంపదను మరింత అభివృద్ధి చేస్తూ జిల్లాకు ఆదర్శంగా నిలవాలని సంఘం సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు అల్లే శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు గుంట్టి సాయి కృష్ణ, ప్రధాన కార్యదర్శి కాడమోని రవి, డైరెక్టర్లు మరియు సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి

**దాడులు చేయడం,కేసులు పెట్టడం కాదు రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయండి .కెసిఆర్ ప్రభుత్వంలో ఒక్క గింజ వదిలిపెట్టకుండా కొనుగోలు చేశాం**

**ఆర్మూర్ మాజీ శాసనసభ్యులు ఆశన్న గారి జీవన్ రెడ్డి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 09 నేటి శుభోదయ :నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పెర్కిట్ లోని ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు చేస్తున్న ధర్నాలో మద్దతుగా ఆర్మూర్ మాజీ శాసనసభ్యులు ఆశన్న గారి జీవన్ రెడ్డి హాజరై మాట్లాడారు..తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతన్నలు తీవ్రంగా నష్టపోయారు.రైతుబంధు,రైతు భరోసా,రైతు బీమా ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైంది.తెలంగాణలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి గింజ కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని ఆయన అన్నారు.రైతులకు అండగా ఉండే పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని గుర్తు చేశారు.కెసిఆర్ ప్రభుత్వంలో దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతి గింజ కొనుగోలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది.నిందిస్తే కేసులు,మాట్లాడితే దాడులు తప్ప ప్రజల బాగోగులు పట్టించుకునే నాధుడే కరువయ్యాడు.6గ్యారంటీలను అటకెక్కించి ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారు.రెండున్నర సంవత్సర కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఎక్కడ ఉందని మండిపడ్డారు.వెంటనే ప్రభుత్వం దాన్యం కొనుగోలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని ఆయన అన్నారు.

# ఇందిరానగర్‌లో టీ స్టాల్‌లో అగ్నిప్రమాదం

**- భారీగా ఎగిసిపడ్డ మంటలు- స్థానికుల్లో భయాందోళనలు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని ఇందిరానగర్ పర్ణశాల రామాలయం ఎదురుగా ఉన్న స్పందన టీ స్టాల్‌లో శనివారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో దుకాణం మొత్తం మంటల్లో చిక్కుకుంది. మంటలు భారీగా ఎగసిపడటంతో పరిసర ప్రాంతాలు దట్టమైన పొగతో కమ్ముకున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండొచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలో టీ స్టాల్‌లోని సామగ్రి పూర్తిగా దగ్ధమైనట్లు సమాచారం. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.




# టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ -2843 ఫెడరేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు నానబాల రామకృష్ణ జన్మదిన వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ -2843 ఫెడరేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నానబాల రామకృష్ణ జన్మదిన వేడుకలు, యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా కేక్ కట్ చేశారు. తదుపరి ప్రతి సభ్యుడు ఆయనకు ఆత్మీయ ఆలింగనంతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫెడరేషన్ జర్నలిస్టుల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నానబాల రామకృష్ణ మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించిన యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని హామీ ఇచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు మన జర్నలిస్టుల మధ్య ఉన్న సమన్వయం, స్నేహభావాన్ని చాటి చెబుతాయని తన జన్మదిన వేడుకలలో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్, కోశాధికారి వేములకొండ రమేష్, సంయుక్త కార్యదర్శి కుంభం రవికుమార్, ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ, టీబీజేఎ జిల్లా కార్యదర్శి కాసోజు శ్రీధర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, టీబీజేఎ నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్, ప్రధాన కార్యదర్శి నల్ల రాకేష్ రెడ్డి, సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, మధు పులిపాటి పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘీక కార్యకలాపాలతో కు జీవితాలు నాశనం చేసుకోవద్దు

**: భద్రాచలం డిఎస్పీ అరుణ్ కుమార్**

**- పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం**



భద్రాచలం, నేటి శుభోదయ ::: ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు భద్రాచలం డిఎస్పీ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 4.30 గంటల నుండి 7.30 గంటల వరకు మూడు గంటల పాటు భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ,మనుబోతుల చెరువు డబుల్ బెడ్ రూమ్ కాలనీల్లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వ హించారు. ఇందులో భాగంగా మొత్తం సుమారుగా 300 ఇండ్లలో సోదాలు నిర్వహించారు. సరిగా పత్రాలు,నంబర్ ప్లేట్స్ లేని 30 ద్విచక్ర వాహనాలను,05 ఆటోలను,సీజ్ చేసి సుక్మా జిల్లాకు చెందిన ఆరుగురు అనుమానితులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. అనంతరం కాలనీల్లో నివసించే స్థానికులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి డిఎస్పీ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట,వ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మట్కా,జూదం,కోడిపందాలు,బెట్టింగ్,గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదన్నారు. తమ కాలనీల్లోకి కొత్తగా ఎవరైనా వ్యక్తులు అద్దెకు వస్తే,ఇంటి యజమానులు వారి ఆధార్ కార్డు,చిరునామాలను సేకరించి పెట్టుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. విపత్కర సమయాల్లో ఆపదలో ఉన్నప్పుడు డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలను పొందాలని సూచించారు. సైబర్ ఋనేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నేరాల నియంత్రణ కొరకు తమ నివాస ప్రాంతాలలో సీసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సుమారుగా 100 మందికి పైగా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్సైలు తిరుపతి,స్వప్న, రామకృష్ణ, సీఆర్పిఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో జల్లేపల్లి చెరువుల దత్తత

**నీటిపారుదల సీ ఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు ఈ ఈ బాణాల రమేష్ రెడ్డి**



తిరుమలాయపాలెం/ మే 9/నేటి శుభోదయ:తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల ప్రణాళికలో నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చెరువులను దత్తత తీసుకున్నట్లు నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖ ఎస్ఈ. మంగళంపూడి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని జల్లేపల్లి గ్రామంలో ఉన్న ముత్యం కుంట చెరువును దత్తతు తీసుకొని సుందరంగా తీర్చిదిద్ది నీటి నిల్వ చేసేందుకు ప్రణాళికలు రచించామని తెలిపారు. ప్రతి ఒక్కరు రైతులు తమ చెరువులను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవడం చాలా ముఖ్యమని అని తెలిపారు. పూర్వకాలంలో మన పూర్వీకులను పరిపాలించిన సామాంతరాజులు ఎక్కువ శాతం వారి పరిపాలనలో నీటి నిల్వ ఉన్నచోటే రాజ్యాలను స్థాపించారని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చెరువుల మరిమత్తులను చేపడుతూ చెరువులు అభివృద్ధికి పాటుపడుతుందని కేవలం నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో జల్లేపల్లిలోనే ముత్యం కుంట, రాజేశ్వరి కుంట, ముత్యాలమ్మ కుంట, ఊరగుంట చెరువులను దత్తతు తీసుకొని మరమతు పనులను చేపడతామని అని తెలిపారు. ఇప్పటివరకు నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో అధికారులే చెరువులను దత్తత తీసుకోవడం మొదటిసారి అని దీనికి రైతులంతా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఈఈ బాణాల రమేష్ రెడ్డి, ఏఈలు రాజేష్, శ్రీనివాస్, రమాదేవి, రామకృష్ణ, సునీత, నాగప్రియాంక, నరేష్, స్థానిక సర్పంచ్ అన్నేపర్తి రవి, మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ కుమార్, ఉపసర్పంచ్ రేఖ భద్రకాళి, పుల్లూరి మలుసూరు, పోట్ల నాగేశ్వరరావు, సిహెచ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## మంథని లో నీటి వసతి కొరకు ప్రత్యేక చర్యలు

**. మున్సిపల్ చైర్మన్ ఓద్నాల శ్రీనివాస్**



మంథని, మే-09,నేటి శుభోదయ:వేసవి కాలము దృష్ట్యా నీటి ఎద్దడి నివారణ చర్యల్లో భాగంగా మంథని పట్టణంలోని 2వ వార్డు ఎరుకల గూడెం పాండవుల గుడి వద్ద,మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక సహాయ సహకారముతో ముత్యాలమ్మ వాడ ముత్యాల పోచమ్మ గుడి వద్ద నీటి బోరు వేశారు. ఈ కార్యక్రమము ప్రారంబోత్సవం మంథని మున్సిపల్ చైర్మన్ ఓద్నాల శ్రీనివాస్ ఆధ్వర్యములో స్థానిక కౌన్సిలర్ నూకల కమల్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వేసవి కాలములో ప్రజలకు నీటి కొరత లేకుండా నివారణ చర్యలు చెప్పట్టడం జరిగిందని తెలిపారు. అనంతరం స్థానిక కౌన్సిలర్, వార్డు ప్రజలు చైర్మన్, వైస్ చైర్మన్లకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , పాలక వర్గ సభ్యులు పెంటరి రాజు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పరికరాలకు రాయితీ దరఖాస్తులు ఆహ్వానం

**మే 19లోపు నమోదు చేసుకోవాలి - మండల వ్యవసాయ అధికారిణి లీలా కుమారి**

పులిచెర్ల, మే 9,(నేటి శుభోదయ) : రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎంఏవై పథకం కింద రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలు అందజేయనున్నట్లు పులిచర్ల మండల వ్యవసాయ అధికారి డి. లీలాకుమారి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, చిన్న మరియు సన్నకారు రైతులు, మహిళా రైతులకు యంత్రాల యూనిట్ ధరపై 50 శాతం వరకు సబ్సిడీ, ఇతర రైతులకు 40 శాతం రాయితీ అందించనున్నట్లు వెల్లడించారు.రైతులు ఈ నెల 19వ తేదీలోపు సంబంధిత వెబ్సైట్ ద్వారా లేదా రైతు సేవా కేంద్రాల సిబ్బంది సహాయంతో దరఖాస్తులు సమర్పించుకోవచ్చన్నారు. అందిన దరఖాస్తులను ఈ నెల 23 నుంచి 25 వరకు జాయింట్ కలెక్టర్ సమక్షంలో లాటరీ విధానంలో ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.అర్హత కలిగిన రైతులు ప్రభుత్వ రాయితీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి. లీలాకుమారి శనివారం ఒక ప్రకటనలో కోరారు.

## రమణీయంగా వైశాఖమాసం శ్రావణా నక్షత్ర శ్రీగిరి గిరిప్రదక్షిణ

**- శ్రీ లక్ష్మీ పద్మావతి సమేతంగా భక్తులను అనుగ్రహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి**

**- పల్లకిలో పరంధాముడు**

ఒంగోలు, నేటి శుభోదయ ::: శ్రీవారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రమును పురస్కరించుకొని వైశాఖమాసం బహుళ సప్తమి, శనివారం ఉదయం శ్రీగిరి గిరిప్రదక్షిణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీగిరి గిరిప్రదక్షిణ కార్యక్రమం ఒంగోలు నగరంలో అత్యంత శోభాయమానంగా భక్తియుతంగా జరిగింది. ఇరుదేవేరులతో కూడి శ్రీ వేంకటేశ్వర స్వామివారు అడుగడుగునా భక్తుల నిరాజనాలందుకున్నారు.శ్రీగిరి పాద పీఠం వద్దగల బాపూజీ గోశాలలో గోపూజ నిర్వహించి శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా తులసి, పుష్పమాలతో అలంకరించిన పల్లకిలో ప్రతిష్ట చేసి భక్తులు తమ భుజస్కందాలపై మోస్తూ గోవిందనామావళి పలుకుతూ చక్రతాళ్వార్ సెంగోల్, గరుడ, హనుమాన్, శంకు చక్ర త్రిపుండ్రాలను చేపట్టి జిల్లా కోర్టు, గ్రంథాలయం, కేశవ స్వామిపేట, భగీరథ మందిరం, వేప అంకమ్మతల్లి మందిరం, సీతారామపురం, గద్దలగుంట, రాజాపనగల్ రోడ్డు మీదుగా శ్రీగిరి చేరి అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో శ్రీగిరి గిరిప్రదక్షిణ కమిటీ అధ్యక్షులు రాధా రమణ గుప్తా జంధ్యం, కోశాధికారి వలేటి కృష్ణారావు, సహ కార్యదర్శి నేరెళ్ల శ్రీనివాసరావు, దోగిపర్తి మల్లికార్జున, దేసు కృష్ణ, సెనెగేపల్లి నాగాంజనేయులు, మద్దాలి సురేష్, కె.వి.ఎస్ (పెద్దిశెట్టి )సుబ్రమణ్యం, బొమ్మిశెట్టి వెంకటేశ్వరరావు, వారణాశి రవిచంద్ర, గ్రంధి సుధీర్, తాతా రామకృష్ణ, తెనాలి రాఘవ, అమర్నాథ్, కటకం అనంతనారాయణ గుప్త, విశ్వనాధుల వెంకట సుబ్బారావు, వెంకటరమణ మెడికల్, తూము బాలకృష్ణ, సెనెగేపల్లీ మోహనరావు, బృందాదేవి, కొనిజేటి కృష్ణ కిషోర్, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లూపస్‌పై ప్రజల్లో చైతన్యం కల్పించాలి

**- వైద్యులు అభిచంద్ర మద్దినేని , బాల భాస్కర్ రెడ్డి**

**- నేడు ప్రపంచ లూపస్ దినోత్సవం**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజల్లో లూపస్ వ్యాధిపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ రుమటాలజిస్టు డాక్టర్ అభిచంద్ర మద్దినేని, ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ బాల భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ లూపస్ దినోత్సవం పురస్కరించుకొని ఖమ్మంలోని నెహ్రూ నగర్ లో గల శ్రీ చక్ర హాస్పిటల్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ లూపస్ లక్షణాలు, జాగ్రత్తలు, చికిత్స వివరాలను వివరించారు.లూపస్ అనేది శరీర రక్షణ వ్యవస్థ (ఇమ్యూన్ సిస్టమ్) పొరపాటున శరీరంలోని ఆరోగ్యకర కణాలపైనే దాడి చేసే ఆటో ఇమ్యూన్ వ్యాధి అని పేర్కొన్నారు. ఈ వ్యాధి ముఖ్యంగా మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుందని తెలిపారు. గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీలు, చర్మం, కీళ్లు వంటి అవయవాలపై ప్రభావం చూపే అవకాశముందని వివరించారు.ముఖ్య లక్షణాలుగా తీవ్రమైన అలసట, జ్వరం, కీళ్ల నొప్పులు, జుట్టు రాలడం, ముఖంపై సీతాకోకచిలుక ఆకారంలో ఎర్రటి మచ్చలు, నోటిలో పుండ్లు, చర్మ సున్నితత్వం వంటి సమస్యలు కనిపిస్తాయని చెప్పారు. గర్భిణీలలో కూడా లూపస్ ప్రభావం ఉండే అవకాశ ముండడంతో వైద్యుల పర్యవేక్షణ తప్పనిసరి అని సూచించారు.లూపస్ పూర్తిగా నయం కాకపోయినా సరైన సమయంలో గుర్తించి చికిత్స తీసుకుంటే సాధారణ జీవితం గడపవచ్చని డాక్టర్ అభి చంద్ర మద్దినేని తెలిపారు. సూర్యకాంతి నుండి రక్షణ, వైద్యుల సూచించిన మందుల వాడకం, క్రమం తప్పకుండా వ్యాయామం, ధూమపానం మానేయడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు.అవగాహనతో జీవితం మారుతుందని, లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆయన కోరారు.

# మంది, బైట్‌తో బెడ్‌పైకి ఖమ్మం లో ఫుడ్ పాయిజనింగ్ కలకలం

**- మమత ఆస్పత్రి రోడ్ లోని రెస్టారెంట్‌లో ఘటన**
**- భోజనం చేసిన ఆరుగురికి వాంతులు, విరేచనాలు**
**- ప్రభుత్వ,ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులు- కలుషిత ఆహారమే కారణమన్న వైద్యుల అనుమానం - హోటళ్ల పరిశుభ్రతపై మళ్లీ ప్రశ్నలు**
**-ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలకు ప్రజల డిమాండ్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో ఫుడ్ పాయిజనింగ్ ఘటన ఒక్కసారిగా కలకలం రేపింది. మమత ఆస్పత్రి సమీపంలోని ఓ రెస్టారెంట్‌లో మంది, బిర్యానీ తిన్న ఆరుగురు యువకులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం మధ్యాహ్న సమయంలో వారు కలిసి రెస్టారెంట్‌కు వెళ్లి భోజనం చేసినట్లు సమాచారం. చికెన్ బిర్యానీ తిన్న కొద్దిసేపటికే వారికి వాంతులు ప్రారంభమయ్యాయి. అనంతరం కడుపునొప్పి, విరేచనాలతో వారు ఇబ్బందులు పడ్డారు. పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు వారిని సమీప ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించారు. ఘటనతో ఆ ప్రాంతంలో కొంతసేపు ఆందోళనకర వాతావరణం నెలకొంది. ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### - వైద్యుల పర్యవేక్షణలో బాధితులు

అస్వస్థతకు గురైన బాధితులకు వైద్యులు వెంటనే చికిత్స అందించారు. ఆస్పత్రుల్లో వారికి సెలైన్లు ఎక్కించి ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచారు. ప్రాథమిక పరీక్షల్లో ఫుడ్ పాయిజనింగ్ లక్షణాలు ఉన్నట్లు వైద్యులు గుర్తించినట్లు తెలిసింది. కలుషిత ఆహారం లేదా నిల్వ పదార్థాల వల్ల ఈ పరిస్థితి ఏర్పడి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ప్రస్తుతం బాధితుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. అయితే మరికొన్ని గంటలు పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. బాధితుల నుంచి వారు తీసుకున్న ఆహారంపై పూర్తి వివరాలు సేకరించారు. ఘటనపై అధికారులకు సమాచారం అందించినట్లు తెలుస్తోంది.

### - హోటల్ నిర్వహణపై విమర్శలు

ఈ ఘటనతో సంబంధిత రెస్టారెంట్ నిర్వహణపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వేసవి కాలంలో ఆహార పదార్థాల నిల్వ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉండగా నిర్లక్ష్యం చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాడైన పదార్థాలు వాడారా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. వినియోగదారుల ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా వ్యాపారం చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. హోటళ్లలో పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్నారా అనే అంశంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల నగరంలో ఇలాంటి ఘటనలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెస్టారెంట్ వంటశాల పరిస్థితులపై అధికారులు తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### - ఫుడ్ సేఫ్టీ అధికారులపై ఒత్తిడి

ఫుడ్ పాయిజనింగ్ ఘటనతో ఫుడ్ సేఫ్టీ అధికారుల పనితీరుపైనా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నగరంలోని హోటళ్లపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రద్దీ ప్రాంతాల్లో ఉన్న రెస్టారెంట్లలో ఆహార నాణ్యతను పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. నిల్వ మాంసం, గడువు ముగిసిన పదార్థాల వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలంటున్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే మరిన్ని ఘటనలు చోటుచేసుకునే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఘటనపై అధికారిక వివరాలు ఇంకా వెలువడాల్సి ఉంది.- మంది, బైట్‌తో బెడ్‌పైకి

## కమలపాడులో ఉచిత క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరం

యాడికి మే 09 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక మండల కేంద్రంలోని కమలపాడు గ్రామంలో శనివారం క్షయ వ్యాధి శిబిరాన్ని ప్రారంభించారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టీబీ ముక్త భారత్ అభియాన్‌లో భాగంగా శనివారం కమలపాడు గ్రామంలో డాక్టర్ పరమేశ్వర్ మరియు డాక్టర్ సాయి సుమంత్ రెడ్డిల ఆధ్వర్యంలో ఉచిత ఎక్స్-రే శిబిరాన్ని నిర్వహించారు.గ్రామంలో క్షయ వ్యాధిగ్రస్తులను ప్రాథమిక దశలోనే గుర్తించడంతో పాటు, ఊపిరితిత్తుల సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారిని పరీక్షించేందుకు పద్నాలుగు ఏళ్లు పైబడిన ప్రజలందరికీ ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరం మే తొమ్మిదవ తేదీన కూడా కొనసాగుతుందని, కావున గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు సూచించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రెండు వారాలకు మించి దగ్గు ఉన్నా, సాయంత్రం వేళల్లో జ్వరం రావడం, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధి సోకిన వారు క్రమం తప్పకుండా మందులు వాడాలని, మధ్యలో చికిత్స ఆపకూడదని హెచ్చరించారు. వ్యాధిగ్రస్తులు దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు రుమాలు అడ్డు పెట్టుకోవాలని, పోషకాహారం తీసుకోవడం ద్వారా వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ పర్యవేక్షకులు రామ్ ప్రసాద్ గౌడ్, సునీల్, నాగరాజు, జీనత్, భాగ్యలక్ష్మి, ఆశా కార్యకర్తలు మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ టీబీ రహిత సమాజం కోసం సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు...

## పోషణ అభియాన్ ఉద్యోగుల మనుగడ ప్రశ్నార్థకమేనా

హైదరాబాద్, నేటి శుభోదయ ::: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ అభియాన్ పథకం తెలంగాణలో ఎందుకు నిర్వీర్యం అవుతుందో, ఆ పథకం కింద పని చేస్తున్న ఉద్యోగుల మనుగడ ఎందుకు ప్రశ్నార్థకంగా మారిందో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారుల పనితీరు తేట తెల్లం చేస్తుంది. అసలు ఈ పథకం క్రింద లబ్ధి పొందడానికి అర్హులు ఎవరు అంటే గర్భిణీలు , గర్భం దాల్చిన సమయం నుండి ప్రసవం వరకు,? బాలింతలు శిశువు పుట్టినప్పటి నుండి 6 నెలల వరకు (తల్లికి), 2 సంవత్సరాల వరకు (బిడ్డకు పరోక్షంగా). చిన్నారులు 6 నెలల నుండి 6 ఏళ్ల లోపు వయస్సు ఉన్న పిల్లలు. కిశోర బాలికలు, ముఖ్యంగా 14 నుండి 18 ఏళ్ల మధ్య ఉండి, రక్తహీనత లేదా పోషకాహార లోపం ఉన్నవారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 38 లక్షల నుండి 40 లక్షల వరకు పైన పేర్కొన్న విధంగా గర్భిణీలు, బాలింతలు ,చిన్నారులు, కిషోర్ బాలికలు సేవల పొందుతున్నారు.పక్క రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ లో పోషణ అభియాన్ పథకం అద్భుతంగా అమలవుతూ, అంగనవాడి కేంద్రాలలో నమోదైన లబ్ధిదారులకు సేవలు అందించడంలో పారదర్శకత వహిస్తూ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది, కానీ తెలంగాణ రాష్ట్రంలో పథకం అమలులో దేశంలోనే చివరి స్థానంలో ఎందుకు ఉంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో అంగనవాడి కేంద్రాలలో అందిస్తున్న సేవలు పారదర్శకతతో ఉండాలని పోషణ ట్రాకర్ అనే అప్లికేషన్ నీ ప్రవేశపెట్టి లబ్ధిదారుల వివరాలు నమోదు చేస్తూ, నమోదైన లబ్ధిదారుల పౌష్టిక విలువలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ దానికి అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తుంది. ఇటీవల కాలంలో పోషణ అభియాన్ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ నిధుల నుండి అంగనవాడి టీచర్లకు, సూపర్వైజర్లకు నాణ్యమైన మొబైల్ ఫోన్లు అందజేసి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ ట్రాకర్ అప్లికేషన్లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు.ఈ సమయంలో ప్రస్తుత ప్రభుత్వము మొబైల్ ఫోన్ల కొనుగోలులో అవకతవకలకు పాల్పడిందంటూ ప్రతిపక్ష పార్టీలు ఆధారాలతో సహా నిరూపిస్తూ కేంద్ర మంత్రులకు లేఖలు రాయడం, సిబిసిఐడి విచారణకు ఆదేశించాలని ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన విషయం అందరికీ తెలిసిందే. 30 కోట్ల కుంభకోణం జరిగినట్లు కళ్ళకు అద్దినట్లు చూపించిన ఘటనలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లాయి. తెలంగాణలో పోషణ అభియాన్ పథకం ఎందుకు ప్రక్కదోవ పడుతుందంటే..?? కేంద్ర ప్రభుత్వం యూనిసెఫ్, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ స్టాండర్డ్స్ తో వారు సూచించిన పౌష్టిక ఆహారం మాత్రమే అందజేయాలి, కానీ తెలంగాణ ప్రభుత్వం వారి రాజకీయలబ్ధి, ఆర్థిక ప్రయోజనాల కోసం దేశంలో ఎక్కడ లేని విధంగా కిశోర బాలికలకు చిక్కి ప్రోగ్రాం, అంగనవాడి కేంద్రాలలో తొలిముద్దు అనే బ్రేక్ఫాస్ట్ పథకం అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం పోషణ అభియాన్ పథకం క్రింద మంజూరు చేస్తున్న నిధులను వీటికి వినియోగించడం ఒక ప్రధాన కారణం. వీరి ఆర్థిక రాజకీయ ప్రయోజనాల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో పోషణ అభియాన్ పథకం అమలుపరచడంలో కేంద్ర ప్రభుత్వం సందిగ్ధంలో పడింది, తద్వారా 35 లక్షల నుండి 40 లక్షల మంది లబ్ధిదారులకు అన్యాయం జరిగే పరిస్థితి దాపురిస్తుంది ఇందులో ప్రధానమైన అంశం నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ ఏలూరు, నేటి శుభోదయ ::: పవిత్ర వివాహ బంధంతో ఒకటైన నూతన దంపతులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఏలూరు జిల్లా పెదవేగి మండలం, భోగాపురం గ్రామానికి చెందిన సాయిబాబు (లేటు), విజయలక్ష్మి దంపతుల కుమారుడు శేషుబాబు వివాహము కృష్ణ జిల్లా, బీల్లనపల్లి గ్రామ వాస్తవ్యులు గవిరినేని సతీష్, అనిత దంపతుల కుమార్తె తేజశ్రీ తో గురువారం జరుగగా, ఈ వివాహ రిసెప్షన్ శనివారం ఉదయం భోగాపురంలోని వరుని స్వగృహమునందు వైభవంగా జరిగింది. ఈ రిసెప్షన్ వేడుకకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తరపున ఆయన కార్యాలయ ప్రతినిధులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి, “మహేష్ అన్న పెళ్లికానుక” బహుమతులను అందజేశారు.

## అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ సీఎం చంద్రబాబు ప్రభుత్వం

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

నంద్యాల, నేటి శుభోదయ ::: గ్రామాల్లో అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వం అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.శనివారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం నెహ్రూ నగర్ గ్రామంలో రూ. 25 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభించి, మూర్వకొండ శ్రీ అభయాంజనేయ స్వామి, నెహ్రూ నగర్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాల ధ్వజ స్థంబాలు, విగ్రహాలు ప్రతిష్ట మహోత్సవాలలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆనాడు రెండు సార్లు ఎమ్మెల్యేగా చేసిన సమయంలో మా నాన్న బైరెడ్డి రాజశేఖరరెడ్డి గ్రామాల్లో చేపట్టిన సిమెంట్ రోడ్లు, చెక్ డ్యామ్ లు, నీటి కుంటలు నేటికీ ప్రజలకు ఉపయోగపడడం సంతోషంగా ఉందని, సీఎం చంద్రబాబు ద్వారానే అభివృద్ధి సాధ్యం అన్నారు. ఈ రూ.25 లక్షలే కాదు గ్రామానికి మరికొంత నిధులు మంజూరు చేసి నెహ్రూ నగర్ ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తా అన్నారు. ఒకే సారి రెండు నూతన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాల్లో జరిగే పూజ కార్యక్రమాల్లో పాల్గొనడం నా అదృష్టమని ఎంపీ డాకర్ బైరెడ్డి శబరి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కట్టుబడి శ్రీనివాస నాయుడు, మాజీ జడ్పీటీసీ నాగేశ్వరావు, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్, రఘురామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, జయరామిరెడ్డి, మురళి, ధర్మ క్షేత్ర, పి ఆర్ డి ఈ, ఏ ఈ, తహసీల్దార్, గ్రామ టీడీపీ నాయకులు, ఆలయాల కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

## మద్దిరేవుల ఈడిగపల్లి లో మోటర్ చెడిపోయి త్రాగునీటికి కటకటలి

**వారం రోజులైనా పట్టించుకొని స్పెషల్ ఆఫీసార్ ,పంచాయతీ అధికారీలి**

**పాతమాదిగపల్లి, ఈడిగపల్లి, మాలపల్లె లకు సరఫరా కాని త్రాగునీరులి**

లక్కిరెడ్డిపల్లి నేటి శుభోదయ దినపత్రిక మే ,9:మండలం లోని మద్దిరేవుల గ్రామ సచివాలయం పరిధిలోని ఈడిగపల్లి లో త్రాగునీరు మోటర్ చెడిపోయి వారం రోజులు అయినది. దీంతో త్రాగునీటికి ఇబ్బంది ఏర్పడింది. జీవాలు, ప్రజలు ఇబ్బందులను పట్టించుకొనే నాధుడే కరువయ్యారు. గ్రామ సెక్రటరీ నీ అడుగుదామని ఆయన దృష్టికి తీసుకెళుదామంటే సచివాలయానికి రాకుండా లక్కిరెడ్డిపల్లి లోని అన్ని గ్రామ పంచాయతీల సేవలు చేయడానికి అంకితం అయ్యాడని గ్రామస్థులు చెబుతున్నారు. గ్రామ ములో త్రాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న అధికార పార్టీ గ్రామ నాయకులకు చెపుదామన్న ఫోన్ తీయకుండా కాలం గడుపుతున్న వైనం. త్రాగునీటి కష్టాల ఎవరికి చెప్పుకోవాలి అని మహిళలు అంటున్నారు.ఉన్న మోటర్ చెడిపోయింది మరొక మోటర్ ఉన్న అందులోని త్రాగునీరు సరిపోవటలేదని గంటల తరబడి మండుటెండలో ఉన్నా నీరు రావడం లేదని గ్రామస్థులు అంటున్నారు. బోరులో నీరు సరిపడా ఉన్నప్పటికీ మోటర్ తయారు చేయించే వారు లేరని గతంలో ఎప్పుడూ ఇలాంటి త్రాగునీరు వెతలు చూడలేదని వారు పేర్కొన్నారు. అదేవిధంగా జి ఎం ఆర్ కాలనీ లో కూడా మోటర్ చెడిపోయి త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని ఆ గ్రామస్థులు చెబుతున్నారు. మాజీ సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ దృష్టికి విషయం తెలుపగా గతంలో నెహ్రూ నగర్, ఈడిగపల్లిలో కొత్తగా మోటర్లు బిగించి త్రాగునీరు సరఫరా చేసినా మిగతా గ్రామాలలో కూడా మోటర్లు తయారు చేయించి త్రాగునీరు వెతలు తీర్చిన పంచాయతీ అధికారులు ఇప్పటికీ త్రాగునీటి బిల్లులు చెల్లించలేదని జిల్లా అధికారులు, అధికారపార్టీ నాయకులు బిల్లులు నిలుపుదల చేయనున్నారని మండల అధికారిని, గ్రామ సెక్రెటరీ వారిపై సాకులు చెబుతున్నారని ఆవేదన ఆమె వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాలలో త్రాగునీటి ఇబ్బందులు ఎప్పుడూ ప్రజలు ఎదుర్కోలేదని అన్నారు. కరోనా సమయంలోనూ ప్రజల ఇబ్బందులు తీర్చామని, త్రాగునీటి కష్టాల బారినా పడకుండా ఆదు కున్నామన్నారు.పంచాయతీ అధికారులు చొరవ చూపి త్రాగునీటి మోటర్ రిపేర్లు చేయాలని ఆదేశిస్తే ఇప్పటికైనా నా వంతుగా త్రాగునీటి సరఫరా ప్రజలకు అందించుటకు కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ లో నిధులు ఉన్నా పాత బిల్లులు చెల్లించకుండా అధికారులు జాప్యం చేయడం ఎంతవరకు సమంజసం అని విమర్శించారు. ఇంత జరుగుతున్న గ్రామ అధికారులు గ్రామ సచివాలయానికి రాకుంటే నేను ఎవరిని సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.

## నేరాల నియంత్రణకు పోలీసుల ప్రత్యేక తనిఖీలు

పులిచెర్ల, మే 9,(నేటి శుభోదయ) : చిత్తూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కల్లూరు ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి శనివారం జ్యోతి నగర్ కాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు, మహిళలపై నేరాలు, రోడ్డు భద్రత, ధైర్య స్పర్శ, మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని ఎస్సై వెంకటేశ్వర్లు సూచించారు.

## వైభవంగా నూతన గృహప్రవేశ మహోత్సవం

**హాజరైన తెలుగుదేశం పార్టీ నాయకులు**

యాడికి మే 09 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని చౌడేశ్వరి కాలనీలో శనివారం నిర్వహించిన వంకం నాగరాజు నూతన గృహప్రవేశ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. తెలుగుదేశం కార్యకర్త వంకం నాగరాజు ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ, మండల పార్టీ వెనుకబడిన తరగతుల విభాగం అధ్యక్షుడు తిరంపురం నీలకంఠ కొత్త ఇంట్లోకి అడుగుపెట్టిన వంకం నాగరాజు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కష్టపడి నిర్మించుకున్న నూతన గృహం ఆ కుటుంబానికి సుఖసంతోషాలను, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ వేడుకలో పార్టీ నాయకులు విశ్వనాథ్, కూన వెంకటస్వామి, వీరేష్‌తో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు. నూతన గృహ యజమాని వంకం నాగరాజు అతిథులందరినీ సాదరంగా ఆహ్వానించి, వారికి మర్యాదలు గావించారు. రాజకీయాలకు అతీతంగా పలువురు స్థానికులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు....

## వైసీపీ నేత చొప్పా వెంకటరెడ్డి బీజేపీలో చేరిక

రాజంపేట నేటి శుభోదయ దినపత్రిక మే,9:రాజంపేట మండలం హెచ్. కొత్తపల్లి గ్రామానికి చెందిన మన్నూరు సొసైటీ మాజీ అధ్యక్షులు, క్రషర్ యజమాని చొప్పా వెంకటరెడ్డి వైసీపీని వీడి బీజేపీలో చేరారు. ఆయనతో పాటు ఆయన సోదరుడు లక్ష్మీకర్ రెడ్డి, అనుచరులు కూడా బీజేపీలో చేరారు. శుక్రవారం విజయవాడలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి సమక్షంలో వీరు పార్టీలో చేరారు. వెంకటరెడ్డి చేరికతో రాజంపేట ప్రాంతంలో బీజేపీ బలం పెరుగుతుందని నేతలు పేర్కొన్నారు.

## తెలుగుదేశం పాలనలోనే దళిత, క్రైస్థవులకు రక్షణ, న్యాయం

**- సీఎం చంద్రబాబు దృష్టికి దళిత, క్రైస్థవుల న్యాయమైన డిమాండ్ తీసుకెళ్లుతా**

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

నంద్యాల, నేటి శుభోదయ ::: దళితుల భవిష్యత్ కోసం ఆనాడే డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్, బాబు జాగ్జీవన్ రామ్ లు పనిచేసి రాజ్యాంగం ద్వారా దళితులకు హక్కులు, రక్షణ కల్పించారని, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అంతరానితన నిర్ములనకు, దళితులకు పక్కాగృహాలు, సాగు భూమి అందించారని, దళితుల రక్షణకు ఎస్. సి. కమిషన్ ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.శనివారం నంద్యాల ఎస్ పి జి మైధానంలోని రైడర్ మెమోరియల్ హల్ లో దళిత, క్రైస్తవుల రాష్ట్ర గర్జన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ దళిత, క్రైస్తవులకు స్వతంత్ర్య భారత దేశంలో తెలుగుదేశం పాలన దివంగత ఎన్ టీ ఆర్, విజనరీ లీడర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో న్యాయం జరిగిందన్నారు..

## ఉపాధి హామీ సమస్యలపై కలెక్టరేట్ ముట్టడి

**మే 15 ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కూలీలకు పిలుపు**




రాథోడ్, బోనకల్, మే 09 ::ఖమ్మం జిల్లాలో వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న ఉపాధి హామీ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 15న ఖమ్మం కలెక్టరేట్ ముందు నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని మధిర డివిజన్ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సందర్భంగా చిరునోముల, చొప్పకట్లపాలెం గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న వ్యవసాయ కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకంలో వేతనాల ఆలస్యం, పనిదినాల కొరత, పనుల కేటాయింపులో ఇబ్బందులు వంటి అనేక సమస్యలు నెలకొన్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలంటే కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.వ్యవసాయ కూలీలు మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమ సమస్యల పరిష్కారం కోసం ఎక్కడికైనా వచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ధర్నాలో భారీ సంఖ్యలో పాల్గొని తమ గళాన్ని వినిపిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బోయినపల్లి కొండలు, తారెల్లి దేవి, వడ్డెబోయిన యాలాద్రి, సిహెచ్ కొండలు, ఏసి పోగు యేసు, మాగి బూసి, పరచగాని చిన్నబ్బాయి, పడిశాల యాదాద్రి, వీరన్న, నాన్నయ్య, సావిత్రి, ఎస్కే మీరా, పీర్ సాహెబ్, తెల్లబోయిన నాగమ్మ, తెల్లబోయిన నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

**ప్రభుత్వ రంగ బ్యాంకుల పరిరక్షణకు పోరాటం కొనసాగుతుంది**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 09 నేటి శుభోదయ :ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరణ చేయకుండా పరిరక్షించాలని,బ్యాంకు ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బ్యాంకు ఉద్యోగ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ప్రభుత్వ రంగ బ్యాంకులు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలుగా నిలుస్తున్నాయని,ప్రజలకు అందుబాటులో సేవలు అందిస్తున్నాయని పేర్కొన్నారు.బ్యాంకు ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో తగిన సిబ్బంది కొరత,పెరుగుతున్న పని ఒత్తిడి,భద్రతా సమస్యలు,మహిళా ఉద్యోగులపై వేధింపులు వంటి అంశాలు ఉన్నాయని తెలిపారు.ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,బ్యాంకుల విలీనాలతో ఉద్యోగులపై భారం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.నూతన పెన్షన్ విధానం ఉద్యోగులకు నష్టం కలిగిస్తోందని,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.అలాగే డీఏ,పింఛన్ సవరణలు,ఉద్యోగ భద్రత,పదోన్నతులలో పారదర్శకత కల్పించాలని కోరారు.బ్యాంకింగ్ రంగంలో ప్రైవేటీకరణ వల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్రంగా నష్టపోతారని అభిప్రాయపడ్డారు.ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూల విధానాలు అవలంబిస్తూ ప్రభుత్వ రంగ బ్యాంకులను బలహీనపరుస్తోందని ఆరోపించారు.బ్యాంకు ఉద్యోగుల హక్కులను కాపాడేందుకు దేశవ్యాప్తంగా ఉద్యమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో వివిధ బ్యాంకు ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితుడికి అండగా

## ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గ .. జవీ=ఖీ చెక్కు అందజేత



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:కొండాపూర్ మండలం సైదాపూర్ గ్రామానికి చెందిన మాల అబ్రహాం అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ లో చికిత్స పొందుతున్నారు. చికిత్స ఖర్చుల కారణంగా కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు.బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఎమ్మెల్యే మంజూరుకు కృషి చేసి, సంబంధిత చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాల అబ్రహాం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## లూపస్‌పై ప్రజల్లో చైతన్యం కల్పించాలి

**- వైద్యులు అభిచంద్ర మద్దినేని , బాల భాస్కర్ రెడ్డి**

**- నేడు ప్రపంచ లూపస్ దినోత్సవం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజల్లో లూపస్ వ్యాధిపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ రుమటాలజిస్టు డాక్టర్ అభిచంద్ర మద్దినేని, ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ బాల భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ లూపస్ దినోత్సవం పురస్కరించుకొని ఖమ్మంలోని నెహ్రూ నగర్ లో గల శ్రీ చక్ర హాస్పిటల్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ లూపస్ లక్షణాలు, జాగ్రత్తలు, చికిత్స వివరాలను వివరించారు.లూపస్ అనేది శరీర రక్షణ వ్యవస్థ (ఇమ్యూన్ సిస్టమ్) పొరపాటున శరీరంలోని ఆరోగ్యకర కణాలపైనే దాడి చేసే ఆటో ఇమ్యూన్ వ్యాధి అని పేర్కొన్నారు. ఈ వ్యాధి ముఖ్యంగా మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుందని తెలిపారు. గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీలు, చర్మం, కీళ్లు వంటి అవయవాలపై ప్రభావం చూపే అవకాశముందని వివరించారు.ముఖ్య లక్షణాలుగా తీవ్రమైన అలసట, జ్వరం, కీళ్ల నొప్పులు, జుట్టు రాలడం, ముఖంపై సీతాకోకచిలుక ఆకారంలో ఎర్రటి మచ్చలు, నోటిలో పుండ్లు, చర్మ సున్నితత్వం వంటి సమస్యలు కనిపిస్తాయని చెప్పారు. గర్భిణీలలో కూడా లూపస్ ప్రభావం ఉండే అవకాశ ముండడంతో వైద్యుల పర్యవేక్షణ తప్పనిసరి అని సూచించారు.లూపస్ పూర్తిగా నయం కాకపోయినా సరైన సమయంలో గుర్తించి చికిత్స తీసుకుంటే సాధారణ జీవితం గడపవచ్చని డాక్టర్ అభి చంద్ర మద్దినేని తెలిపారు. సూర్యకాంతి నుండి రక్షణ, వైద్యుల సూచించిన మందుల వాడకం, క్రమం తప్పకుండా వ్యాయామం, ధూమపానం మానేయడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు.అవగాహనతో జీవితం మారుతుందని, లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆయన కోరారు.




## జనగణన ప్రతి పౌరుడి బాధ్యత

**ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి**

**- ఈనెల 10 వరకు ప్రతి ఒక్కరు స్వీయ గణన చేసుకోండి- సమగ్ర సమాచారం దేశాభివృద్ధికి పునాది- అభివృద్ధికి మూలమైన జనగణ లో పాల్గొనండి**

**- జనగణన పై అవగాహన వాక్ ర్యాలీ ని ప్రారంభించి పాల్గొన్న అదనపు కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: జనగణన ప్రతి పౌరుడి బాధ్యత అని, సమగ్ర సమాచారం దేశాభివృద్ధికి పునాది అని జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.జనగణనపై జిల్లా ప్రజలకు అవగాహన కల్పించేందుకు శనివారం ఉదయం ఖమ్మం సర్ధార్ పటేల్ స్టేడియం నుండి జడ్పీ సెంటర్ వరకు నిర్వహించిన జనగణన అవగాహన వాక్ ర్యాలీని జిల్లా అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, క్రీడాకారులు, ప్రజలు, వాకర్స్ తో కలిసి ర్యాలీ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జనగణన ప్రక్రియలో భాగంగా స్వీయ గణన విధానం మే 10 వరకు జరుగుతుందని, ఈ స్వీయ గణనలో స్వచ్ఛందంగా నమోదు చేసుకోసుకొని, ఈ స్వీయ నమోదు శాతాన్ని మరింతగా పెంచాలని, అందరూ ఈ స్వీయ గణనలో నమోదు చేసుకోవాలని కోరారు.మే 11వ తేదీ నుంచి ఇంటింటి గణన ప్రక్రియ ప్రారంభం అవుతుందని, ఇందులో మొత్తం 34 ప్రశ్నలు ఉంటాయని, ఈ వివరాలు అంతా కూడా గోప్యంగా ఉంటుందని, అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని, ప్రజలు ఎటువంటి భయం పడాల్సిన అవసరం లేదని, దీనికి సంబంధించిన సహాయ కేంద్రం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా జనగణనపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన అవగాహన వాక్‌లో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు.జిల్లాలోని ప్రతి కుటుంబం సరైన వివరాలు అందించి జనగణన విజయవంతానికి సహకరించాలని కోరారు. జనగణన ద్వారా ప్రభుత్వానికి ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై స్పష్టమైన అవగాహన ఏర్పడి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. దేశ అభివృద్ధికి ఖచ్చితమైన గణాంకాలు ఎంతో అవసరమని, "మన సమాచారం -- మన భవిష్యత్తు" అనే భావనతో ప్రతి ఒక్కరూ జనగణన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీవో శ్రీనివాస్, డీఎస్డీవో సునీల్ రెడ్డి, ఎస్ఓ శ్రీధర్, డిప్యూటీ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, ఇతర వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, క్రీడాకారులు, యువత, విద్యార్థులు, నగర ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## జనగణన స్వీయ గణనపై అవగాహన మారథాన్ నిర్వహణ

**రైల్వే స్టేషన్ నుంచి బస్టాండ్ వరకు పరుగెత్తిన అధికారులు, సిబ్బందిద. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వివరాలు నమోదు చేసుకోవాలి అదనపు కలెక్టర్ అనిల్ కుమార్**




మహబూబాబాద్, మే 9 (నేటి శుభోదయ) : ప్రభుత్వ సూచనలు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశాల మేరకు జనాభా గణన కార్యక్రమంలో భాగంగా శనివారం మహబూబాబాద్ పట్టణంలో స్వీయ గణన మారథాన్ రన్ నిర్వహించారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు నిర్వహించిన ఈ



అవగాహన ర్యాలీని జిల్లా అదనపు కలెక్టర్, అదనపు జనగణన అధికారి అనిల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ స్వీయ గణన వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు స్వీయ గణన కార్యక్రమం కొనసాగుతోందని, జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఇందులో పాల్గొంటున్నారని తెలిపారు. అలాగే మే 11 నుంచి జూన్ 9 వరకు ఇండ్ల గణన, ఇండ్ల సందర్శన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జనగణన సిబ్బంది ఇంటింటికీ వచ్చి వివరాలు నమోదు చేస్తారని, ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. దేశ అభివృద్ధికి జనగణన కీలకమని, ప్రతి ఒక్కరూ తమ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, డిపిఓ హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు, సెన్సెస్ సిబ్బంది వినయ్, ఉద్యోగులు అశోక్, రాము, వెంకటేశ్వర్లు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు, స్వయం సహాయక బృందాల సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వీహెచ్ ఆమరణదీక్షకు ఆకుల గాంధీ సంఘీభావం




హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: దేశ జనాభాలో 60 శాతానికిపైగా ఉన్న ఓబీసీల న్యాయమైన హక్కుల సాధనకు పీసీసీ మాజీ అధ్యక్షులు, రాజ్యసభ మాజీ సభ్యులు, ప్రభుత్వ సలహాదారు వీ.హనుమంతరావు చేపట్టిన ఆమరణ దీక్షకు మున్నూరుకాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ సంఘీభావం ప్రకటించారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 80 ఏళ్లు కావస్తున్నా కూడా జనాభాలో అత్యధిక శాతంగా వెనుకబడిన కులాలకు రాజ్యాధికారంలో సరైన వాటా దక్కకపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో తాము అధికారంలోకి వస్తే బీసీ నాయకుడిని ముఖ్యమంత్రిని చేస్తామని బీజేపీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో,విద్యా,ఉద్యోగ రంగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ వాగ్దానాలు చేయడాన్ని ఈ సందర్భంగా గాంధీ గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో,ఆ తర్వాత అధికారంలోకి వచ్చాక బీసీలకు ఇచ్చిన హామీ మేరకు కేంద్ర ప్రభుత్వంపై మరింత వత్తిడి తీసుకువచ్చి పార్లమెంటులో చట్టం చేయడం ద్వారా రిజర్వేషన్లను 42 శాతానికి పెరిగేందుకు చిత్తశుద్ధితో కృషి సల్పాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గాంధీ విజ్ఞప్తి చేశారు. జనగణనలో కులగణనను కూడా భాగంగా చేర్చాలని, తద్వారా చట్టసభల్లో ఓబీసీలతో పాటుగా మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని గాంధీ డిమాండ్ చేశారు. అలాగే, కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలన్నారు.రాజ్యాధికారంలో ఓబీసీలకు సముచిత వాటా కోసం, న్యాయమైన హక్కుల సాధనకు వీహెచ్ చేపట్టిన ఆమరణ దీక్షకు ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన, మైనారిటీ వర్గాల ప్రజలు తమ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని, సంఘీభావం తెలపాలని ఆకుల గాంధీ కోరారు.

## అమ్మ...నా మొదటి ప్రపంచం....మంజుల పత్తిపాటి

అమ్మ...ఈ రెండక్షరాల వెనుక
ఎన్నో త్యాగాలు పూడ్చబడి ఉన్నాయి
ఎన్నో కన్నీళ్లు దాగి ఉన్నాయి ఐనా...
అమ్మ ప్రేమ మాత్రం మారదు..!

మాట రాని సమయాన మనని అర్ధం
చేసుకొని ఆకలి దుప్పులు తీర్చిన దేవత
అందుకే...
కాలం మారినా,
మనుషులు మారినా,
అమ్మ ప్రేమ మాత్రం మారదు..!

తన ప్రాణాన్ని రెండు ముక్కలు చేసి
ఒక ముక్కను ప్రపంచానికి పరిచయం
చేసిన హృదయ మూర్తి అమ్మ..!
మన కోసం తన యవ్వనాన్ని వంటింట్లో
కాల్చేసిన యోధురాలు అమ్మ..!

మన నవ్వు కోసం మన భవిష్యత్తు కోసం
తన బాధలు మౌనంగా గొంతు లోనే
దాచేసిన
త్యాగమూర్తి శంకరమ్మ..!
ఎన్ని శత్రు తుఫాన్లు వచ్చినా
మన మీద ఒక్క ధూళి కూడా
పడనివ్వని
మహాతల్లి అమ్మ..!

అమ్మ గురించి కవిత రాయాలంటే
సముద్రంలో నీళ్లు సరిపోవు నాకు
ఎందుకంటే...
సముద్రానికి తీరం ఉంటుంది కాని
అమ్మ ప్రేమకు అంతం లేదు కాబట్టి..!

ఆకాశంలో నక్షత్రాలు సైతం అమ్మ
ముందు తల వంచవలసిందే ఎందుకంటే...
తన ప్రాణం నెమ్మదిగా కరిగిపోతున్నా
మన జీవితాలు వెలుగుగా ఉండాలని
కోరుకునే కొవ్వొత్తి కాబట్టి..!

అమ్మ ఒడిలో పడుకున్న క్షణం
అమ్మ చేతి ముద్ద తిన్న మధుర జ్ఞాపకం
గుర్తుంచుకో..!
మన కన్నీళ్లను తుడిచి నేను ఉన్నాను అని
చెప్పిన
అమ్మ గుండెను హత్తుకోని పడుకోని
ఉన్న రోజులు
గుర్తుంచుకో..!

అమ్మ కోసం ఒక రోజు కాదు, ప్రతి రోజు
ప్రత్యేకమే
అమ్మకు మాతృ దినోత్సవ (మే 10) శు
భాకాంక్షలు .

రచన: మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ
డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218.



## మరో ప్రాణం బలి తీసుకునేలోపు చర్యలు తీసుకోండి

**బోనకల్ చౌరస్తాలో డివైడర్--రింగు ఏర్పాటు చేయాలని బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ డిమాండ్**



బోనకల్, మే 09 :: బోనకల్ గ్రామంలో ప్రమాదాలకు కేంద్రంగా మారుతున్న ప్రధాన చౌరస్తాలో వెంటనే రింగు లేదా డివైడర్ ఏర్పాటు చేయాలని బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ అధికారులను డిమాండ్ చేశారు.ఈరోజు ఉదయం బోనకల్ గ్రామ నివాసి నిమ్మతోట సొందు బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నుంచి స్టేట్ బ్యాంకు వైపు రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన డీసీఎం వాహనం అతను ప్రయాణిస్తున్న టీవీఎస్ వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సొందుకు తలకు, కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నారు.ఈ ఘటనతో గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బోనకల్ ప్రధాన చౌరస్తాలో రోజురోజుకూ ట్రాఫిక్ పెరుగుతున్నప్పటికీ రోడ్డు భద్రతా చర్యలు తీసుకోకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగినా సంబంధిత అధికారులు స్పందించకపోవడం బాధాకరమని మండిపడుతున్నారు. సందర్భంగా గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ, "ఇంకా ఎన్ని ప్రమాదాలు జరిగితే అధికారులు మేల్కొంటారు.. ప్రజల ప్రాణాలు కాపాడేందుకు వెంటనే రింగు లేదా డివైడర్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలి" అని డిమాండ్ చేశారు.ప్రజలు కూడా ప్రమాదకరంగా మారిన ఈ చౌరస్తాలో శాశ్వత పరిష్కారం కోసం అధికారులు తక్షణమే స్పందించాలని కోరుతున్నారు.

## కాల్వ గట్లపై కబ్జాకోరుల పంజా..!

**నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు!**

**కుర్చీలకు అతుక్కుపోయిన అధికారులు.., కాల్వ గట్లను కబ్జా చేస్తున్న అక్రమార్కులు!**

**కాసులకు కక్కుర్తి పడి అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారనే విమర్శలు**

**మహబూబాబాద్ జిల్లాలో కాల్వ గట్లు మాయం.. మరమ్మతులకు 'దారి' ఏది**



మహబూబాబాద్/నేటి శుభోదయ : ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు.., కబ్జాకోరుల కన్ను పడుతోంది. పచ్చని పొలాలకు ప్రాణాధారమైన సాగునీటి కాల్వలు ఇప్పుడు అక్రమార్కుల వేటలో చిక్కుకున్నాయి. మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా ఎస్సారెస్పీ (రాకాశ్రా) కెనాల్ కాల్వల ఇరువైపులా ఉన్న భూమి యథేచ్ఛగా ఆక్రమణలకు గురవుతుండటం ఆందోళన కలిగించే అంశం. వ్యవస్థను శాసించాల్సిన అధికార గణం చూసీచూడనట్లు వ్యవహరించడం వెనుక ఉన్న మతలబు ఏమిటనే ప్రశ్నలు సామాన్య ప్రజల నుంచి వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో ఎస్సారెస్పీ కాల్వల గట్లు క్రమంగా కనుమరుగవుతున్నాయి. కొందరు కాల్వ స్థలాల్లో ఏకంగా శాశ్వత భవనాలు నిర్మిస్తుంటే, మరికొందరు తమ వ్యవసాయ భూములకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి సాగు భూమిలో కలిపేసుకుంటున్నారు. కాల్వల నిర్వహణ, మరమ్మతులు చేపట్టాల్సి వచ్చినప్పుడు యంత్రాలు, వాహనాలు వెళ్లడానికి కనీసం దారి కూడా లేకుండా గట్లను చెరిపేస్తున్నారు. రేపు కాల్వకు గండి పడినా, పూడిక తీయాలన్నా యంత్రాలు వెళ్లలేని పరిస్థితిని కబ్జాదారులు కల్పిస్తున్నారు. ఇది భవిష్యత్తులో సాగునీటి సరఫరాకు పెద్ద విఘాతంగా మారనుంది.ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ, ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన కొందరు అధికారులు కాసులకు కక్కుర్తి పడి అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలిసినా, కార్యాలయాల్లోని కుర్చీలకే అతుక్కుపోవడం వెనుక ఉన్న 'అంతర్యం' ఏంటో జిల్లా యంత్రాంగం కనిపెట్టాలి. జిల్లా కలెక్టర్ గారు ఇటీవలే సమీక్షా సమావేశంలో ప్రభుత్వ భూములు, కాల్వలు ఆక్రమణకు గురికాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినా, ఆ ఆదేశాలు క్షేత్రస్థాయి అధికారుల చెవికి ఎక్కడం లేదు. కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేయడం అంటే వ్యవస్థను ధిక్కరించడమే. ఆక్రమణల పర్వం ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో సాగునీటి వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలి. తక్షణమే కాల్వల వెంబడి సర్వే నిర్వహించి, ఆక్రమణలను నిర్దాక్షిణ్యంగా తొలగించాలి. విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ, అక్రమార్కులకు సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రభుత్వ ఆస్తులకు రక్షణ, రైతులకు భరోసా లభిస్తుంది.

